తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

బుధవారం 31.07.2024 | సంపుటి : 11 సంచిక : 21 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్










# 181 లక్షల కోట్ల అప్పుల భారత్






*భారతదేశం అప్పుల భారం 181 లక్షల కోట్ల రూపాయలు కానుంది. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ అప్పుల భారం మీద సమాధానం లేదు. దేశంలో పెరుగుతున్న ధరల మీద అదుపు లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. ఆర్థిక అసమానతలు భారీగా పెరిగి పోయాయి. మౌలిక సదుపాయాలు అయిన వైద్యం, విద్య రోజు, రోజుకు పిరం అయిపోయింది. సామాన్యునికి అందుబాటులో లేదు. ప్రకృతి వైపరిత్యాలను ఎదురుకునే ప్లాన్, ప్రణాళిక లేదు. రైతుకు ఎమ్మెస్పి లేదు. యూజీసి బడ్జెట్ ను సైతం 66 శాతం కు తగ్గించేసారు. ముఖ్యమైన ప్రాజెక్ట్స్, ఎయిర్పోర్ట్ నిర్మాణాలలో నాణ్యత లేక కుప్ప కూలుతుంటే, ఢిల్లీ లాంటి రాజధాని నగరంలో ఐఏఎస్ కోచింగ్ సెంటర్ భవనం లో ముగ్గురు విద్యార్థులు నీళ్లు చేరి మరణించిన ఘటనలు జరుగుతా ఉంటే పట్టింపు ఉండదు.*

**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

### అప్పుల వడ్డీకి 11 లక్షల కోట్లు

మొన్నటి 48 లక్షల కోట్ల కేంద్రం బడ్జెట్లో 11 లక్షల కోట్లు అప్పుల మీద వడ్డీకే బడ్జెట్ లో 24 శాతం పోతుంటే అసలు ఖర్చు ఎంత పెడుతున్నారు? కేంద్రం బడ్జెట్ లో ఉపాధి ఎంతమందికి ఇస్తున్నారు, ఖర్చు ఎంత? వివిధ టాక్స్లకింద, డివిడెంట్ల కింద వస్తున్నది మొత్తం వస్తున్న దానికి బడ్జెట్ లోటుకు తేడా పెరిగి అప్పులు అవుతున్నాయి. ఇలాంటి సమయాల్లో దేశంలోని ఎకనామిక్ మోడల్ లో మార్పు రాకుంటే ఎలా? దేశంలో ఎవరేజ్ గా ప్రతి వ్యక్తి ఆదాయం 15 వేల రూపాయలు దాటని పరిస్థితి ఒక వైపు ఉంటే కేవలం పది మంది వద్ద 64 శాతం దేశ సంపద అంతా తమ వద్ద ఉంచుకున్న కార్పొరేట్ల టాక్స్ లను తగ్గించి, సామాన్యుడి నుంచి వసూలు చేసే జీఎస్టీని పెంచి పిండుకొవడాన్ని ఏమనాలి? మార్చ్ 2024 లో మన దేశం ప్రపంచం లోని ఆర్థిక అసమానతల రిపోర్ట్ లో బ్రిటిష్ కాలం నాటి బానిస భారత్ కన్నా ఎక్కువ ఉంది, అంటే పది ఏండ్ల ఎన్డిఏ, బీజేపీ పాలన లో దేశం పరిస్థితి ఎంత దుర్భరంగా తయారు అయ్యిందో ఒక్కసారి ఆలోచించాలి. దేశంలోని ఒక్కశాతం మంది వద్ద 22 శాతం ఫైనాన్స్, 40 శాతం వెల్త్ ఉన్నది.కార్పొరేట్ లకు ఐటి లో ను వెసలు బాటు ఉంది. సామాన్య జనం మీద జీఎస్టీ 18 శాతం భారం,50 శాతం మంది పడితే, కార్పొరేట్ లకు 15 శాతం జీఎస్టీ పడుతున్నది.అంబానీ లాంటి ఒక కార్పొరేట్ తన కొడుకు పెండ్లికి 5,000 కోట్లు ఖర్చు పెడతాడు! ఈ డబ్బు అంతా ఎవరిది?సామాన్యులది కాదా? అసమానతల టాక్స్ల ఫలితాలు ఇవి.

జనంసాక్షి

### పది ఏండ్లలో 8 లక్షల కోట్ల టాక్స్ నష్టం

2014-15లో కార్పొరేట్ టాక్స్ 34 శాతం ఉంటే 2024-25లో 26 శాతం ఉంది. ఇలా ఐటిలో కార్పొరేట్ లకు ఇచ్చిన వెసలుబాటు వల్ల 1,45,000 కోట్ల రూపాయలు ప్రభుత్వంకు నష్టం వచ్చింది. ఇంత దయ కార్పొరేట్ల పట్ల, సానుభూతి ఎందుకో పీఎం మోదీజీ! ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ్ చెప్పాలి. గొప్పోళ్ల మీద కార్పొరేట్ టాక్స్లో వెసలు బాటు వల్ల గడచిన పది ఏండ్లలో 8 లక్షల 70,000 కోట్ల రూపాయల రాజస్వ కు నష్టం కలిగింది.కార్పొరేట్ల మీద వెల్త్ టాక్స్ కూడ పెట్టాలి. మొన్నటి బడ్జెట్ అమలుకు 14.76 లక్షల కోట్ల అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉన్నది. గత పది ఏండ్లలో అంతకు ముందుకన్నా నాలుగు వంతుల అప్పులు పెరిగాయి. రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పన్నుల్లో వాటాను న్యాయంగా ఇవ్వని కారణంగా కూడ ఆయా రాష్ట్రాల్లో అప్పులు పెరిగాయి. సంక్షేమం కోసం ఉచిత పథకాల అమలు కోసం రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోతున్నాయి. విపక్షాలు, స్వపక్షాల ప్రభుత్వం ల పేరిట కేంద్రం వివక్షతల కారణంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితులు మరింత దిగజారాయి అనక తప్పదు.




### కార్పొరేట్ల సంపాదన పెరిగింది

గడచిన పది ఏండ్లలో సర్కార్ అవలంభించిన అసమానతల నీతి కారణంగా కార్పొరేట్ ల సంపాదన భారీగా పెరిగింది. అధికార పార్టీ కి ఎలక్ట్రాల్ బాండ్స్ ద్వారా వేల కోట్లు ఫండింగ్ జరిగింది.బీఫ్ సప్లై చేసే సంస్థలనుంచి కూడ బీజేపీ కి ఫండింగ్ జరిగిన దాఖలాలు ఉన్నాయి. నిజానికి ఇలాంటి బడ్జెట్ ల ద్వారా లాభం జరుగదు. పేదోడు ఇంకా పేదోడు అయిపోతాడు.లాభాల్లో ఉన్న ప్రభుత్వ కంపెనీల క్యాపిటల్ ఇన్కమ్ పెంచాలి. ఉపాధి కి హామీ లభించాలి. పట్టణ ప్రాంతాల్లోను ఉపాధి హామీ లాంటి స్కీం లు రావాలి!పది లక్షల కోట్లు ఖర్చు చేస్తే,ఐదు ఏండ్లలో నాలుగు కోట్ల ఉద్యోగాలు ఇవ్వవచ్చు!అంటారు, నిపుణులు, 2030 దాకా ఏటా 78 లక్షల ఉద్యోగాలు ఇవ్వగలిగే ప్లాన్ చేయడానికి అవకాశం ఉంది. ఎకానమిక్ సర్వే ప్రకారం మ్యానుఫాక్చర్ రంగం లో 32 లక్షల ఉద్యోగాలకు అవకాశం పెరిగింది.నిజానికి గత పది ఏండ్లలో 16.5 లక్షల ఉపాధి అవకాశం నాన్ అగ్రికల్చర్ లో తగ్గింది.సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ లో 44 నుంచి 46 శాతం పెరుగుదల ఉన్నది. పర్మినెంట్, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు భారీగా తగ్గాయి. అసలు ఉన్న పది లక్షల ఖాళీలను భర్తీ చేయలేదు. ఎలాంటి గ్యారంటీ లేని అగ్నివీర్ లాంటి నాలుగు ఏండ్ల కాంట్రాక్టు సైనికుడి ఉద్యోగాలకు పోటీ పెరిగింది. డిస్ఇన్వెస్ట్మెంట్ వల్ల భారీగా ఉద్యోగులు నష్టపోయారు.రైతుల ఆత్మహత్య లు పెరిగాయి. గడచినా ఆరు నెలల్లో మహారాష్ట్ర లోనే 1,046 మంది రైతులు ఆత్మహత్య చేసుకోగా, ఇందులో ఒక యోవత్మాల్ నుంచే 132 మంది ఆత్మహత్య చేసుకున్న దాఖలాలు ఉన్నాయి.


### ఈ బడ్జెట్ ఎవరి కోసం

ఆర్థిక రాజధాని అయిన ముంబై ఉన్న మహారాష్ట్ర నుంచి మొత్తం దేశం లో వసూలు అవుతున్న టాక్స్ షేర్ 40 శాతం, జిఎస్టీ లో 20 శాతం షేర్ ఉంటుంది. అలాంటి రాష్ట్రానికి కూడ బడ్జెట్లో తగిన ప్రాధాన్యత ను ఇవ్వలేదు.ఒక రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గడి , రాజ్యసభ లో చెప్పినట్టు ఈ బడ్జెట్ పీఎం మోడీ మన్కి బాత్ సంకలనం లాగా తయారు చేసినట్లు,ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ లో చెప్పినట్లు కేవలం ఇద్దరు మినహా అందరు కూడ ఉన్నత సామాజిక వర్గం కు చెందిన 90 శాతం అధికారులు తయారు చేసిన బడ్జెట్ మాదిరి ఉంది.ఇది సామాన్యుడి, పేదోడికి, నిరుద్యోగికి, రైతుకు న్యాయం చేసే బడ్జెట్ అస్సలు కాదు. ఇన్ని అప్పులు చేసి, రూపొందిస్తున్న బడ్జెట్ ఎవరి కోసం?దేశం లోని ఎంపీలు సోయి ఉండి వ్యవహారించాలి. దేశం భవిష్యత్తు కోసం ఆలోచించాలి.

---

హిందీ సాహిత్య చక్రవర్తి

# మున్షి ప్రేమ్‌చంద్




గ్రామీణ జీవనాన్ని కథగా, నవలగా, గేయంగా, మార్చిన కవి ప్రేమ్ చంద్. సామాజిక అన్యాయాలను, కథలుగా రాసి ఎందరో హృదయాలను కదిలించిన మహనీయుడు. సమాజాన్ని మార్చాలనే ఆశయంతో మానవతా విలువలకు అద్దం పడుతూ పల్లెటూరి ప్రజల బ్రతుకులను ఆవిష్కరించిన ప్రేమ్ చంద్ హిందీ సాహిత్యంలో ఒక అద్భుతమైన స్థానాన్ని సంపాదించారు. వారి నవలలు కథలు మాత్రమే కాకుండా వ్యాసాలు కూడా సమాజాన్ని ప్రతిబింబింప చేశాయి. వారి రచనలు సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, అంశాలపై విస్తృతంగా, పరిశీలనాత్మకంగా, పరిశోధనాత్మకంగా, రచించబడ్డాయి. ప్రేమ్ చంద్ 1880 జులై 31వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని వారణాసి దగ్గర ఒక మారుమూల పల్లెటూరులో జన్మించారు. అతని తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించడంతో జీవితంలో ఎన్నో ఆటుపోటులను, ఆర్థిక ఇబ్బందులను, అనారోగ్యాన్ని ఎదుర్కొని. సాంఘిక జీవనములో మనిషితనాన్ని మంచితనాన్ని పెంపొందించడా నికి తన రచనల ద్వారా ఎంతో కృషి చేశారు ప్రేమ్ చంద్. ఉర్దూ హిందీ భాషలలో ఎన్నో కథలను రచించారు. పిల్లల మానసిక వేదనలను గురించి అనేక కథలు రచించారు. మనిషి జీవితము పాటతో మొదలై కథతో ముగిస్తుంది. కథ లేకపోతే మనిషి జీవితం ఏ లేదు కథే మనిషి జీవితానికి ప్రధానం కథలేని మనిషి జీవితం ఊహించలే మని మనుషుల జీవితాల్లో మార్పు వచ్చే విధంగా ఎన్నో కథ రచనలు చేశారు ప్రేమ్ చంద్. కథలు కన్నీళ్లు పెట్టిస్తాయి, కథలు కళ్ళు తెరిపిస్తాయి, కథలు ఆలోచింపచేస్తాయి. కథలు ఆచరింప చేస్తాయి, అంటూ ఎందరో మహనీయుల గురించి, వారు చెప్పిన కథల గురించి, అనేక కథలు రాసిన సాహితీవేత్త ప్రేమ్చంద్. కథలో ప్రేమ, మానవత్వం, మంచితనం, ఉంటాయని ఈద్ పండుగ కథలో వివరించారు. తన విద్యాభ్యాసం అనంతరం విద్యాశాఖలో ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ, అనేక కథలో నవలలు సినిమాలకు సీరియలకు మాటలు రచించాడు. 1920 లో ప్రారంభమైన సహాయ నిరాకర ఉద్యమంలో పాల్గొని గోరఖ్ పుర్‌లో మహాత్మా గాంధీ ఉపన్యాసానికి ముగ్ధులైన ప్రేమ్ చంద్ ఉద్యోగాన్ని పక్కనపెట్టి, రచయితగా తన జీవితాన్నే జీవనాన్ని కొనసా గించి, నాటి కాలపు మాన విలువలు, మానవత్వం, స్వాతంత్రము, సామాజిక న్యాయమువంటి అంశాల మీద అనేక రచనలు అందించారు. 250 కథలు 12 నవలలు రచించారు.మున్షి ప్రేమ్చంద్ హిందీ సాహిత్యంలో ఒక అద్భుతమైన స్థానాన్ని ఆక్రమించారు. వారి నవలలు, కథలు మాత్రమే కాకుండా, వ్యాసాలు కూడా సమాజాన్ని ప్రతిబింబించేలా ఉంటాయి. వారి వ్యాసాలు సామాజిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలపై విస్తృతంగా వ్యాపించి ఉన్నాయి. వారు సామా న్యులు అర్థం చేసుకునే విధంగా సరళమైన భాషలో వ్యాసాలు రాసేవారు.వారి వ్యాసాలు ఆ కాలపు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల జీవితాలను ప్రతిబింబిస్తాయి. అణగదొక్కబడిన వర్గాల గోడును, అన్యాయాలను వారి వ్యాసాల ద్వారా బహిర్గతం చేశారు. వారి వ్యాసాల్లో హాస్యం మరియు వ్యంగ్యం కలగలిసి ఉంటాయి. స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో జాతీయ చైతన్యాన్ని పెంపొందించే వ్యాసాలు రాశారు. "గబన్"ఈ వ్యాసం ప్రభుత్వ ఉద్యోగుల అవినీతిని బహిర్గతం చేస్తుంది. "నిరక్షరాత" అక్షరాస్యత లేని వారి పరిస్థితులను వర్ణిస్తూ, విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. స్త్రీల స్థితిగతులను విశ్లేషిస్తూ, సమాజంలో వారి పాత్రను గుర్తిస్తుంది. సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఆ కాలపు సమాజం ఎలా ఉండేదో తెలుసుకోవ డానికి వారి వ్యాసాలు సహాయపడతాయి. భాషా నైపుణ్యాలను మెరుగు పరచుకోవడానికి సరళమైన హిందీ భాషను నేర్చుకోవడానికి ప్రేమ్‌చంద్ వ్యాసాలు ఉపయోగపడతాయి. సామాజిక చైతన్యం పెంపొందించుకోవడానికి అణగదొక్క బడిన వర్గాల గోడును అర్థం చేసుకోవడానికి మరియు సమాజంలో మార్పు కోసం కృషి చేయాలనే తపన కలగడానికి ఇవి ప్రేరణనిస్తాయి. మున్షిప్రేమ్ చంద్ వ్యాసాలు కేవలం సాహిత్య రచనలు మాత్రమే కాకుండా, సమాజాన్ని మార్చగల శక్తిని కలిగి ఉన్నాయి. వారి వ్యాసాలను చదివి, మనం మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మరింత బాగా అర్థం చేసుకోవచ్చు. ప్రేమ్చంద్ జీవితం ఒక స్ఫూర్తి అతని రచనలు మనకు ఒక మార్గదర్శకం ప్రేమ్ చంద్ స్ఫూర్తితో సామాజిక చైతన్యంతో ముందుకు సాగుదాం. **(జులై 31 ప్రేమ్ చంద్ జయంతి)**

జనంసాక్షి

**పూసపాటి వేదాద్రి, కవి సాహితి విశ్లేషకులు**

---

# నవచరిత్రను సృష్టించిన నికోలస్ మదురో



వెనిజులా విప్లవ వేగుచుక్క హ్యూగో చావెజ్ రాజకీయ వారసుడు, వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో వరుసగా మూడవసారి గెలుపొందినవచరిత్రను సృష్టించారు. వెనిజులాలో గత ఆదివారం అధ్యక్ష ఎన్నికలను నిర్వహించి 80 శాతం ఓట్లను లెక్కించగా నికోలస్ మదురో 51.20 శాతం ఓట్లు సాధించి మూడవసారి అధ్యక్షుడుగా ఘన విజయం సాధించడం లాటిన్ అమెరికాలో విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. కారకాస్‌లోని శ్రామిక తరగతి రోమన్ కాథలిక్ కుటుంబంలో జన్మించిన నికోలస్ మదురో ఒక సాధారణ బస్ డ్రైవర్ ఉద్యోగి నుండి అంతిమంగా దేశ అధ్యక్షుడుగా ను ఎన్నిక కావడమే కాకుండా మూడు సార్లు అధ్యక్షుడుగాను హ్యాట్రిక్ సాధించడం అనన్య సామాన్యం. సామ్రాజ్యవాద దేశాలు మినహా మిగతా అన్ని దేశాల ప్రజానీకం ఆయనకు అభినందనల సందేశాలతో ముంచెత్తడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. శాంతి, చట్టం పట్ల గౌరవం ఉంది. దేశంలో శాంతి, సుస్థిరత, దేశ సార్వభౌమత్వ పరిరక్షణలను వెనిజులా దేశ ప్రజానీకం కోరుకుంటుంది. ఆ దిశగా మరింతగా ముందుకు సాగాల్సిన అవసరంఉంది అని మూడవసారి అధ్యక్షుడుగా విజయం సాధించాక నికోలస్ మదురో పేర్కొనడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో పది మంది దాకా అధ్యక్ష పదవికి పోటీ నెలకొన్ననప్పటికీ ప్రధాన పోటీ నికోలస్ మదురో మరియు యూనిటరీ డెమొక్రటిక్ ప్లాట్‌ఫామ్‌కు చెందిన ఎడ్మండో గొంజాలెజ్ మధ్యన కొనసాగింది. నికోలస్ మదురో ప్రధాన ప్రత్యర్థి అయిన ఎడ్మండో గొంజాలెజ్‌కి కేవలం 44.02 శాతం ఓట్లు లభించడం గమనార్హం. అంతర్జాతీయ పరిశీలకుల పర్యవేక్షణలో వెనిజులా అధ్యక్ష ఎన్నికలు సజావుగా జరిగినను ఎన్నికల లెక్కింపులో భారీగా అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు పసలేని ఆరోపణలు చేయడం అసహేతుకతకు నిదర్శనం కాగలదు.

ఈ ఎన్నికల ఫలితాలను విశ్లేషించి చూస్తే వెనిజులాలో గత 25 ఏళ్లుగా కొనసాగుతున్న సోషలిస్ట్ పాలనను ప్రజలు కొనసాగించాలి అని కోరుకోవడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఏది ఏమైననూ అమెరికా కుట్రాజకీయాలతో మిలాఖత్ కాబడి అనేక అడ్డంకులు సృష్టించినను ప్రజలు వాటన్నింటిని నిలువరించి మూడోసారి కూడా నికోలస్ మదురోని అధ్యక్షుడుగా ఎన్నుకోవడం వెనిజులా రాజకీయాలలో చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించింది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అమెరికన్ సామ్రాజ్యవాద శక్తులు ఎన్ని కుట్రలకు పాల్పడినను బొలివేరియన్ విప్లవ స్ఫూర్తిని తుదముట్టించలేరు. వెనిజులాలో బొలివేరియన్ విప్లవ స్ఫూర్తి కలకాలం వర్ధిల్లుతూనే ఉంటుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

జనంసాక్షి



**జె.జె.సి.పి. బాబూరావు,**
**రీసెర్చ్ స్కాలర్**

---

# షరతులు లేని దివ్యానుబంధమే.. స్నేహం

**స్నేహం... ఓ మధురం**
**స్నేహం... ఓ ధైర్యం**
**స్నేహం... ఓ త్యాగం**
**స్నేహం... ఓ సంబరం**



స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం...స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా కడదాక నీడలాగ నిను వీడి పోదురా...అంటూ కవులు రాసిన కవితాసుధ స్నేహానికి ఉన్న విశిష్టతను ఎన్ని విధాలుగా కొనియాడినా కూడా ఆ స్నేహబంధంలోని మధురానుభూతి వర్ణింప శక్యం కానిది. కుటుంబ బంధాలను ఆ భగవంతుడు నిర్ణయిస్తే స్నేహ బంధాన్ని మాత్రం మనిషే నిర్ణయించుకుంటాడు.అదే స్నేహంలో ఉన్న గొప్పతనం. స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని ఇతివృత్తంగా తీసుకుని నిర్మించిన అనేక చలన చిత్రాలు ఘనవిజయాలను సాధించి, కనకవర్షాన్ని కురిపించడానికి ప్రధాన కారణం సమాజంలో స్నేహ బంధంపై ఉన్న ఉన్నతమైన భావనే. కృష్ణకుచేలులు, కర్ణదుర్యోధనులు, అన్నదమ్ములైనా స్నేహితులుగా కడదాకా జీవితాన్ని సాగించిన రామలక్ష్మణులు మన పురాణ ఇతిహాస స్నేహితులు.

**నియమ నిబంధనలు, ప్రణాళికలు, ఎల్లలు లేనిదే...స్నేహం:**

స్నేహం అనేది ఇలా ఉండాలి, అలా ఉండకూడదు అనే నిర్దిష్టమైన నియమ నిబంధనలు, ప్రణాళికలు, అంచనాలు ఏమి స్నేహితుల మధ్య ఉండవు. స్నేహానికి వయసుతో, కులమతాలతో, స్థితిగతులతో, లింగభేదంతో, ఎల్లలతోసంబంధం ఉండదు. స్నేహం ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క బంధం లాగా మారి ప్రవర్తించగలదు. ఒకసారి గురువులా మారి మంచిని బోధించి దారిని చూపిస్తుంది. మరొకసారి తల్లిదండ్రుల్లాగామారి మందిలించి బాగోగుల్ని చూస్తుంది. కష్ట సమయంలో కలత చెందిన మనసుకి ప్రశాంతతను కలిగించే దివ్య ఔషధంగా మారుతుంది.చివరికి ఎంత త్యాగానికైనా సిద్ధపడుతుంది ఈ స్నేహం.

**కుటుంబ బంధాల్లో కూడా స్నేహబంధం ఉంటుంది:**

స్నేహం అనేది కొత్తగా పరిచయమైన ఇద్దరు వ్యక్తుల మధ్య, విద్యార్థుల మధ్య లేదా సహోద్యోగుల మధ్య మాత్రమే ఏర్పడే బంధమే కాదు. భార్య భర్తలు, కుటుంబ సభ్యులు, బంధుల మధ్య కూడా మంచి స్నేహం ఏర్పడుతుంది. స్నేహం అనేది ఉన్నప్పుడు కుటుంబ సభ్యుల మధ్య పొరపచ్చాలు తగ్గి ఒకరినొకరు అర్థం చేసుకుని మసులుకునే అవకాశాలు మెండుగా ఉంటాయి. కుటుంబ బంధాల మధ్య స్నేహబంధం ఉంటే ఆ కుటుంబం మరింత పటిష్టంగా ఉంటుంది.

జనంసాక్షి

**స్నేహితుల దినోత్సవం మూల చరిత్ర:**

1930లో యునైటెడ్ స్టేట్స్‌కి చెందిన హల్ మార్క్ గ్రీటింగ్ కార్డుల వ్యవస్థాపకుడు జాయిస్ హాల్ మొదటిసారిగా ఫ్రెండ్షిప్ డే భావనను ప్రతిపాదించారు.అయితే, దీని వెనుక వ్యాపార దృక్పథం ఉండటంతో ఈ ప్రతిపాదన అంతగా ప్రాచుర్యం చెందలేదు. 1935వ సంవత్సరం ఆగస్ట్ మొదటి శనివారం రోజున అమెరికా ప్రభుత్వం చేతిలో హతమైన తన స్నేహితుడిని మర్చిపోలేని మరో స్నేహితుడు ఆ తరువాత రోజైన ఆదివారంనాడు ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. దీనికి చలించిపోయిన అమెరికా ప్రభుత్వం ఆగస్ట్ మొదటి ఆదివారాన్ని"ఇంటర్నేషనల్ ఫ్రెండ్షిప్ డే" గా ప్రకటించిందనేది కొందరి వాదన.1958లో, పరాగ్వే మనస్తత్వవేత్త, విద్యావేత్త అయిన డాక్టర్ ఆర్టెమియో బ్రాచో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఆలోచనను ప్రతిపాదించిన తర్వాత ఫ్రెండ్షిప్ డేని జరుపుకునే సాంప్రదాయం గణనీయంగా పెరిగిందనేది మరికొందరి వాదన. ఐక్యరాజ్యసమితి ఏప్రిల్ 27, 2011న అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించింది. యూఎన్ జనరల్ అసెంబ్లీ జూలై 30ని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచంలో ఈ స్నేహితుల దినోత్సవాన్ని వివిధ దేశాలు వివిధ తేదీల్లో జరుపుకుంటున్నాయి. భారతదేశం, అమెరికా ఆగస్టు నెలలో వచ్చే మొదటి ఆదివారం నాడు ఈ స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటాయి.

**విశిష్టమైన వ్యాసానికి అమూల్యమైన ముగింపు మాట:**

రక్తసంబంధం కాకపోయినా.. రక్తం చిందించడానికైనా.. వెనుకాడనిదే ఈ స్నేహం.స్నేహంలో నిజమైన స్నేహం, అబద్ధమైన స్నేహం అనే రెండు రకాల స్నేహాలు ఉండవు. స్నేహమంటేనే... నిజమైనది, స్వచ్ఛమైనది.కపటం లేనిది. అసత్యమైనది, కపటమైనది మరియు అస్వచ్ఛమైనది స్నేహమే కాదు. కొందరి జీవితాలలో బాల్యంతో మొదలైన స్నేహం జీవితపు చివరి అంచుల వరకు కొనసాగుతూనే ఉంటుంది. మరికొందరి జీవితాలలో వృద్ధాప్యంలో కొత్త స్నేహాలు చిగురించి, భరోసాగా నిలుస్తాయి. ప్రతీరోజు మాట్లాడుకోకున్నా అవసరమైనప్పుడు మనకు ధైర్యం చెప్పి ఓదార్చే నేస్తం ఉన్నాడనే నమ్మకమైన ఆలోచన మనకు కొండంత ధైర్యాన్ని, ఉపశమనాన్ని ఇస్తుంది. అందుకే స్నేహితుడు కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉంటాడు అంటారు.కష్టంలో, సుఖంలో, బాధలో మరియు సంతోషంలో నేనున్నానని నిలబడే స్నేహితుడు దొరకటం ఒక గొప్ప అదృష్టం.ఎంతో విశిష్టమైన స్నేహ బంధానికి గుర్తుగా జరుపుకునే "స్నేహితుల దినోత్సవం" సందర్భంగా స్నేహితులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.

**ననుబోలు రాజశేఖర్,**
**తాడేపల్లిగూడెం మండలం,**
**పశ్చిమగోదావరి జిల్లా,**
**ఫోన్ నెంబర్స్: 9885739808,**
**8330969808**



---

## తల్లిపాలు దివ్యామృతం

తల్లి పాలు...అద్భుతం
అద్వితీయం కమ్మదనం
అజరామరం మాధుర్యం
అమ్మ రొమ్ము పాలు
నవజాత శిశువుకు
ఆది అమృతతుల్యం
తొలి స్వస్థతా ఔషధం
మాతృమూర్తి పాలు
శిశువుకు ఊపిరికి ఉద్దీప్తం
మది వికాసానికి ఉత్ప్రేరకం
శారీరక అభివృద్ధికి దోహదం
రొమ్ము పాలు అంటే
పోషకాల సమాహారం
సహజసిద్ధ సంజీవనం
రోగనిరోధక శక్తి స్వరూపం
సంపూర్ణ స్వస్థ సమాహారం

జనంసాక్షి

తల్లి పాలు సేవించిన
శిశువు సర్వదా సుఖప్రదం
లేదంటే అనారోగ్యదాయకం
అపవిత్రం కాలేనివి
అంగడిలో దొరుకలేనివి
ఎవ్వరు దానం చేయలేనివి
అమ్మ పాలు మాత్రమే సుమీ!
అందుకే ఇప్పటికైనా
తల్లిపాల విశిష్టతను గుర్తించి
సామాజిక బాధ్యతగా తలచి
సంపూర్ణ సహకారం అందించి
ఆరోగ్యప్రద తరాలను తీర్చిదిద్ది
శక్తివంత సమాజాన్ని ప్రతిష్టిద్దాం
పాలిచ్చే మాతృదేవతలకు
దివ్య ప్రణతులు సమర్పిద్దాం

**(తల్లి పాల వారోత్సవాల సందర్భంగా)**

**కోడిగూటి తిరుపతి**
**9573929493**

---

## చేనేత రాత


నేతలో నైపుణ్యం ఎంత ఉన్నా
తన రాత మారని నేతన్న
నరాల లాంటి దారాలను
ఒక్కొక్కటిగా జత చేస్తూ!

బట్ట పుట్టకకు పురుడు పోస్తాడు
తన కడుపుకు గంజి
బట్ట కడకుగా ఉండేలా గంజి
పొట్టా, బట్టా ఒక్కటే తనకు!

దారాల చిక్కులు తీస్తాడు తెగకుండా
జీవితంలో దారులు తెలయకున్నా
నేచిన బట్టకు రంగులద్దుతాడు
తన బ్రతుకేమో రంగు వెలిసి
తెల్లబోతుంది!

అగ్గిపెట్టెలో పట్టే చీర నేస్తాడు
అగ్గిపెట్టెను తలపించే గృహం తనది
నేతలో చేయి తిరిగిన నేతన్న
తన రాత తెలియని గుండు సున్న!

రాట్నం ఆడుతూనే ఉంది
ఆరాటం కొనసాగుతూనే ఉంది



పోగులు అతికి అతికి
నాలుక పోడారిపోతుంది!

మన నేతలు ఎగరేసే జెండా
తన చేతి నేత నుండే కదా
నేతల వాగ్దానాలు
వాస్తవాలెప్పుడవుతాయో?
చేనేత తల రాత ఎప్పుడు
మారుతుందో??

జనంసాక్షి

**జగ్గయ్య.జి**
**9849525802**

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
31.07.2024




# 'మను'సు దోచింది

ఘూటింగ్‌లో రెండో కాంస్యం సాధించిన మను బాకర్, సరబ్‌జోత్ సింగ్ జోడీ



పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ ఖాతాలో మరో పతకం చేరింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సరబ్‌జోత్ సింగ్, మను బాకర్ జోడీ దక్షిణ కొరియాతో పోటీపడి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. మను ఇప్పటికే వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో స్వాతంత్ర్యం తర్వాత ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన భారత అథ్లెట్‌గా రికార్డు సృష్టించింది.


వివరాలు స్పోర్ట్స్‌లో..

## చైనా పెట్టుబడులను స్వాగతించే ప్రసక్తే లేదు

కేంద్రమంత్రి పీయూష్ గోయల్



వార్త 2లో



రెండో విడత రుణమాఫీ చెక్కును రైతులకు అందిస్తున్న సీఎం రేవంత్. చిత్రంలో భట్టి విక్రమార్క, జూపల్లి, ఉత్తమ్, పొన్నం, పొంగులేటి

# తెలంగాణ రైతుకు రుణవిముక్తి

తెలంగాణ రాష్ట్ర సర్కారు సాహసోపేత నిర్ణయం

రూ.6190 కోట్ల రుణమాఫీ చేసినట్లు ప్రకటించిన సీఎం రేవంత్

రైతుల ప్రయోజనమే తమ ప్రాధాన్యమన్న సీఎం • రెండో విడత మాఫీ లాంఛనంగా ప్రారంభం

రూ.లక్షన్నర లోపు వారికి నిధులు విడుదల • 6,40,223 మంది రైతులకు లబ్ధి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమని, అందుకనే రుణమాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారన్న ఆయన.. గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లు ఎగవేశాయని చెప్పారు. కానీ, సాగు కోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు. రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రైతు రుణమాఫీ నిధులు విడుదల చేశారు. ఇప్పటికే రూ.లక్ష ఉన్నవారికి రుణమాఫీ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల చేశారు. మూడో విడత కింద 17, 75, 235 మంది రైతులకు రూ.12,224.98కోట్లు విడుదల చేశారు. రాజకీయ ప్రయోజనం కాదు... రైతు ప్రయోజనం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు సంతోషంగా ఉండాలని 6మే 2022న వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని.. గత ప్రభుత్వం 60నెలలు నాలుగు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా పూర్తిచేయలేకపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.25వేల

మిగతా 4లో..

# స్కిల్ యూనివర్సిటీ బిల్లు

తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్(జనంసాక్షి):** స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు అధునాతన పరిజ్ఞానం అందించడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కొడంగల్‌లో ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీ బిల్లును మంగళవారం ఆయన శాసనసభలో ప్రవేశపెట్టారు. ఇది ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు కానుంది. ఈ యూనివర్సిటీ ద్వారా రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన దిశగా సర్కారు ముందడుగు వేసిందని మంత్రి అన్నారు. నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ఆర్థిక ప్రణాళికల వ్యూహాత్మక పెట్టుబడిగా శ్రీధర్‌బాబు అభివర్ణించారు.



శ్రీశైలం నుంచి సాగర్‌వరకు

# కృష్ణమ్మ పరుగులు

శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు నీటిని విడుదల కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు ఏడు రేడియల్ క్రస్ట్ గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు.కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిద్వారా కూడా నీటి విడుదల కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి ప్రాజెక్టుకు 4.02 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. ఔట్ ఫ్లో 2.05లక్షల క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం జలాశ యం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా మంగళవారం సాయంత్రం ఆరింటికి 883.5 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా 207 టీఎంసీలుగా ఉంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జలాశయాలు నిండుకుండాల మారుతున్నాయి.



# విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మన్

హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ బి లోకూర్ నియామకం



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త ఛైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను తెలంగాణ ప్రభు త్వం నియమించింది. ఇంతకు ముందు కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. అయితే సుప్రీం కోర్టు సూచ నలతో ఆయన రాజీనామా చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు... యాదాద్రి, భద్రాద్రి సబ్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేయడా నికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఛైర్మన్‌గా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని నియమించారు. విచారణ జరుగుతున్న సమయంలో.. కమిషన్ ఏర్పాటు, దాని ఛైర్మన్ నిష్పాక్షికతను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని ఆదేశం చింది. అదే సమయంలో విచారణ కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌ను సైతం కొట్టేయాలన్న కేసీఆర్ వినతిని పరిగణనలోకి తీసుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో కమిషన్ ఛైర్మన్ పదవి నుంచి వైదొలగుతున్నట్లు జస్టిస్ ఎల్.నంసింహారెడ్డి తన రాజీనామా లేఖను న్యాయవాది ద్వారా సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను నియమిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నూతన ఛైర్మన్‌ను నియమించింది.

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత

## విచారణ రేపటికి వాయిదా

**హైదరాబాద్(జనంసాక్షి):** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై మంగళవారం తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు.వాదోపవాదాలు విన్న హైకోర్టు .. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసే విధంగా స్పీకర్ కు

మిగతా 4లో..



# ఎమ్మెల్యే బండ్ల తిరుగుబాట

- ఇటీవలే కాంగ్రెస్‌లోకి.. ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ గూటికి..
- అభివృద్ధితో పాటు ఆత్మగౌరవమే సమస్య..!

**హైదరాబాద్ (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీలోకి గత కొంతకాలంగా వలసలు కొనసాగుతుండగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి రివర్స్ గేర్ వేశారు. మంగళవారం రెండో విడత రుణమాఫీ అమలు రోజునే ఆయన కేటీఆర్‌ను కలిసి గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి మాటాడారు. తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని కేటీఆర్‌కు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి యూటర్న్ తీసుకోవడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

మిగతా 4లో..



# పదేళ్లలో దేశ బడ్జెట్ మూడింతలు

ఈ ఆవిష్కరణల్లో కొత్త ఒరవడి సృష్టించేందుకు దేశం పరుగులు తీస్తోంది:మోదీ

**దిల్లీ(జనంసాక్షి):** నూతన ఆవిష్కరణలతో భారత్ కొత్త పుంతలు తొక్కుతోందని, ఈ ఆవిష్కరణల్లో కొత్త ఒరవడి సృష్టించేందుకు దేశం పరుగులు తీస్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు.ఈ సందర్భంగా ఎదురయ్యే సవాళ్లను దీటుగా ఎదుర్కొంటూ పారిశ్రామికంగా ముందడుగు వేస్తున్నామని చెప్పారు. పదేళ్ల కాలంలో దేశ బడ్జెట్‌ను

మిగతా 10 లో..




# వయనాడ్ విలవిల

కేరళలో ప్రకృతి విలయతాండవం

భారీ వర్షాలకు పలుచోట్ల విరిగిపడ్డ కొండచరియలు

ముంచెత్తిన వరదలు,కూలిన వంతెనలు,దెబ్బతిన్న రోడ్లు

120 మందికి పైగా మృతి

- అనేకమంది గల్లంతు.. వరదలో చిక్కుకున్న వందల మంది
- రంగంలోకి ఆర్మీ.. ఆర్మీ హెలికాప్టర్లతో సాయం
- కొనసాగుతున్న వరదతో సహాయక చర్యలకు ఆటంకం
- ఘటనపై ప్రధాన మంత్రి మోదీ విచారం
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం
- అండగా ఉంటామని ముఖ్యమంత్రి విజయ్‌కు హామీ
- వయనాడ్ విషాదంపై రాహుల్ ఆవేదన
- తక్షణం సహాయచర్యలపై లోక్‌సభలో ప్రస్తావన
- అదనపు పరిహారం అందించాలని వినతి
- నేటినుంచి రెండ్రోజులు సంతాప దినాలు ప్రకటన



**తిరువనంతపురం(జనంసాక్షి):** కేరళ రాష్ట్రం వయనాడ్ లో ఘోర ప్రమాదం సంభవించింది. భారీ వర్షాలకు మెప్పడి సమీపంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య గంటగంటకూ పెరుగుతోంది. మెప్పడి, ముందక్కాయి పట్టణం, చూరల్ మాలాలో మంగళవారం తెల్లవారుజామున ఈ విలయం సంభవించింది. తొలుత రాత్రి ఒంటి గంటకు ముందక్కాయి పట్టణంలో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. అక్కడ రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్న సమయంలోనే.. చూరల్‌మాలాలో తెల్లవారుజామున 4 గంటలకు మట్టిచరియలు విరిగిపడ్డాయి. క్యాంపుగా మారిన స్కూల్‌తో పాటు సమీప ఇంళ్లలోకి నీరు ప్రవేశించింది. వరద నీరు, బురదతో నిండిపోయాయి. ఈ విలయంలో చూరల్ మాలా పట్టణం సగం వరకూ తుడిచి పెట్టుకుపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. చూరల్ మాలాలో బ్రిడ్జ్ కూలిపోవడంతో సుమారు 400 కుటుంబాలు అక్కడ చిక్కుకుపోయాయి. వరద కారణంగా రోడ్లు, వంతెనలు సైతం పూరిగా కొట్టుకుపోయాయి. దీని వల్ల రెస్క్యూ ఆపరేషన్స్ నిలిచిపోయాయి. వయనాడ్ విలయానికి చెందిన వీడియోలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. తీవ్రంగా ప్రవహిస్తున్న నీటిలో ఓ కారు కొట్టుకు పోయింది. 4 గంటల్లోనే మూడుసార్లు కొండచరి యలు విరిగిపడడంతో.. రోడ్లు, బ్రిడ్జ్‌లు కొట్టుకు పోయాయి. రైల్వే లైన్లు కూడా దెబ్బతినడంతో.. రైలు సర్వీసులను అధికారులు ఎక్కడికక్కడ నిలిపివేశారు. ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగు తూనే ఉంది. మరో వైపు, వయనాడ్

మిగతా 4లో..



## కదులుతున్న బస్సులో మహిళపై అత్యాచారం

నిర్మల్ నుంచి ప్రకాశం జిల్లాకు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో ఘటన

పరారీలో డ్రైవర్

4లో

# ఝార్ఖండ్‌లో రైలు ప్రమాదం

పట్టాలు తప్పిన ముంబయి-హావ్‌డా ఎక్స్‌ప్రెస్.. ఇద్దరి మృతి.. 20 మందికి గాయాలు



**రాంచీ(జనంసాక్షి):** ఝార్ఖండ్‌లోని చక్రధర్‌పూర్ వద్ద ముంబయి-హావ్‌డా ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు.మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలానికి రైల్వే అధికారులు చేరుకున్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నారు.జంషేడ్‌పూర్‌కు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బరంబంబూ ప్రాంతంలో తెల్లవారుజామున 3.45 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రాంతంలో ఆగ్నేయ రైల్వే

మిగతా 4లో..

# ఝార్ఖండ్‌లో రైలు ప్రమాదం

డివిజన్ కిందకు వస్తుంది. మొత్తం 18 బోగీలు పట్టాలు తప్పినట్లు ఎస్ఈఆర్ అధికార ప్రతినిధి చెప్పారు. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ప్రమాదం నేపథ్యంలో హావ్‌డా-టిట్లాగఢ్-కాంటాబాంజీ ఇస్పత్ ఎక్స్‌ప్రెస్, హావ్‌డా-బార్బిల్ జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేస్తున్నట్లు ఎస్ఈఆర్ తెలిపింది. మరికొన్ని రైళ్లను దారి మళ్లించినట్లు వెల్లడించింది.ఘటనా స్థలానికి కొంతదూరంలో మరో గూడ్స్ రైలు కూడా పట్టాలు తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు ప్రమాదాలూ ఒకేసారి జరిగాయా అనే విషయంలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. అలాగే అక్కడ జరిగిన ప్రమాద తీవ్రతను కూడా ఇంకా అంచనా వేయాల్సి ఉందన్నారు.

**దేశంలో రైలు ప్రమాదాలు మామూలుగా మారాయి: మమత**

ఝార్కండ్‌లోని చక్రధర్‌పూర్ వద్ద మంగళవారం హావ్‌డా-ముంబయి మెయిల్ రైలు ప్రమాదం చోటుచేసుకుంది. కాగా ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు.దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎక్స్ వేదికగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు."ఝార్కండ్‌లోని చక్రధర్‌పూర్ వద్ద హావ్‌డా-ముంబయి మెయిల్ రైలు ప్రమాదం జరిగింది. కొందరు చనిపోగా.. మరికొందరు గాయపడ్డారు. దేశంలో రైలు ప్రమాదాలు సహజంగా మారిపోతున్నాయి. ప్రతివారం ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఇంకా ఎంతకాలం వీటిని సహించాలి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడదా? ఇదేనా కేంద్ర ప్రభుత్వ పాలన?" అంటూ ప్రశ్నించారు.ఝార్ఖండ్ ఎమ్మెల్యే కల్పనా సోరెన్ ఈ ప్రమాద ఘటనపై విచారం వ్యక్తంచేశారు. క్షతగాత్రులకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఝార్ఖండ్‌లోని చక్రధర్‌పూర్ వద్ద ముంబయి-హావ్‌డా ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం నేపథ్యంలో హావ్‌డా-టిట్లాఘఢ్-కాంటాబాంజీ ఇస్పత్ ఎక్స్‌ప్రెస్, హావ్‌డా-బార్బిల్ జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేస్తున్నట్లు ఎస్ఈఆర్ తెలిపింది. మరికొన్ని రైళ్లను దారి మళ్లించినట్లు వెల్లడించింది.ఘటనా స్థలానికి కొంతదూరంలో మరో గూడ్స్ రైలు కూడా పట్టాలు తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు ప్రమాదాలూ ఒకేసారి జరిగాయా అనే విషయంలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. అలాగే అక్కడ జరిగిన ప్రమాద తీవ్రతను కూడా ఇంకా అంచనా వేయాల్సి ఉందన్నారు.

## చైనా పెట్టుబడులను స్వాగతించే ప్రసక్తే లేదు

దిల్లీ(జనంసాక్షి): పొరుగు దేశం నుంచి పెట్టుబడుల విషయంలో కేంద్రం తన వైఖరిని మరోసారి స్పష్టంచేసింది. ఆ దేశం నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో పునరాలోచించే ఉద్దేశమేదీ లేదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.బడ్జెట్‌కు ముందు ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చైనా పెట్టుబడుల గురించి ప్రస్తావించిన నేపథ్యంలో గోయల్ ఈవిధంగా స్పందించారు. ఆర్థిక సర్వే తన కొత్త ఆలోచనలను, సొంత అభిప్రాయాలను ప్రస్తావిస్తుందని పేర్కొన్నారు. దానికి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ కట్టుబడబోదని, చైనా పెట్టుబడులను ప్రోత్సహించే ఆలోచన లేదని మంత్రి వెల్లడించారు.బడ్జెట్‌కు ముందు రోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చైనా పెట్టుబడుల ప్రస్తావన వచ్చింది. చైనా నుంచి ఎఫ్‌డీఐలతో దేశీయంగా తయారీని పెంచవచ్చని, తద్వారా ఇక్కడి నుంచి విదేశాలకు వస్తువులను ఎగుమతి చేయొచ్చని పేర్కొంది. అమెరికా, యూరప్ వంటి దేశాలు చైనాకు ప్రత్యామ్నాయమని చూస్తున్న వేళ.. ఆ ప్రయోజనాన్ని పొందొచ్చని పేర్కొంది. చైనా పెట్టుబడులను ఆహ్వానించి ఆ ఉత్పత్తులను ఎగుమతి చేయడం మెరుగైన ఆలోచనగా సర్వే అభిప్రాయపడింది. కాబట్టి చైనా ఎఫ్‌డీఐలను ప్రోత్సహించాలని పేర్కొంది.గల్వాన్ లోయలో 2020లో భారత్- చైనా సైనికుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ కారణంగా ఆ దేశంతో సంబంధాలు క్షీణించాయి. దీంతో టిక్ టాక్, వియ్‌చాట్ వంటి 200 యాప్‌లను భారత్ నిషేధించింది. ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ నుంచి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలనూ భారత్ తిరస్కరించింది. ఆ దేశం నుంచి ఎఫ్‌డీఐ నిబంధనలనూ కఠినతరం చేసింది. చైనాతో సరిహద్దు పంచుకుంటున్న దేశాల నుంచి వచ్చే ఎఫ్‌డీఐలకు ప్రభుత్వ అనుమతిని తప్పనిసరి చేసింది. ఈ క్రమంలోనే ఎంజీ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ 38 శాతం వాటా కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపింది.ఓ వైపు చైనాతో ఘర్షణ పూరిత వాతావరణం ఉన్నా.. భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి చైనానే. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇరుదేశాల మధ్య వాణిజ్యం విలువ 118.4 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం. ఇందులో దిగుమతుల విలువ సుమారు 101.7 బిలియన్ డాలర్లు. దీంతో రోజురోజుకూ ఆ దేశంతో వాణిజ్య లోటు పెరుగుతూ వస్తోంది. ఇదే అంశాన్ని ఆర్థిక సర్వే ప్రస్తావించింది. అయితే, సోలార్ ప్యానెళ్లు, బ్యాటరీల తయారీ విషయాల్లో చైనా పెట్టుబడి నిబంధనలను ప్రభుత్వం సరళీకరించొచ్చంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలో పీయూష్ గోయల్ తన స్పందనను తెలియజేయడం గమనార్హం.

## ఆర్టీసీ కార్మికుల బాధ్యత ప్రభుత్వానిదే: మంత్రి పొన్నం

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ 70వ దశకంలోనే నవోదయ, గురుకులాలను ప్రారంభించిందని, అందులో చదివిన వాళ్లు ఇవాళ చాలా మంది ఉన్నతాధికారులయ్యారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో ఉద్వేగభరితంగా మాట్లాడిన ఆయన.. భారాస హయాంలో జరిగిన ఆర్టీసీ టెండర్లకు సంబంధించి ప్రశ్నించారు. జీవచ్ఛవంగా మారిన ఆర్టీసీని ఈరోజు క్రమంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఆర్టీసీ పయ్యా నహీ చలేగా' (ఆర్టీసీ చక్రం నడవదు) అని చెప్పిన భారాస..ఇవాళ ఆర్టీసీపై మొసలి కన్నీరు కారుస్తోందని మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికులంతా తెలంగాణ ఉద్యమ కారులనేన్న పొన్నం.. వారిని కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు. అటు శాంతిభద్రతల విషయంలోనూ భారాస సభ్యులు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని మండిప డ్డారు. రన్నింగ్ కామెంట్రీ చేయడం సభ మర్యాద కాదన్న పొన్నం.. ప్రతిపక్ష నాయకులు అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు.

## వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

**అన్ని రాయితీలు వారికి ఇవ్వాలి: కూనంనేని**

**హైదరాబాద్:**వ్యవసాయానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72 వేల కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రైతులు పండించే పంటపై ఆధారపడే ప్రతి ఒక్కరూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. నిరాదరణకు గురై అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా భావించాలని, పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. నీటిపారుదల శాఖకు రూ.వేల కోట్లు ఖర్చుపెడుతున్నా.. రైతులకు నీరు అందడం లేదన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు వచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 158 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్‌కు రైస్ మిల్లర్లు రూ.53 వేల కోట్లు బకాయిలు ఉన్నట్లు చెప్పిన సంబంధిత శాఖ మంత్రి, రూ 3 వేల కోట్లు రికవరీ చేస్తున్నామని అంటున్నారని సిర్పూర్ భాజపా ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. ఈ అంకెల గారడీ మధ్య మతలబు ఏంటో అర్థం కావడం లేదన్నారు.



# తెలంగాణ రైతుకు రుణవిముక్తి

కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు మాట్లాడారని.. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ చేయాల్సిందేనని ప్రణాళికలు రచించాం.. నిధులు సేకరించామని తెలిపారు నిధుల సమీకరణ చేసి ఇవాళ రెండో విడతలో రూ.6,198కోట్లు ఆరున్నర లక్షల మందికి మేలు జరిగేలా చేస్తున్నామని.. ఇది మా చిత్తశుద్ధి, ఇది మా నిబద్ధత అని ప్రకటించారు. నెహ్రూ ఆనాడు హరిత విప్లవం తీసుకు వచ్చారని.. జై జవాన్, జై కిసాన్ నినాదంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లిందని రేవంత్ తెలిపారు. పేద రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయకరణ చేశారని.. సోనియమ్మ నేతృత్వంలో ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆనాడు రూ.72వేల కోట్లు రుణాలు మాఫీ చేసి దేశంలో రైతులను ఆదుకుంది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అప్పుడు .. ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతేనన్నారు. నెల తిరిగేలోగా 1.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామని.. అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామన్నారు. జూలై, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించిందన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని.. గత బీఆరెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ఆరునెలల్లో ఆర్థిక మంత్రి రూ.43 వేల కోట్లు వడ్డీ చెల్లించారని ఆరోపించారు. 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు అసెంబ్లీలోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు, పంట పొలాలు, పంటలకు సంబంధించిన అంశాలతో ఆకర్షణీయం గా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి కార్యక్రమం పూర్తి చేశారు. గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం.' అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు.గత ప్రభుత్వంలో పూర్తిగా మూలనపడ్డ పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన మంత్రి... ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామన్నారు. ఒకే పంటకాలంలో రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ఆయిల్‌పామ్ సరఫరాలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ' రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం. ఆగస్టులో రూ.2 లక్షల్లోపు ఉన్న రుణమాఫీని కూడా అమలు చేస్తాం. పంటలబీమా ద్వారా రైతులకు అండగా ఉంటాం. త్వరలోనే గతంలో కంటే భిన్నంగా రైతుభరోసా విధివిధానాలు రూపొందిస్తాం. ఐదేళ్లలో 5 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ వేయాలని కోరుతున్నాం. అనేక రాష్ట్రాలకు పామాయిల్ సరఫరా చేసే స్థాయికి మనం చేరాలి. రైతేరాజు అనే నినాదానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్థం చెబుతోందని తుమ్మల అన్నారు. రాహుల్ గాంధీ హామీలు ఇచ్చినప్పుడు అందరూ అనుమానాలు వ్యక్తం చేశారని, వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ రుణమాఫీ చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతుల మేలుకోరే రుణమాఫీపై శరవేగంగా నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా రెండో విడతగా రుణమాఫీ పొందిన లబ్దిదారులకు ఆయన



# ఎమ్మెల్యే బండ్ల 'తిరుగు' బాట

ఈ నేపథ్యంలో 'జనంసాక్షి' ఆ యనను ఫోన్‌లో సంప్రదించేందుకు యత్నించగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో ఆయన ఆంతరంగికులతో 'జనంసాక్షి' ముచ్చటించగా.. అభివృద్ధి కోసం మాత్రమే వెళ్లామని, కానీ ఆత్మగౌరవమూ తమకు ప్రధానమేనని చెప్పడం గమనార్హం.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత

ఆదేశాలు ఇవ్వాలని కోరారు పిటిషనర్ తరపు న్యాయవాది గండ్ర మోహన్ రావు.స్పీకర్ కు ఫిర్యాదు చేసిన ముగ్గురు ఎమ్మెల్యేలపై ఏలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు గండ్ర. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులను ప్రస్తావించగా.. తదుపరి విచారణ ఆగస్టు 1 కి వాయిదా వేసింది హైకోర్టు.

## కదులుతున్న బస్సులో మహిళపై అత్యాచారం..

హైదరాబాద్(జనంసాక్షి):కదులుతున్న బస్సులో మహిళపై అత్యాచారం ఘటన సంచలనం రేపింది. తెలంగాణలోని నిర్మల్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లాకు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ స్లీపర్ బస్సులో మహిళపై అఘాయిత్యం జరిగింది.నోట్లో గుడ్డలు కుక్కి డ్రైవర్ తనపై అత్యాచారం చేశాడని అర్ధరాత్రి ఒంటి గంటకు డయల్ 100 ద్వారా బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఓయూ పీఎస్ సమీపంలో బస్సును ఆపి సీజ్ చేశారు. బస్సులో ఇద్దరు డ్రైవర్లు ఉండగా ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరో డ్రైవర్ కృష్ణ (ప్రధాన నిందితుడి) కోసం గాలిస్తున్నట్లు సీఐ రాజేందర్ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ ఎన్.రాజేందర్ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర షాక్‌కు గురైన బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్టు చెప్పారు.

## సుదీర్ఘ ప్రసంగాలు తగవు: స్పీకర్

హైదరాబాద్:తెలంగాణ బడ్జెట్ సమావేశాలు మంగళవారం ఉదయం 3.15 గంటల వరకు జరిగాయని ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రస్తావించారు. నిన్నటిలా సుదీర్ఘ ప్రసంగాలు చేయవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సబ్జెక్ట్‌పైనే మాట్లాడాలని కోరారు. సోమవారం విద్యుత్ అంశంపై శాసనసభలో వాడీవేడి చర్చ జరిగిన విషయం తెలిసిందే.





# వయనాడ్ విలవిల



విపత్తు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నుంచి రెండు రోజులు సంతాపదినాలుగా ప్రకటించింది. వయనాడ్ జిల్లాలో పశ్చిమ కనుమల నడుమ ఆహ్లాదంగా ఉండే ఈ ప్రాం తం ఇప్పుడు ప్రకృతి ప్రకోపంతో అతలాకుతలమైంది. భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించాయి. ఎన్నో ఇళ్లు నేలమ ట్టమ య్యాయి. దీంతో పదుల సంఖ్యలో ప్రాణాలు ఆ శిధి: లాల కింద ఛిద్రమయ్యాయి. వయనాడ్ జిల్లాలోని మె ప్పాడి, ముండక్కై, చురల్‌మల ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఈ ఘోర విపత్తులో ఇప్పటివరకు 107 మంది మృతిచెందినట్లు రాష్ట్ర రెవెన్యూ కార్యాలయం వెల్లడించింది. తొలుత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంతమంది బాధితులను సమీపంలోని చురల్‌మల స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పం పించారు. అయితే ప్రమాదవశాత్తూ తెల్లవారుజామున 4 గంటలకు ఈ స్కూల్ సమీపంలో మరోసారి కొండచరియలు పడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కొట్టుకుపోయాయి. కొండచరియల పడటంతో వందల సంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక వాహనాలు కొట్టుకుపోయాయి. చురల్‌మలలో కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని సాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. వీరిని కాపాడేందుకు సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే ఎడతెరిపి లేని వర్షం కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ముండక్కైలో ఈ మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడినట్లు సమాచారం. వరద, బురద ప్రవాహంతో వందల మంది కొట్టుకుపోయినట్లు సమాచారం. వారి ఆచూకీ కోసం సహాయక బృందాలు గాలింపు చేపడుతున్నారు. డ్రోన్లు, జాగిలాలతో అన్వేషణ సాగిస్తున్నారు.

**వయనాడ్‌లో రంగంలోకి ఆర్మీ**

వర్షాలతో కేరళలో కొండ చరియలు విరిగి పడుతూనే ఉన్నాయి. వయనాడులో పరిస్థితి దయనీయంగా మారింది. సహాయక చర్యల కోసం ఆర్మీ రంగంలోకి దిగింది. ఇంతలో భారత వాతావరణ శాఖ మరో షాకింగ్ న్యూస్ ఇచ్చింది. వయనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలర్ట్ కూడా జారీచేసింది. వయనాడు జిల్లా మెప్పాడిలో రెండు చోట్ల కొండ చరియలు విరిగిపడి వరద ప్రవహం ఏరులై పారింది. సహాయక చర్యలు కొనసాగుతోన్న వేళ.. ఈ రోజు కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. కోజికోడ్, మలప్పురం, కాసర్ గఢ్ జిల్లాలతోపాటు వయనాడుకు రెడ్ అలర్ట్ జారీచేసింది. పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, త్రిసూర్, పలక్కాడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇష్యూ చేసింది. కొండచరియలు విరిగిపడటంతో వయనాడులో వరద ప్రవాహం కొనసాగుతోంది. ఐదారు గ్రామాల్లో వరద నీరు పోటెత్తింది. ఇళ్లలోకి భారీగా వరద నీరు చేసింది. చాలా ఇళ్లు దెబ్బతిన్నాయి. మహా వృక్షాలు కూడా నెలకొరిగాయి. మెప్పాడిలోని ముండక్కై, చూర్మాల, అట్టమాల, నూల్‌పుజా గ్రామాల పరిస్థితి దారుణంగా మారింది. నిన్నటి వరకు ఆ గ్రామాలు అందంగా ఉండేవి. మంగళవారం ఉదయం నుంచి వాటి రూపు రేఖలు మారిపోయాయి. వరద నీటితో ఇప్పటి వరకు 54 మంది వరకు చనిపోయారు. వివిధ ఆస్పత్రుల నుంచి 24 మృతదేహాలు స్వాధీనం చేసుకున్నారు. 70 మందికి పైగా గాయపడ్డారు. వారికి మెరుగైన వైద్యం అందజేస్తున్నామని వైద్యారోగ్య శాఖ మంత్రి వీణ జార్జ్ ప్రకటించారు. ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నం అయ్యారు. నౌకాదళ సిబ్బంది కూడా పాల్గొంటారని వివరించారు. వయనాడులో కొండచరియల బీభత్సం సృష్టించడంతో ఆర్మీ 225 మంది సిబ్బందిని పంపించింది. వీరిలో వైద్య సిబ్బంది కూడా ఉన్నారు. ఎయిర్ ఫోర్స్‌కు చెంది ఎంఐ-17, ఏఎల్‌హెచ్ హెలికాప్టర్ల సేవలను వినియోగిస్తున్నారు. కొండచరియల విరిగిపడటంతో మలప్పురంలోని నీలంబర్ ప్రాంతానికి వెళ్లే వంతెన కొట్టుకొని పోయింది. కొండచరియలు విరిగిపడటంతో వయనాడులో పరిస్థితి భీతావాహంగా మారింది. మెప్పాడిలో గల పలు ప్రాంతాల్లో కొండచరియలు నేరుగా ఇళ్లపై పడ్డాయి. 63మంది మరణించగా వీరిలో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేరళ ప్రభుత్వం ఆర్మీ సాయం కావాలని కోరింది. దాంతో భారత ఆర్మీ రంగంలోకి దిగింది. కొండచరియలు విరిగిపడటంతో మండక్కై, చూరల్‌మాల, అట్టమాల, నూల్పూజ గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా మారింది. వయనాడులో కొండచరియలు విరిగిపడటంతో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం అందజేస్తామని ప్రకటించారు. వయనాడు అంశంపై కేంద్ర మంత్రులు సురేష్ గోపి, జార్జ్ కురియన్‌తో ప్రధాని మోదీ మాట్లాడారు. అక్కడ ప్రస్తుతం ఉన్న పరిస్థితిని తెలుసుకున్నారు. బీజేపీ కార్యకర్తలు సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ప్రధాని మోదీ సూచించారు. కొండచరియలు విరిగిపడి చనిపోయిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మృతులకు రూ.2 లక్షలు, గాయపడ్డ వారికి రూ.50 వేల పరిహారం అందజేస్తామని స్పష్టం చేశారు.

**వయనాడ్ విషాదంపై రాహుల్ ఆవేదన**

విషాదంలోపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. చాలా మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. అదనపు పరిహారం అందించాలని కోరారు. వయనాడ్ విషాదం నేడు పార్లమెంట్‌లోని లోక్‌సభలో చర్చకు వచ్చింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ అంశంపై మాట్లాడుతూ వయనాడ్‌లో పలుమార్లు కొండచరియలు విరిగిపడ్డాయి. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన ముండక్కై గ్రామంలో నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది. రక్షణ మంత్రి, కేరళ ముఖ్యమంత్రితో నేను చర్చించాను. అంతేకాదు.. బాధితులకు తక్షణమే నష్టపరిహారం పెంచి పంపిణీ చేయాలన్నారు. వయనాడ్, పశ్చిమ కనుమల్లో గత కొన్నేళ్లుగా చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ముప్పు పొంచి ఉంది. ఇటువంటి ఘటనలు మన దేశంలో పెరిగిపోయాయి. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పర్యవరణ విపత్తులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో వాటిని ఎదుర్కోవడానికి అవసరమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వయనాడ్‌లో కొండచరియలు, బురద విరుచుకుపడిన ఘటనలో ఇప్పటి వరకు 63 మరణించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఒకరిని రక్షించాయి. ఈ బృందాలు బాధితులను నదిపై నుంచి తరలిస్తున్నాయి.

ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. హెల్త్ వర్కర్ల లీవ్‌లను తక్షణమే రద్దు చేశారు. మృతుల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో.. మృతదేహాలను బంధువులకు అప్పగించేందుకు సమీప వైద్యశాలల్లో పోస్టుమార్టం ప్రక్రియను వేగవంతం చేశారు. మరో 108 అంబులెన్స్‌లను అదనంగా వయనాడ్ తరలించనున్నారు. కోజికోడ్, కన్నూర్, త్రిశూర్ మెడికల్ కాలేజీల నుంచి ప్రత్యేక వైద్య బృందాల తరలింపు చేపట్టారు. అవసరాన్ని బట్టి తాత్కాలిక ఆసుపత్రి, మార్చురీ ఏర్పాటుకు సన్నాహాలు. దీంతోపాటు కేరళ మెడికల్ సర్వీస్ కార్పొరేషన్ నుంచి అదనపు ఔషధాల తరలింపునకు ఆదేశాలు.

**ఘటనపై ప్రధాని విచారం**

కేరళలోని వయనాడ్ జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలకు మెప్పాడి సమీపంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడటంతో చాలాం మంది జలసమాధి అయ్యారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పనరయి విజయన్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు మోదీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితి, అక్కడ సాగుతున్న సహాయకచర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. కేంద్రం నుంచి అన్నివిధాలుగా సాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. మరోవైపు ఈ ఘటనలో బాధిత కుటుంబాలకు మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ ఘటనలో మృతి చెందినవారికి పీఎం ఎన్ఆర్ఎఫ్ కింద రూ.2 లక్షలు పరిహారం చెల్లిస్తారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది.

# కేసులు పెరగటం నాగరిక సమాజానికి పెను సవాళ్లు

- మహిళ చట్టపరమైన హక్కుల సాధికారత
- సంక్షేమ పథకాలుఅర్హులైన వారికి అందితేనే పేదరిక నిర్మూలన
- సమ సమాజ స్థాపన ఫలవంతం
- ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ వి మాధవి లత




**భువనగిరి ప్రతినిధి, జూలై 30 (జనం సాక్షి)**
నానాటికి కేసులు పెరగటం నాగరిక సమాజానికి పెను సవాళ్లు అని ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి మాధవి లత అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందితేనే పేదరిక నిర్మూలన సమ సమాజ స్థాపన ఫలవంతం అవుతుందని వివరించారు. మంగళవారం న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు ఆదేశాలుతో సివిల్ జడ్జి వి. మాధవిలత మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ సర్కులర్ కార్యాచరణ ప్రకారం భువనగిరి కోర్టు ప్రాంగణములో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సఖి కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో వరకట్న నిషేధం, గృహ హింస చట్టం , మహిళా చట్టపరమైన హక్కుల సాధికారత, మహిళా సంక్షేమ పథకాలు అంశాలపై చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి న్యాయ సహాయ కేంద్రం చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. శంకర్ వరకట్న నిషేధ చట్టం, గృహ హింస చట్టాలపై అవగాహన కల్పించి చట్టాలను అమలు చేయుటలో ప్రతీ పౌరుడు బాధ్యత వహించాలని తెలిపారు. సఖి కేంద్రం, సంఘ సేవా సంస్థలు దీనికై కృషి చేస్తున్నను ఇంకా కేసులు పెరగటం నాగరిక సమాజానికి పెను సవాళ్ళని తెలిపారు. సఖి కేంద్రం ఎన్‌జిఒ డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ మహిళా సాధికారత నెరవేర్చటములో తమ సంస్థ అంకిత భావంతో కృషి చేస్తుందని తెలిపి, న్యాయ సేవ అధికార సమన్వయముతో న్యాయ చైతన్య కార్యాక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సఖి అడ్మిన్ లావణ్య మాట్లాడుతూ సఖి కేంద్రం మహిళలకు సేవలు అందించటములో ప్రభావ వంతంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యాక్రమములో కౌన్సిల్ సుమలత, మహిళలు పాల్గొన్నారు.

# రత్నాలయం చోరీ కేసును చేదించిన పోలీసులు



**శామీర్ పేట్ జూలై 30 (జనంసాక్షి):**
అలియాబాద్ చౌరస్తాలో ఉన్న రత్నా లయం ఆలయంలో జరిగిన దొంగతనం కేసును శామీర్ పేట్ పోలీసులు చేదించారు. మంగళవారం శామీర్ పేట్ పోలీస్ స్టేషన్‌లో డిసిపి కోటిరెడ్డి మీడియా సమావేశంలో చోరీ అయిన సొత్తును ముగ్గురు దొంగలను ప్రవేశ పెట్టి మాట్లాడారు. శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నాలయం దేవాలయంలో జరిగిన చోరీ కేసును వారం రోజులలో చేధించిన పోలీసులను అభినందించారు. చౌరస్తాలోని వెంకటేశ్వర స్వామి దేవా లయం రత్నాలయంలో చోరీకి పాల్పడిన ముగ్గురు దొంగలను పట్టుకున్నా మన్నారు. మేడ్చల్ మండలానికి చెందిన నీలయ్య, శ్రీనులు ఇంతకు ముందు 13 దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో మేడ్చల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు నగరానికి చెందిన ఒకరితో మొత్తం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రూ,70లక్షల విలువైన బంగారం, వెండి, కాంస్య విగ్రహాలతో పాటు రూ, 80వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, 4సెల్ ఫోన్లు చోరీ సొత్తును రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. వీరిని కోర్టులో ప్రవేశ పెట్టి కఠిన శిక్షలు పడేటట్లు చేస్తామని అన్నారు. దొంగతనల పట్ల ప్రజలు ఎవ్వరు అదైర్య పడొద్దని సూచించారు. స్వచ్ఛందంగా సీసీ కేమోరాలు ఉపయో గించుకుంటే నేరల నియంత్రనకు సులభ తరంగా ఉంటుందన్నారు. దొంగతనం కేసు ను చేదించిన పోలీసులకు రివార్డు లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ రాములు, సీఐ శ్రీనాథ్, డిటేక్టివ్ ఇన్స్పెక్టర్ నర్సిహ్మా రాజు, ఎస్సైలు మునీందర్, హారిక, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రికి వినతి

### ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జూలై 30 (జనంసాక్షి)**
చేవెళ్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను చేసేందుకు ప్రత్యేక నిధులను కేటాయించాలని అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించారు. నియోజకవర్గ అభివృద్ధికి పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. అనంతరం ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## శామీర్ పేట్ గ్రామాన్ని తుంకుంట మున్సిపల్లో కలపడం శోచనీయం

### మేడ్చల్ జిల్లా బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ బోయిని శివ

**శామీర్ పేట్ జూలై 30 (జనంసాక్షి):**
శామీర్ పేట్ గ్రామాన్ని తుంకుట మున్సిపల్‌లో విలీనం చేయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రక్రియ జరుపుతుండడం శోచనీయమని బీజేవైఎం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిని శివ ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. షామీర్పేట్ అంటేనే ఒక రికార్డు అని షామీర్పేట్ గతంలో పెద్ద మండల్‌గా ఉండే షామీర్పేట్ నుండి విడిపోయి తుంకుంట మున్సిపల్‌గా మారిందని ఇంత చరిత్ర ఉన్నటువంటి షామీర్పేట్ ను మరియు రెండు గ్రామాలతో పాటు తుంకుంట మున్సిపల్‌లో కలపడం చాలా బాధాకర మన్నారు. షామీర్ పేట్ గ్రామపంచాయతీ గానే ఉండడం ద్వారా గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది మున్సిపల్ టాక్సీలతో బాధడం పర్మిషన్ల కొరకై ఎన్నో ఇబ్బందులు పడుతారని గ్రామపంచాయతీగా ఉండడం ద్వారా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు. గ్రామపంచాయతీ గానే ఉండాలి అనే ఒక తీర్మానాన్ని గ్రామస్థులతో కలిసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని బోయిని శివ హెచ్చరించారు.

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

- రాబోయే ఎన్నికల్లో బాజాపా పటిష్టతకు కృషి చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలు
- రాష్ట్ర నాయకులు యు రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాముయాదవ్



**తాండూరు జులై 30(జనంసాక్షి)**
రాబోయే ఎన్నికల్లో బాజాపా పటిష్టతకు కృషి చేయాలని రాష్ట్ర నాయకులు యు.రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాముయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలో ని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం ఆద్వర్యంలో పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాము యాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ పలువురు నేతలు మాట్లాడుతూ అబద్ధపు హామీల కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ పటిష్టతకు కలిసి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకేళ్ళాలని సూచించారు. కలిసి కట్టుగా కృషి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బిజెపి సత్త చాటాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠం కైవసం చేసుకోవాలన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ, మున్సిపల్‌లో బిజేపీ సత్త చాటాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నే అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ కోనసాగుతుందన్నారు. పార్టీలో పనిచేసే కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. దేశం సుబిక్షంగా ఉండాలంటే కేవలం బిజేపితోనే సాధ్యమన్నారు. భారతీయ జనతా పార్టీకి వ్యక్తులు ముఖ్యం కాదు పార్టీ ముఖ్యమన్నారు. జాతీయ వాదసిద్దాంతం బీజేపీ తోనే సాధ్యం అన్నారు. అధికారం కోసం అలోచించే పార్టీ బిజేపి కాదన్నారు. సనాతన సాంప్రధాయాలకు నిదర్శనం భారతీయ జనతా పార్టీ. దేశంపట్ల ఎమాత్రం చిత్తశుద్ధి లేని పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. సోనియా గాంధీ మనదేశం కదాని తెలిపారు. హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టిన గణతా కాంగ్రెస్ పార్టీదే అన్నారు. బీజేపీ పార్టీ తోనే అన్ని మతాల అభివృద్ధికి పెద్దపీట. నిచమైన పాలన కాంగ్రెస్ దే అన్నారు. దేశాన్ని చిన్నబిన్నం చేయాలని కాంగ్రెస్ ఆలోచనలు. ఖుర్చీల కోసం పాకులాడే పార్టీలు కోకోల్లలు. తెలంగాణలో బిజేపిని మరింత బలోపేతం చేయాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన దద్దమ్మ పాలన సాగుతోందన్నారు. అన్ని వర్గాల మేలుకోసం పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యూ.రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జుంటు పల్లి వెంకట్, కౌన్సిలర్ లు అంతారం లలిత,సాహుశ్రీలత, లావణ్య, బాలప్ప ,నాయకులు పూజారి పాండు, రజనీ, బంటారం బద్రేశ్వర్, శాంతుకుమార్, కీరణ్, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు హామీలు నెరవేర్చాలి

### టీయూఎఫ్ పార్లమెంట్ ఇంచార్జి యాలాల మహేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల, జూలై 30 (జనంసాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు గాంధీ భవన్ చేరుకోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి పత్రం చెరె విధంగా పీసీసీ వైస్ ప్రెసిడెంట్‌కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఫోరం పార్లమెంట్ ఇంచార్జి యాలాల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎన్నో పోరాటాలు, పోలీసుల లాఠీ దెబ్బలు, అక్రమ కేసులు నమోదు చేశారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించుకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ మండల ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు కరికే మల్లేష్, శేఖర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై వెలుస్తున్న నిర్మాణాలను తొలగించండి

### జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, జూలై 30 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి ప్రాంతం విశ్వ నగరానికి మకటాయమానంగా బాసిల్లుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఒక కీలక ప్రాంతంగా రూపాంతరం చెందిందని, ఇక్కడ అంతర్జాతీయస్థాయి జీవన ప్రమాణాలను నెలకొల్పడం జిహెచ్ఎంసిగా తమపై ఎంతో బాధ్యత ఉందని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్ల పరిధిలో మంగళవారం అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారితోపాటు అంతర్గత రహదారులపై ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా తగినచర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముంబై జాతీయ ప్రధాన రహదారి, అంతర్గత రహదారులను ఇష్టానుసారంగా ఆక్రమించి చేపట్టే నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని సంబంధిత అధికారులకు జోనల్ కమిషనర్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. పర్యటనలో భాగంగా చందానగర్ సర్కిల్ పరిధిలో పిజెఆర్ ఎంక్లేవ్, అపర్ణ రోడ్లను పరిశీలించారు. అనంతరం లింగంపల్లి మార్కెట్ పరిసరాలను తనిఖీ చేయడం తోపాటు బొటానికల్ గార్డెన్ వద్ద పర్యటించి పరిసరాలను పరిశీలించి పారిశుధ్య పనులను పరిశీలించారు. కాలనీలలో అంతర్గత రహదారులను ఆక్రమించి చేపట్టే అక్రమ నిర్మాణాలను, రహదారులపై ఆక్రమించుకునే ఫుట్ పాత్‌లను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించకుండా తొలగించాలని సూచించారు. రహదారులకు ఇరువైపులా పేరుకుపోతున్న చెత్త, గ్రీన్ వేస్టేజ్‌ని వెంటనే తొలగించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన డివైడర్ల ఏర్పాట్లకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని, రహదారులపై ఏర్పడ్డ గుంతలను తక్షణమే పూడ్చివేయాలని ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. రోజువారి పారిశుద్ధ్య పనుల లో మరింత పురోగతి నెలకొనాలని జాతీయ, రహదారులపై పారిశుద్ధ్య నిర్వహణ చర్యలను పకడ్బందీగా కొనసాగించాలని జోనల్ కమిషనర్ సూచించారు. బొటానికల్ గార్డెన్ ఎదురుగా ఉన్న గుడిసెలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రహదారుల పర్యవేక్షణలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. జోనల్ కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి, పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపిలు మెహర, గణపతి, వైద్యాధికారి డాక్టర్ కార్తీక్, ఇంజనీరింగ్ డీఈ దుర్గాప్రసాద్, మహేష్, పారిశుధ్య విభాగం ఎస్ఆర్పీలు ఎస్ఎఫ్ఏలు ఉన్నారు.



# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దిశగా అడుగులు



### ఎంజెపి కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్ జూలై 30 (జనంసాక్షి) :**
ప్రతిభావంతులైన విద్యార్థులు సాంకేతికతను ఆలంబనగా చేసుకొని అభివృద్ధి పథం వైపు దూసుకువెళ్లేలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకులు విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, ఐఎఫ్ఎస్ గారు ఉద్ఘాటించారు. మంగళవారం ఎంజేపి మియాపూర్ పాఠశాలలో 'కాగ్నిజెంట్ మైండ్‌స్పార్క్ ల్యాబ్'ను ఆయన ప్రారంభించారు. కాగ్నిజెంట్ ఫౌండేషన్, ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ సహకారంతో ఫ్లాగ్‌షిప్ కాగ్నిజెంట్ స్ట్రీమ్4అల్ ప్రోగ్రామ్ కింద కాగ్నిజెంట్ మైండ్ స్పార్క్ ల్యాబ్ ను గురుకుల విద్యాసంస్థలో ఏర్పాటు చేసినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సాంకేతికతను మరింత చేరువ చేసినందుకు కాగ్నిజెంట్ ఫౌండేషన్ మరియు ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్‌కు ఆయన అభినందనలు తెలిపారు. “మా విద్యార్థులు ఇప్పటికే కంప్యూటర్ వినియోలో ప్రాథమిక నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు. వారి నైపుణ్యాలను పదును పట్టేలా ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఈ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ల్యాబ్ మెరుగైన అభ్యాస అనుభవాలకు దారి తీస్తుంది. ఈ కార్యక్రమం విద్యార్థుల అవసరాలను మా ఉపాధ్యాయులు మెరుగ్గా అర్థం చేసుకోవడంలో ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించెందుకు ఈ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని సైదులు గారు అన్నారు. ఆధునిక సాంకేతిక విద్యను నేర్చుకునేందుకు, విజయం సాధించేందుకు ఈ ల్యాబ్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు తమ సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకుంటూ కొత్తకొత్త ప్రయోగాలకు నాంది పలకాలని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కాగ్నిజెంట్ సిబ్బంది, ఎంజెపి బీసీ గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులోనే సురక్షితమైన ప్రయాణం

### డిపో మేనేజర్ సురేష్ కుమార్



**తాండూరు జులై 30 (జనంసాక్షి)**
ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణమని తాండూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. మంగళవారం డిపోలో ప్రమాదరహిత వారోత్సవాలు, వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీకి డ్రైవర్లు, కండక్టర్లు రెండు కళ్ళ లాంటి వారిని తెలిపారు. ప్రతిరోజు వేలలో ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు తీసుకెళ్తుంటారని తెలిపారు. డ్రైవింగ్ లో ఉత్తమ ప్రతిభ కలిగిన వారికి సన్మానం చేశారు. డిపో ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు పూల్ సింగ్, ఆనంద్, ఎంఫ్ కీర్తి కుమార్, ఏడిసిలు ఉన్నారు.

# కుక్కల బెడద సమస్యను పరిష్కరించాలి

### ది సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతిపత్రం



**రాజేంద్రనగర్, జూలై 30(జనంసాక్షి)**
మణికొండలో వీధి కుక్కల బెడద సమస్య పరిష్కరించాలంటూ ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం మణికొండ మునిసిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ను సంఘం సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హై కోర్టు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారం కుక్కలకు షల్టర్ హౌమ్ ఏర్పాటు చేయాలని ఈ విషయమై కలెక్టర్ సీడీఎంఏ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అందుకు స్పందించిన కమిషనర్ ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తానని, ప్రస్తుతం బ్లూ క్రాస్ సొసైటీ వారు వ్యాక్సిన్ ఇస్తున్నందుకు ఒక కుక్కకు రూ.1650 ముల్యాన్ని వారికి చెల్లిస్తున్నామని కావున వారిని కుక్కలను పోషిస్తున్న యాజమాన్యాన్ని ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక ప్రజల సహకారంతో, కాలనీ సభ్యులందరితో కలసి నివారణ చర్యలు చేపడుతామని తదుపరి చర్చలలో భాగంగా రహదారి మరమ్మత్తులు, వీధి దీపాల కొరత ఎక్కువగా ఉందని కనుక రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల లోపు వాడ వాడలా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైజాగ్ మాజీ మున్సిపల్ కమిషనర్ రమేష్ తో పాటు మునిసిపల్ కౌన్సిలర్లు 2వ వార్డ్ వసంత్ రావు చౌహాన్, 7వ వార్డ్ బిట్టు పద్మారావు, 8వ వార్డు ఆలస్యం నవీన్ కుమార్, 9వ వార్డు శ్రీకాంత్ స్వామి, ది సిటిజన్స్ కౌన్సిల్ కార్యదర్శి షేక్ ఆరిప్ మొహమ్మద్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, ఉప కార్యదర్శి ఉపెందర్నాథ్ రెడ్డి, కోశాధికారి దిలీప్ కక్కడ్, సభ్యులు శ్రీధర్ గుప్తా, డాక్టర్ జమ్మీర్, ఫైజల్, జియా, అఖిల్ వైఎస్ఆర్ కాలనీ, పంచవటి కాలనీ వాసులు, బాపు హిల్స్ కాలనీ రాజు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ సుజాత నాయక్



**ఎల్బీనగర్, జూలై 30 (జనం సాక్షి)**
హస్తినాపురం డివిజన్ నార్త్ ఎక్స్ టెన్షన్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేయ నున్నట్లు స్థానిక కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. కాలనీ నూతన గా ఏర్పడ్డ సంక్షేమ సంఘ సభ్యులు మంగళవారం కార్పొరేటర్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించటంతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్ వైస్ ప్రెసిడెంట్ పర్వత్ కుమార్ యాదవ్ కోశాధికారి కొండల్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి భరత్ రెడ్డి తులసి రామ్ నాయక్ కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో జులై 30 (జనంసాక్షి)**

జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్‌లో భూసేకరణ అంశాలకు సంబంధించి రెవెన్యూ,ఇరిగేషన్, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి అప్పాయపల్లి, గోపాల్ పేట మండలం మన్ననూరు, సల్కలాపూర్‌కు సంబంధించిన వాటికి వారం రోజుల్లో పి.డి అవార్డు జారీ చేయాలని భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్‌ను ఆదేశించారు. గణప సముద్రం, మాధవరావు పల్లి, మామిడిమాడ ప్రాంతంలోని భూసేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఇతర సమస్యలు, పునరావాస కేంద్రాలపై త్వరలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఇర్రిగేష ఎస్. ఈ సత్యశీలా రెడ్డి, ఇరిగేషన్ ఈఈలు మధుసూదన్ రావు, కేశవరావు, పంచాయతీ రాజ్ ఈఈ మల్లయ్య, డిఈలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం లాభసాటిగా చేయడానికే రుణమాఫీ

- **కలెక్టరేట్‌లో రెండవ విడత రుణమాఫీ జాబితా విడుదల**
- **సమస్యలు ఉంటే 08455- 456276 నెంబర్‌ను సంప్రదించాలలి**
- **జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



**సంగారెడ్డిప్రతినిధి, జులై 30(జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ-2024 రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరి క్రాంతి విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్యా ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ సైన్సు అండ్ టెక్నాలజీ శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహా , ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుండి రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయం లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన లబ్దిదారులైన రైతులు, జిల్లాలోని వ్యవసాయ శాఖ సహకార శాఖ బ్యాంకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించి, ముఖ్యమంత్రి సందేశాన్ని తిలకించారు. అమీనాపూర్ మండలం, జానకంపేట్ గ్రామానికి చెందిన బిక్షపతి , వట్ పల్లి మండలం, ఖాధీ రాబాద్ గ్రామానికి చెందిన మహిళా రైతు రంగమ్మలు మాట్లాడుతూ ఒకే పంటకాలంలో రూ. రెండు లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. ముఖ్యమంత్రికి కృత్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లబ్దిదారులైన పలువురు రైతులకు రెండవ విడత రుణమాఫీకి సంబంధించిన చెక్కులను లాంఛనంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రైతుల రుణ భారాన్ని తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా కొనసాగేలా తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. జిల్లా లో ఎక్కడైనా క్షేత్రస్థాయిలో రైతులకు రుణమాఫీ విషయంలో ఇబ్బందులు ఉంటే, వాటిని పరిష్కరించేందుకు వీలుగా జిల్లా స్థాయిలో సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, రైతులు నేరుగా 08455- 456276 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు . జిల్లాలోని 25 మండలాల్లో వీడియో కాన్ఫరెన్స్ ఉన్న రైతు వైదికలద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి అంబికాసోనీ , వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇండ్లులేని పేదలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నిర్లక్ష్యం

- **నెల రోజుల్లో 28 మండలాల్లో స్థలాల క్రమబద్ధీకరణ చేయాలి**
- **జిల్లాలో పేదలకు పట్టాలు పంపిణీ చేయాలి**
- **లేదంటే హైకోర్టును ఆశ్రయిస్తాం**
- **బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**



**సంగారెడ్డిప్రతినిధి, జులై 30(జనంసాక్షి)**

నెల రోజుల్లో జీవో 58, 59 ప్రకారం 28 మండలాల్లో స్థలాల క్రమబద్ధీకరణ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శివాజీ పాటిల్ అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ దశాబ్దకాలంగా సంగారెడ్డి జిల్లా ఇండ్లులేని పేదలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కనికరం చూపడం లేదని మండిపడ్డారు. జీవో 58, 59 ప్రకారం స్థలాల క్రమబద్ధీకరణ చేయడంలో బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై సంగారెడ్డి జిల్లా బీజెపి కార్యవర్గం యుద్ధం ప్రకటించిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేదల స్థలాల క్రమబద్ధీకరణపై 28 మండలాల తహశిల్దార్లకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు పంపుతుందని, నెల రోజుల్లో జిల్లాలో పేదలకు పట్టాలు పంపిణీ చేయకుంటే హైకోర్టు మెట్లెక్కుతామన్నామని హెచ్చరించారు. జీవో 58 ప్రకారం 125 చదరపు గజాలలోపు స్థలాల క్రమబద్ధీకరణ ఉచితమని డిసెంబరు 30, 2014న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, జీవో 59 ప్రకారం 250 చదరపు గజాలలోపు స్థలాల క్రమబద్ధీకరణకు 50 శాతం జూన్ 2, 2014 నాటి బేసిక్ విలువ ప్రకారం దరఖాస్తుదారులు రుసుం చెల్లించాలన్నారు. 500 చదరపు గజాల వరకు 75 శాతం జూన్ 2, 2014 నాటి బేసిక్ విలువ ప్రకారం రుసుం చెల్లించాలని, 500 చదరపు గజాల పైన నూరు శాతం జూన్ 2, 2014 నాటి బేసిక్ విలువ ప్రకారం రుసుం చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొందని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పేదలకు స్థలాల క్రమబద్ధీకరణకు జీవో 58, 59 ద్వారా బీఆర్ఎస్ సర్కారు డిసెంబరు 30, 2014న ఉత్తర్వులు జారీచేసిందని, జీవోలో జూన్ 2, 2014 నాటికి దరఖాస్తు చేసుకున్న వారికి ఈ అవకాశం కల్పించిందన్నారు. దీంతో సంగారెడ్డి జిల్లాలోని వేలాది మంది పేదలు సంతోషించారు కాని బీఆర్ఎస్ సర్కారు పేదల పట్ల కనికరం చూపలేదన్నారు. పేదలకు స్థలాల క్రమబద్ధీకరణ చేయకుండానే రెండోసారి అధికారాన్ని చేజిక్కించుకున్న బీఆర్ఎస్ సర్కారు జూన్ 2, 2020 వరకు పొడిగించిందని, అయినా తొమ్మిదిన్నరేండ్లు తెలంగాణను పాలించిన కేసీఆర్ ప్రజల్లో వ్యతిరేకత కారణంగా కేసీఆర్ ఓడిపోయి ఫాం హౌస్ కే పరిమితమయ్యారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్నా పేదలకు స్థలాల క్రమబద్ధీకరణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, సంగారెడ్డి జిల్లాలో పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాల విషయంలో బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం దొందూ దొందే అన్నచందంగా వ్యవహరిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లాలో జీవో 58, 59 ప్రకారం దరఖాస్తు చేసుకుని పదేండ్లుగా స్థలాల క్రమబద్దీకరణ కోసం ఎదురు చూస్తున్న పేదల తరపున సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ పోరాటం ప్రారంభించిందన్నారు. నెల రోజుల్లో జీవో 58, 59 ప్రకారం స్థలాల క్రమబద్ధీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా అధికారులు చర్యలు తీసుకోకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు జిల్లా బిజెపి పూనుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఓబిసి మోచ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప , బిజెపి రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ , జిల్లా రాష్ట్ర పదాధికారులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, వివిధ జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసమే రుణ మాఫీ



**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత నిచ్చి రైతుల మేలు కోసం ప్రత్యేకంగా రుణమాఫీ పథకం తెచ్చిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్లో రైతు రుణమాఫీ 2024 రెండో విడత, నిధులు విడుదల కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర శాసనసబా ప్రాంగణం నుండి గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రెండవ విడత ఋణ మాఫీ నిధుల విడుదల ప్రకటన ప్రత్యక్ష ప్రసరాన్ని విక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ రైతులను ఉద్దేశించి రైతు రుణమాఫీ పథకాన్ని గురించి మాట్లాడడం జరిగింది.మొదటి విడతగా 28,684 రైతులకు గాను రూ .165.45 కోట్లు, రెండవ విడతగా 18496 రైతులకు గాను రూ .181.83 కోట్లు ప్రభుత్వం నుండి రైతులకు వచ్చాయని తెలియజేశారు. అదేవిధంగా బ్యాంక్ ,వ్యవసాయ శాఖ సిబ్బంది రుణమాఫీ డబ్బులు రైతులకు అందేలా చూడాలని సూచనలు చేశారు. ప్రతి రైతు రుణమాఫీ డబ్బులను పంట పెట్టుబడికి వినియోగించాలని సూచించారు .రూ.1.50 లక్షల వరకు అర్హులైన రైతులకు కలెక్టర్ చెక్కులు అందజేశారు. రైతులకు, అందరికి ధన్యవాదములు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి, ఎల్‌డిఎం (బ్యాంక్) నారాయణపేట రైతులను ఉద్దేశించి రుణమాఫీ పై తొందర పడకుండా ఏవైనా సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకు వచ్చినట్లయితే క్షేత్ర సిబ్బంది ద్వారా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ గంధం అనసూయ, వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, బ్యాంక్ మేనేజర్లు, మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం

- **జాగిలాలతో ముమ్మరంగా వాహనాల తనిఖీ**
- **సదాశివపేట పట్టణ సిఐ మహేష్ గౌడ్**

**సంగారెడ్డి జులై 30(జనం సాక్షి)**

ప్రభుత్వా నిషేధిత గంజాయి, గుట్కా అక్రమంగా రవాణా చేసిన వారిపై ఉక్కు పాదం మోపుతామని సదాశివపేట పట్టణ సిఐ మహేష్ గౌడ్ హేచ్చరించారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు సదాశివపేట మండల్ ఆరూరు గ్రామ శివారు 65వ జాతీయ రహదారిపై మంగళవారం పట్టణ సీఐ మహేష్ గౌడ్ నేతృత్వంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో వాహనాలను తనిఖీ నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గంజాయి, గుట్కా అక్రమ రవాణా చేసే వారిపైచర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాదు నుండి జహీరాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని, నేరాలను అదుపు చేసే దిశగా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.

# రక్తదానం మహాదానం

**జిల్లా ఎస్పీ యోగేష్**




**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

రక్తదానం మహాదానం అని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్‌లో మంగళవారం ఉదయం నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతు రక్తదానం మహాదానం అని తలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషెంట్లు, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని అలాంటి వారికి రక్త దానం చేయడం అనేది ఒక గొప్ప సామాజిక సేవా కార్యక్రమం అని తెలిపారు. నారాయణపేట జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా రక్తదానం చేయడం, పేద విద్యార్థులకు అందిస్తున్న సేవలు, పేదలకు నిత్యవసర సరుకులు అందజేయడం వంటి సేవలు ఎంతో అభినందనీయమని యువశక్తి ఫౌండేషన్ టీమ్ ని ఎస్పీ అభినందించారు.యువత సేవా మార్గంలో నడవాలని ఇతరులకు సహాయం చేయాలని సేవాగుణం కలిగి ఉండాలని యువ శక్తి ఫౌండేషన్ స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎన్ లింగయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, జిల్లా ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, డైరెక్టర్ గణేష్, మనోజ్, శివ, నవీన్, యువకులు తది తరులు పాల్గొన్నారు.

## స్పెషల్ అధికారులు పాలనలో గ్రామాలన్నీ అస్తవ్యస్తం

**గ్రామ పంచాయతీలను పట్టించుకోని స్పెషల్ అధికారులు**



**కొల్చారం జూలై 30 (జనం సాక్షి)**

కొల్చారం మండల కేంద్రాలలోని స్పెషల్ అధికారులు ఒక్కసారి కూడ గ్రామాల వైపు చూడడం లేదు. గ్రామాలలో వరుసగా కురుస్తున్న వర్షం వల్ల గ్రామాలన్నీ అతలాకుతలంగా మారాయి. ఎక్కడ చూసినా మురికి కాలువల రోడ్డుపైనే గుంతలు మురికి నీరు ఎక్కడపడితే అక్కడే చేరుతుంది. సరైన సమయంలో ఫాగింగ్ వేయకపోవ దీంతో మంచినీటి ట్యాంకులలో చెత్తాచెదారంతో పురుగులతో ట్యాంక్ నుండి మంచినీరు వస్తున్నాయి. స్పెషల్ అధికారులు పాలనలో గ్రామాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంలాగా మారాయి. అధికారులు ఒక్కసారి కూడా గ్రామాలలో పర్యటించిన దాఖలు లేవు. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల కొన్ని కొన్ని గ్రామాలలో పిచ్చి మొక్కలు మొలిసి దోమలతో ప్రజలు అనారోగ్యల పాలవుతున్నారు. స్పెషల్ అధి కారుల పాలన అంటే ఇదేనా ప్రజల ఆరోగ్యాలపై దృష్టి పెట్టుకొని ఇప్పటికైనా గ్రామాల్లోని పర్యటించి ప్రజలు ఆనారోగ్యం పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.



## చిట్యాల పాఠశాలను పరిశీలించిన ట్రైని కలెక్టర్

**ఉపాధి హామీ, కర్ని పీహెచ్‌సీ తనిఖీ**



**మఖ్తల్ జూలై 30 (జనంసాక్షి)**

మక్తల్ మండలంలోని చిట్యాల ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ట్రైనీ కలెక్టర్ గరిమా నరులా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. తరగతి గదులను పరిశీలించారు. పిల్లలతో తెలుగు, ఇంగ్లీష్ విషయాల పుస్తకాలను చదివించారు. సమస్యలపై ఆరా తీశారు. ఆ తర్వాత మండల వ్యాప్తంగా ఉపాధి హామీ, వన మహోత్సవ పనుల గురించి తెలుసుకున్నారు. చిట్యాల గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. కర్ని పీహెచ్‌సీలో తనిఖీలు చేశారు. వైద్యులు, సిబ్బందిని అడిగి ప్రజలకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవింద్ రావు, ఎంపీవో రహమతుద్దీన్, ఏపీవో శ్రీనివాసులు, చిట్యాల పాఠశాల హెచ్‌ఎం సవిత, సిబ్బంది విదుర్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి వైద్యులు వంశీకృష్ణ**

**వీపనగండ్ల, జులై 30 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి వైద్యులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నెలవారి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో రోడ్లపైన మరియు ఇంటి పరిసరాలలో నీళ్లు నిలువ ఉండడం వలన దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామంలో తప్పకుండా అన్ని ఉప కేంద్రాల వారిగా సిబ్బంది లక్ష్యాలు పూర్తి చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలో అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజశేఖర్, సూపర్వైజర్స్ డీఈఓ ఆరోగ్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి

**కలెక్టర్‌ను కోరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి, జూలై 30 (జనంసాక్షి):**

వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో గతంలో మంజూరై పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కలెక్టర్ ఆదర్శ్ సురభిని కోరారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన కలెక్టర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నియోజక వర్గంలోని అన్ని మండలాలకు సాగునీరు అందించడానికి తాను రూపొందించి ప్రభుత్వం నుంచి నిధులను మంజూరీ చేయించిన పనుల డిజైన్లు మార్చవద్దని కోరారు. వివిధ మండలాలతో జిల్లా కేంద్రములో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు నిధులు ఉండి ఆగిపోయాయని, ఇట్టి పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రైతుల విస్తృత ప్రయోజనాల కోసం చేపట్టిన సాగునీటి సంబంధించి పెండింగ్ పనులు ఎటువంటి మార్పులు లేకుండా యధావిధిగా చేపట్టాలని కోరారు.గణపూర్ మరియు బుద్దారం చెరువులను ప్రత్యేక జిఓ ద్వారా 3500 నుండి 5000 ఎకరాల ఆయకట్టుకు ఉపయోగపడే విధంగా ప్రతిపాదనలు చేసి పనులు చేపట్టినా ,ప్రస్తుత ప్రభుత్వంలో కొన్ని మార్పులు చేస్తూ పనులు కొనసాగిస్తున్నారని, దాన్ని వల్ల వేలాది రైతులు నష్టపోయే అవకాశం ఉంటుందని, కాబట్టి గత ప్రతిపాదనల ప్రకారమే నిర్మాణం చేయాలని కోరారు. మామిడిమాడ రిజర్వాయర్ పూర్తి చేయాలని, కర్నే తాండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రతిపాదించిన విధంగా వేగవంతం చేయాలని కాంట్రాక్టు ఏజెన్సీకి ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. రూ. 50 కోట్లతో చేపట్టే రామన్న గుట్ట రిజర్వాయర్ (డీ8 ఎంజే4) కాశీమ్ నగర్, రేమొద్దుల,అంజనగిరి పరిధిలో పనులకు టెండర్ పిలవాలని విజ్ఞప్తి చేశారు. బుద్రవాగు చెక్ డ్యాం నందు భూములు కోల్పోయిన వారికి ప్రత్యామ్నా యంగా భూములు కేటాయించాలని, నాగవరం, రాజానగరం పరిధిలో ఉన్న భూములపై దేవాదా య శాఖ నిషేధిత జిఓ ఎత్తివేయాలని కోరారు. సవాయిగుడెం, నాచనహళ్లి మధ్యలో ఉన్న జమ్ముల తాండ అసంపూర్తి రోడ్డు పనులు పూర్తి చేయాలని, కెఎల్ఐ కెనాల్స్ ద్వారా నీళ్ళు వెంటనే విడుదల చేయించే విధంగా కృషి చేయాలని కోరారు. ఇంజనీరింగ్ కాలేజీ కోసం మొదటి విడతలో రూ.5కోట్లు ,రెండో విడతలో రూ.32 కోట్లు మంజూరి వున్నాయని, వెంటనే పనులను ప్రారంభించాలని కోరారు. జిల్లా కేంద్రంలో పెండింగ్‌లో ఉంచిన బైపాసు రోడ్ పనులు ప్రారంభించాలని,ఒక కోటి 50 లక్షలు మంజూరై, నిధులు ఉన్న అగ్రికల్చర్ కాలేజీ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వనపర్తి పెబ్బేరు 9 కి.మీ రోడ్ ,పాలిటెక్నిక్, నూతన హాస్టల్స్, ప్యాలెస్ ఆధునీకరణ పనులు వెంటనే ప్రారంభించాలని, చిట్యాల, పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎస్.టి సబ్ ప్లాన్ రోడ్స్ పూర్తి చేయాలని, అసంపూర్తిగా ఉన్న రోడ్ విస్తరణ పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు చేపట్టాలని, వివిధ పనుల కొరకు రూ. 20 కోట్ల ఎస్డీఎఫ్ నిధులు మంజూరీ కాగా వాటిలోరూ.5 కోట్లు మాత్రమే ఖర్చు జరిగిందని, మిగతా పనులు ప్రారంభించాలని, పెబ్బేరు స్టేడియం పనులు ప్రారంభించాలని,టౌన్ హాల్ మిగతా పనులు పూర్తిచేసి ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, గ్రంధాలయ మాజీ చైర్మన్ బి.లక్ష్మయ్య, మాజీ జెడ్పీటీసీలు సామ్యానాయక్, రఘుపత్తిరెడ్డి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రేస్వామి,మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, జగన్నాథం నాయుడు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మాజీ ఎంపిపి సేనాపతి, తిరుపతయ్య, పృథ్వి రాజ్, రైతు సమితి నాయకులు గౌడ నాయక్, నరసింహ, చంద్రశేఖర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, రాళ్ళ కృష్ణయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సయ్యద్ జమేల్, సూర్యవంశపు గిరి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాలకు ప్రోత్సహం అందించాలి

**ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

గడిచిన పదేళ్లలో క్రీడల నిర్వహణ లేక క్రీడాకారులు నిర్లక్ష్యనికి గురైయ్యాయని,కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు ప్రోత్సహం అందించి ప్రతిభగల క్రీడాకారులను వెలికి తీయాలని నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి మంగళవారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించక పోవడం చాలా బాధాకరమన్నారు. క్రీడలపై గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారుల సంఖ్య తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నారాయణ పేట జిల్లాలో రెజ్లింగ్ క్రీడాలో అమ్మాయిలు రానిస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. వారికి ప్రోత్సహం అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రీడాలకు బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించడం సంతోషకరమని అదేవిధంగా క్రీడాకారులకు కూడా ఆర్థిక సహాయం అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో ఉన్న స్పోర్ట్స్ అథారిటీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు.

# దు:ఖసాగరంలో పుత్రవ్యాత్సాల్యం



శ్యామాశాస్త్రి కీర్తనలు... హాలులో నటరాజ విగ్రహం ముందు కూర్చుని తంబుర మీటుతూ 'కట్టెదుట వైకుంఠము కాణాచైన కొండ' అంటూ అన్నమయ్య కీర్తనతో మొదలుపెట్టి, రామదాసు, పురందరదాసు కీర్తనలు... పెరట్లో పూలమొక్కల మధ్య విహరిస్తూ శ్రీరంగం గోపాలరత్నం పాడిన 'అమ్మదొంగా! నిన్ను చూడకుంటే నాకు బెంగ' వంటిలలితగీతాలు పాడుతూ... సంగీతామృత జలపాతంలో నిలువెల్లా తడిసిముద్దయిపోతూ ఉక్కిరిబిక్కిరై పోతున్న ప్రదీప్‌కి వూపిరి పీల్చడమే కష్టమైపోతోంది. హృదయంలో ఏవేవో ప్రకంపనలు... అమ్మ పాడుతున్న ఆ పాటలన్నీ తనకీ వచ్చు... అమ్మేగా నేర్పిందీ..? పసితనంలో ఒళ్ళో కూర్చోబెట్టుకుని మాతృమూర్తిలా... ఎదిగిన తరవాత ఒక గురువులా ఎన్ని పాటలు నేర్పిందీ? ఏవీ ఆ పాటలూ... ఏవీ ఆ మధురానుభూతులూ..? సీడీ పూర్తయ్యేసరికి మనసులో తీవ్రమైన సంఘర్షణ... స్నానం చేసినట్టు స్వేదంతో శరీరమంతా తడిసిపోయింది. వణుకుతున్న చేతులతో 'నాన్న' అన్న లేబిల్ అంటించి ఉన్న రెండో సీడీని ప్లేయర్‌లోపెట్టి ఆన్ చేశాడు. మల్లెపూవులాంటి పంచె, లాల్చీ ధరించిన సీతారామయ్య చిరునవ్వులు చిందిస్తూ కుర్చీలో కూర్చుని ఉన్నాడు.

"దీపూ... బాగున్నావురా బాబూ? 'నాన్న ఏం చెబుతారులే- ధర్మపన్నాలూ నీతిబోధలూ చేసి ఉంటారు' అనుకుంటున్నావు కదూ. అవన్నీ చెప్పడానికి నేనెవరినిరా? ఎవరి వ్యక్తిగత జీవితాలు వారిష్టం. అవతలివారు కోరుకున్నట్లు తానుండలేని మనిషి, ఎదుటివారు మాత్రం తాను కోరుకున్నట్లు ఉండాలనుకోవడం అజ్ఞానం కాక మరేమిటి? అయినా ఇంత వయసు వచ్చిన నీకు మరొకరి సందేశాలూ హితబోధలూ అవసరమా? మరి నీకు ఏం చెప్పాలి? ఆ... లోకంలో సంపదనంతా గుమ్మరించినా కాలచక్రంలో ఒక్క క్షణాన్ని కూడా వెనక్కి తిప్పలేరన్న సంగతి నీకు తెలియంది కాదు. అవునా? అందుకే నిరుపయోగమైన సందేశాలకంటే మధురమైన నీ బాల్యస్మృతులు ఒక్కసారి నీకు జ్ఞప్తికి తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. మాతో కలిసి పంచుకున్న ఆ అనుభూతులు నీ కళ్ళముందే కదలాడుతుంటే నీ స్మృతిపథంలో మేం కనీసం ఆ కొన్ని క్షణాలైనా తిరిగి సజీవులౌతామేమో నన్న చిన్న ఆశ. దీపూ... నీకు గుర్తుందా..?" అంటూ సీతారామయ్య ప్రదీప్ చిన్ననాటి సంగతులు ఒక్కొక్కటీ చెప్పనారంభించాడు...

పదినెలల వయసులో అతి కష్టంమీద లేచినిలబడి అడుగులు వేయడం... తండ్రి 'ఒకటి, రెండు, మూడు' అంటూ లెక్కపెట్టడం... నాలుగు అడుగులువేసి పడిపోతే తల్లి కంగారుగా ఎత్తుకోబోతూ ఉంటే, తండ్రి వారించడం... అల్మారాలో ఉంచిన అటుకుల డబ్బాకోసం తల్లి చూడకుండా కుర్చీని కష్టంమీద లాక్కొచ్చి డబ్బా అందుకోబోతే, మూతలేని డబ్బా జారి అటుకులు మొత్తం నెత్తిమీదగా తలంబ్రాల్లా పడటం... తండ్రి మెడచుట్టూ చేతులువేసి ఉప్పుమూటలా వూగుతూ- వేమన, సుమతీ శతకాలలోని పద్యాలు నేర్చుకోవడం... ఇంటిపని చేసుకుంటూ తల్లి పాడుతూ ఉంటే, వచ్చీరాని మాటలతో వంతపాడాలని ప్రయత్నించడం... రెండోక్లాస్ చదువుతున్నప్పుడు రోడ్డుమీద దొరికిన రోల్డ్‌గోల్డ్ గుళ్ళగొలుసులో ఒక పూస పట్టుకొచ్చి 'అమ్మా! నీకోసం బంగారం పట్టుకొచ్చా' అంటే, తల్లిదండ్రులు పగలబడి నవ్వడం... అదిచూసి బుంగమూతి పెట్టుకుని 'పో అమ్మా, నీకోసం ఎంతో కష్టపడి తెస్తేనూ...' అంటున్న ప్రదీప్ అమాయకత్వానికి తల్లి అక్కున చేర్చుకుని ముద్దాడటం... తండ్రి ఒళ్ళో కూర్చోబెట్టుకుని 'ల, ళ, ర, ఱ, శ, ష, స' అక్షరాలు స్పష్టంగా పలికే విధానం నేర్పించడం... నాలుగో తరగతి చదువుతున్నప్పుడు ఆటల్లో చెయ్యి విరక్కొట్టుకుంటే, 'అసలే డబ్బుకి ఇబ్బందిగా ఉందనుకుంటే, మళ్ళీ ఇప్పుడు వెయ్యి రూపాయలు ఖర్చుబీ నాన్న ఎక్కడ్నుంచి తెస్తారు?' అని తల్లి మందలిస్తే, ప్రదీప్ చిన్నబుచ్చుకున్న మొహంతో తండ్రి దగ్గరకొచ్చి 'నాన్నా, అమృతాంజనం రాసుకుని కాపడం పెట్టుకుంటా, అదే తగ్గిపోతుంది. డాక్టరు దగ్గరికి వద్దు' అని అంటే- తండ్రి కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగి ప్రదీప్‌ని దగ్గరకు తీసుకోవడం... రేపు సెవెన్త్‌క్లాస్ పబ్లిక్ పరీక్షలనగా, వీధిలో పిల్లలు ఆడుకుంటున్న క్రికెట్ ఆటని ప్రదీప్ చూస్తుండగా, క్రికెట్‌బంతి వచ్చి ప్రదీప్ మోకాలిచిప్పకు బలంగా తగిలి, మోకాలు బత్తాయిపండు సైజులో వాచిపోతే, పరీక్షకి వెళ్ళలేనేమోనని ప్రదీప్ ఏడుస్తుంటే, తండ్రి రిక్షాలో స్కూల్‌కి తీసుకెళ్ళి, అక్కడినుండి పరీక్ష రాసేగదికి రెండు చేతులతో ఎత్తుకెళ్ళి పరీక్ష రాయించడం...

ఇలా ఒకటేమిటి, సీతారామయ్య ప్రదీప్ చిన్ననాటి సంఘటనలు ఒక్కొక్కటీ వివరించి చెబుతూ ఉంటే, ఒక్కొక్క సంఘటనా, ఒక్కొక్క మిస్సైల్‌లా ప్రదీప్ గుండెల్లోకి దూసుకుపోతున్నాయి. సీడీ పూర్తయ్యేసరికి ప్రదీప్ ఒక కంటినుండి నయాగరా, మరో కంటినుండి శివసముద్రం జలపాతాలు. కంట్రోలు చేసుకోవడం అతని శక్తికి మించిన పనే అయింది. ఏమిటా కన్నీళ్ళకి అర్థం? వేదనాభరితమైన హృదయం కార్చిన కన్నీరా? సీడీ మొత్తంలో తండ్రి ఎక్కడా కూడా ప్రదీప్‌ని మందలించలేదు... విమర్శించలేదు... హితబోధలు చేయలేదు. మరి ఎందుకీ కన్నీరు? అవి... ఆనందబాష్పాలా? కాదు... యాంత్రికజీవనం, కృత్రిమత్వంతో హృదయంలో నిర్మించిన ఆనకట్ట, మానవ అనుబంధాలనే వరదతాకిడికి బద్దలై, అనురాగం, అభిమానం, ఆత్మీయతా ఆప్యాయతా వంటి కెరటాలు ఉవ్వెత్తున ఎగసి గుక్కతిప్పుకోనివ్వకుండా, వూపిరందకుండా చేస్తున్నప్పుడు కలిగే భావన అది. అక్షరాలకు అందని అనుభూతి అది. అలా ఎంతసేపు వెక్కివెక్కి ఏడ్చాడో ప్రదీప్... చాలాసేపైన తరవాత, కొద్దిగా తేరుకుని, మనసు కంట్రోల్ చేసుకోవడానికి 'గజల్ శ్రీనివాస్' పాటల క్యాసెట్ టేప్‌రికార్డర్‌లో పెట్టి స్విచ్ ఆన్ చేశాడు.

"ఉందో లేదో స్వర్గం నా పుణ్యం నాకిచ్చేయ్
నా సర్వస్వం నీకిస్తా నా బాల్యం నాకిచ్చేయ్..."

టేప్‌లో గజల్ శ్రీనివాస్ గొంతు మధురంగా విన్పిస్తోంది. 'ఎంత కోఇన్సిడెన్స్... నాన్న చెప్పిన బాల్యం సారాంశం ఒక్క పాటలో కళ్ళ ముందుంచాడు... పాదాభివందనం శ్రీనివాస్' అనుకుంటున్న ప్రదీప్ మెదడులో తటిల్లంటూ మెరిసింది ఒక పెద్దమెరుపు. తనని ఇంత కాలం పీడిస్తున్న అసంతృప్తికి మూలమేమిటో తెలిసింది. మానవ సంబంధాల లేమితో తను బాధపడుతున్నాడు... యస్... కమ్యూనికేషన్ గ్యాప్... ఉదయం లేచిన దగ్గర నుంచి ఏదో ఉపద్రవం ముంచుకొస్తున్నట్టూ ఎవరో భయంకరమైన వేటకత్తి తీసుకుని చంపడానికి వస్తున్నట్టూ ఉరుకులు పరుగులు... కేర్‌టేకర్‌కి పిల్లల్ని అప్పగించి తనో దిక్కుకూ తన భార్యో దిక్కుకూ మారథాన్ రన్నింగ్. అలసిన శరీరాలతో ఏ రాత్రికో ఇల్లు చేరటం, ఏదో తిన్నామన్న పేరుకి అన్నం మెతుకులు కతికి, ఎప్పుడు పక్కమీదకు చేరి విశ్రాంతి తీసుకుందామా అన్న ఆరాటం... మొక్కుబడి పలకరింపులు... అతికించుకున్న ప్లాస్టిక్ చిరునవ్వులు... తమ ధనవ్యామోహాన్ని కప్పిపుచ్చుకుంటూ 'ఇదంతా సంతానం ఉజ్వల భవిష్యత్ కోసమే'నంటూ ఆత్మవంచన స్టేట్‌మెంట్స్... వీకెండ్‌కి అందరూ కలసి ఎక్కడికన్నా వెళ్తే, ఈ ఆరురోజులు కలిసిలేమన్న బాకీ తీరిపోయినట్లు కృత్రిమ ఆత్మసంతృప్తి... తల్లిదండ్రులకూ పిల్లలకూ మధ్యగానీ భార్యాభర్తల మధ్యగానీ కరువైపోయిన ఆప్యాయతా ఆత్మీయతా. తన అసంతృప్తికి కారణం తెలిసిన తరవాత ప్రదీప్‌కి ఇప్పుడు ప్రశాంతంగా ఉంది. 'ఏ తల్లీతండ్రీ ఇస్తారు తమ సంతానానికి ఇంతటి అపురూపమైన కానుక... పరుషంగా ఒక్కమాట కూడా అనకుండా తాను జీవితంలో కోల్పోతున్నదేమిటో తన తండ్రి ఎంత తెలివిగా చెప్పాడు' అనుకున్నాడు. సమస్యేమిటో తెలిశాక పరిష్కారం కనుక్కోవడం పెద్ద కష్టమేమీకాలేదు.

అప్పటికే తెల్లవారిపోయింది. భార్య లేచిన తరవాత "నేనివ్వాళ ఆఫీసుకి సెలవు పెట్టేస్తున్నాను. నువ్వూ సెలవు పెట్టేయ్" అన్నాడు.

"ఎందుకూ?" ఆశ్చర్యంగా అడిగింది మంజుల. "చెబుతాగా" అన్నాడేగానీ వివరాలు చెప్పలేదు. స్నానం, టిఫిన్ కానిచ్చి, కొలీగ్‌కి తన సెలవు గురించి చెప్పి, తండ్రిచ్చిన సీడీలూ ఉత్తరం భార్య చేతిలోపెట్టి తాను మంచమెక్కాడు ప్రదీప్. పడుకున్న వెంటనే పట్టేసింది నిద్ర. చాలాకాలం తర్వాత ప్రశాంతంగా నిద్రపోయాడు. తిరిగి మధ్యాహ్నం ఒంటిగంటకు లేచాడు. భార్యవంక చూశాడు. మంజుల మొహం బాగా ఏడ్చినట్లు ఉబ్బి కళ్ళు ఎర్రబారి ఉన్నాయి.

"మనం... మనం... ఇండియా వెళ్ళిపోదామండీ!" భోజనం చేస్తున్న ప్రదీప్ మీద చెయ్యివేసి అంది మంజుల. తన నిర్ణయాన్ని చెప్పేముందు భార్యని మానసికంగా సిద్ధంచేయాలన్న తలంపుతో, సీడీలు చూడమని చెప్పిన ప్రదీప్, తన నిర్ణయమే భార్య నోటివెంట వెలువడేసరికి ఆశ్చర్యంతో తలమునకలవుతూ తలాడించాడు. సీడీలోని పాత్రలూ సంఘటనలూ వేరుకావచ్చు... కానీ అనుభూతి ఒక్కటేగా!

"ఇండియా వెళ్ళిన తరవాత నేను నా పిల్లలకి తల్లిగా, నా భర్తకు భార్యగా ఉండదలచుకున్నాను. ఏటియం మిషన్‌లా కాదు. అందుకే ఉద్యోగం చేయదలచుకోలేదు" అంది మంజుల భర్తని ఇంకా ఆశ్చర్యపరుస్తూ. ఫారిన్‌లో జాబ్ చేస్తున్న ప్రదీప్‌కి ఇండియాలో జాబ్ రావడం కష్టంకాలేదు. జీతం అక్కడకంటే తక్కువే అయినా భార్యాభర్తలకది బాధ అనిపించలేదు.


ఇండియా వచ్చాక హైదరాబాద్‌లోనే ఆఫీసుకి దగ్గర్లో ఫ్లాట్ తీసుకోవాలనిపించినా, మళ్ళీ వద్దులే అనుకుని, దూరమైనా తల్లిదండ్రుల అభిరుచులకు అనుగుణంగా తమ స్వంత ఇంటినే రీమోడల్ చేయించాడు. ఆరోజు ఆఫీసులో వర్క్ త్వరగా పూర్తికావడంతో ప్రదీప్ ఇంటికి త్వరగా వచ్చేశాడు. అప్పుడు సాయంత్రం అయిదున్నర అవుతోంది. అరుగుమీద వాలుకుర్చీలో పడుకున్న సీతారామయ్య పొట్టమీద కూర్చున్న రమ్య, తాతయ్య చెబుతున్న 'అల్పుడెపుడు పలుకు ఆడంబరముగాను, సజ్జనుండు పలుకు చల్లగాను' పద్యాన్ని వల్లెవేస్తోంది. ఆ దృశ్యాన్ని తన్మయత్వంతో చూస్తున్న కొడుకుని చూసి చిన్నగా నవ్వుకున్నాడు సీతారామయ్య.తన గదిలోకి వెళ్ళి డ్రెస్ మార్చుకుని హాల్‌లోకి వచ్చాడు ప్రదీప్. వంటగదిలో మంజుల ఉల్లిపాయ పకోడి చేస్తున్నట్లుంది. ఘుమఘుమల వాసన ముక్కుని అదరగొట్టేస్తుంది. హాలులో స్తంభానికి చేరగిలబడి వైదేహి కూర్చొనుంది. ఆమె ఒడిలోతలపెట్టుకుని సిద్ధార్థ పడుకుని నాన్నమ్మ పాడుతున్న రామదాసుకీర్తన చెవులప్పగించి వింటున్నాడు.

"ఇరవుగ నిసుకలోన బొరలిన యుడుతభక్తికి కరుణించి బ్రోచితివని నెరనమ్మితి నిన్నే తండ్రి పలుకే బంగారమాయెరా"

'ఇన్ని సంవత్సరాలు గడిచినా అమ్మ గొంతులో శ్రావ్యత అలానే ఉంది' అనుకుంటూ మెల్లిగావచ్చి తల్లి ఒడిలో రెండోవైపు తలపెట్టి పడుకున్నాడు. పాలసంద్రమైపోయింది మనసు. ఎంత హాయి అమ్మ ఒడి... ఈ సంతృప్తిముందు తాను అమెరికాలో తొలిసారిగా ఆరంకెల జీతం అందుకున్నప్పటి తృప్తి మేరుపర్వతం ముందు ఇసుక రేణువులా అన్పించింది. ఆ ఆనందంలో అప్రయత్నంగా తల్లి గొంతుతో శృతి కలిపాడు.

"ఎంతో వేడిన నీకు సుంతైన దయరాదు
పంతంబుసేయ నేనెంతటి వాడను తండ్రీ..పలుకే బంగారమాయెరా!"

భర్తకి ప్లేట్‌లో పకోడీలు పట్టుకొచ్చిన మంజుల అక్కడి దృశ్యం చూసి అలాగే నిలబడిపోయింది.



# అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరు

- ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- పోలీస్ స్టేషన్‌లో నిరసన : సిఐటియు




**మల్కాజిగిరి, జూలై 30 (జనంసాక్షి) :** ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరని సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్,నాయకులు బంగారు నర్సింగరావు పేర్కొన్నారు.ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. పోలీస్‌ల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ ఆవరణలో 120 మందికి పైగా ఆశ వర్కర్లు నిరసన తెలిపారు.చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉదయం 4 గంటల నుండి ఆశ వర్కర్ల ముందస్తు అక్రమ అరెస్టులకు పూనుకుందన్నారు. ప్రభుత్వ నిర్బంధ కాండ, అక్రమ అరెస్టులతో ఆందోళన, పోరాటాలను ఆపలేరు అన్నారు. ఆశా వర్కర్స్ పై ప్రభుత్వం నిర్బంధం ప్రకటిస్తే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆశలకు అనేక వాగ్దానాలు ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆశలను విస్మరించడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశ వర్కర్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనం 18000 ఇవ్వాలని, ఆశలను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించి, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి అధికారుల వేధింపులు ఆపి, పారితోషకాలు లేని పనులను ఆశా వర్కర్స్ తో చేయించకూడదని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆశలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందనీ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే భవిష్యత్తులో మున్సిపల్, పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించేందుకు సిద్ధమవు తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు హేమలత తో పాటు 120 మందికి పైగా ఆశ వర్కర్స్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# 'చదివే ఆయుధం' దాన్ని మించింది ఏదిలేదు

- సమాజం మార్పు చదువుతోనే సాధ్యం
- చెడు వదిలేస్తే ఉన్నత శిఖరం సాధ్యం
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, జూలై 30 (జనం సాక్షి) :** చదువుకు మించిన ఆయుధం ఏది లేదని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం నవాబ్ పేట్ మండల కేంద్రము లోని ఒక ఫంక్షన్ హాల్‌లో అక్షర చేయుత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను సత్కరించేందుకు ప్రతిభ పురస్కార్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధను పెంచుకొని ఉన్నతమైన స్థానానికి ఎదగాలన్నారు. తుపాకీ గుండు కంటే చదువు మించింది లేదని గుర్తించి విద్యార్థులు ఆ దిశగా ముందుకు సాగాలని కలెక్టర్ అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే చదువు ద్వారానే సాధ్యమవుతుందన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటను కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. చదువు లేకపోవడం వల్ల సమాజంలో కొందరు తప్పు దారిలో వెళ్తారని అన్నారు. ప్రపంచంలోని మంచి చెడులను తెలుసుకొని సన్మార్గంలో నడవడానికి చదువు ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు. ఆడపిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా గ్రామస్థాయి నుండి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.అక్షర చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించినట్లయితే ఎన్నో విజయాలు సాధిస్తారన్నారు. గ్రామీణ విద్యార్థులను విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా వీలుగా బడ్జెట్ లో ప్రభుత్వం అధిక నిధులు కేటాయించిందని అన్నారు. విద్య , వైద్యం సౌకర్యాల నిమిత్తంతో పాటు ఉద్యోగాల కల్పన లక్ష్యంపై ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 18 మంది బాల, బాలికలకు ప్రతిభా పురస్కారాలతో పాటు నగదు బహుమతిని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

# చైన్‌మేన్‌లను బదిలీ చేయరా?

- సంవత్సరాల తరబడి పాతుకు పోయారు
- సర్కిల్ -18 లో చైన్‌మేన్‌లదే హవా
- ఈసారైనా జోనల్ కమిషనర్ బదిలీ చేసేనా!?

**ఖైరతాబాద్, జూలై 30 (జనం సాక్షి) :** జిహెచ్ఎంసి (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్)లో కొంతమంది అవినీతి అధికారులను అడ్డుకట్ట వేయడానికి బదిలీల ప్రక్రియ మొదలు పెట్టింది. గ్రేటర్ హైదరాబాదులోని అన్ని సర్కిళ్లలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగంలో గత కొన్ని సంవత్సరాలుగా డిప్యూటేషన్‌పై వచ్చి తిష్ట వేసిన అధికారులను వారి సొంత సంస్థలకు బదిలీ చేసింది. ఈ క్రమంలో ఆయా సర్కిలలో ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారులపై కమిషనర్ ఆమ్రపాలి బదిలీ చేశారు. ముఖ్యంగా సర్కిల్ -18 టౌన్ ప్లానింగ్‌లో ఏసిపిని సెక్షన్ అధికారులను బదిలీ చేసిన చైన్‌మేన్‌లను బదిలీ చేయలేదు. కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ తిష్ట వేసిన చైన్ మేన్ లను నిబంధనలకు విరుద్ధంగా ఇంకా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారము మూడు సంవత్సరాల పాటు పనిచేస్తున్న చైన్ మేన్‌లను జోనల్ పరిధిలో గాని ఇతర మున్సిపాలిటీలోకి బదిలీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు చైన్ మేన్‌లను బదిలీ చేయకపోవడంతో వాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్నారు. సర్కిల్ -18లో ఓ చైన్‌మేన్ గత8 సంవత్సరాలకు పైగా ఇక్కడే విధులు నిర్వహిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇతర సర్కిలలో బదిలీ జరిగిన సర్కిల్ -18 లో పనిచేస్తున్న చైన్ మేన్‌లపై ఎందుకు వెయిట్ వేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. వీఐపీలు అత్యధికంగా నివసించే ఈ ప్రాంతంలో చైన్ మేన్ లను కొత్తవారిని ఎందుకు నియమించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. జిహెచ్ఎంసికి ట్యాక్స్ తర్వాత అత్యధికంగా రుసుము వస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి సర్కిల్ -18 లో చైన్ మేన్ లను బదిలీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.






## తాండూరు నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు జూలై 30(జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ సాధించిన విజయాల గూర్చి ప్రస్తావించారు.ముఖ్యంగా గత ఏడాదితో పోలిస్తే రబీ సీజన్లో ఈ సంవత్సరం రబీ సీజన్లో ఎక్కువ మొత్తంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడటం జరిగిందని ప్రస్తావించారు.గతంలో మాదిరిగా కాకుండా డబ్బులను రెండు మూడు రోజుల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా పౌరసరఫరాల శాఖ రుణం, వడ్డీ భారాన్ని తగ్గించుకోవ డానికి కేంద్ర ప్రభుత్వం మరియుఎఫ్ సి ఐతో చర్చలు జరిపి కొత్త వ్యూహాలను అవలంబించడానికి సిద్ధంగా ఉందని, అలాగే మొత్తం 7633.70 కోట్ల రూపాయలు ఎంతో కాలంగా కేంద్ర ప్రభుత్వం మరియు ఎఫ్.సి.ఐ వద్ద పెండింగ్ లో ఉన్న బకాయాలలో 3561.64 కోట్ల రూపాయలు విడుదల చేయించడం జరిగిందని. దానికి గాను 315.86 కోట్లు రుణభారం తగ్గిందని ప్రస్తావించారు. ఆర్థిక అసమానతల వల్ల తలసరి ఆదాయం పై ప్రస్తావిస్తూ.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మరియు 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో దక్షిణ తెలంగాణ ప్రాంతంలో అన్యాయానికి గురైన ప్రాంతం వికారాబాద్ జిల్లాగా ప్రస్తావించడం జరిగింది.తాండూర్ ప్రాజెక్టులపై మరోసారి పట్టువదలని విక్రమార్కుడిలా అసెంబ్లీ లో పలు అంశాలను ప్రస్తావిస్తూ.. నియోజకవర్గంలో ప్రధాన సాగు నీటిపారుదల ప్రాజెక్టులు అయిన కోట్ పల్లి, జుంటుపల్లి, శివసాగర్ తో పాటు బషీరాబాద్ మండలంలోని ఎత్తిపోతల పథకాల గూర్చి ప్రస్తావిస్తూ...గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు అయిన ప్రాజెక్టులు బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని.అలాగే బషీరాబాద్ మండలంలో కాగ్నా నదిపై నిర్మించిన ఇందర్ చెడ్, జీవంగ్గీ, నవాంద్గీ ఆయకట్టు ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు నీరు అందించే అవకాశం ఉన్న గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల కర్ణాటక రాష్ట్రానికి నీరు వృధాగా పోతుందని ఈ చిన్నతరహా ప్రాజెక్టులకు అవసరమైన మరమత్తులకై నిధులు మంజూరు చేయాలని సభ ద్వారా ముఖ్యమంత్రికి సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.ఎమ్మెల్యేగా ఆశీర్వాదించిన తాండూరు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతుల మేలు కోసం రుణమాఫీ

## ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత

- మొదటి విడత లక్ష రూపాయల రుణమాఫీ వరకు 36,483 మంది రైతులకు రూ199కోట్ల 87 లక్షల మాఫీ చేశారు
- రెండో విడత రైతు రుణమాఫీ కింద జిల్లాలో 16,143 మంది రైతుల కుటుంబాలకు రూ 165 కోట్ల 87 లక్షల 29 వేల511 రుణమాఫీ చేశారు
- జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండేగా




**భువనగిరి ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రైతుల మేలు కోసం ప్రత్యేకంగా రుణమాఫీ పథకం తెచ్చిందని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు.మంగళవారం రైతు రుణ మాఫీ రెండవ విడుత నిధుల విడుదల కార్యక్రమం పురస్కరించుకొని కలెక్టరేట్ లో రైతులు, వ్యవసాయ, కోఆపరేటివ్, బ్యాంకర్ల అధికారులు పాల్గొన్నారు.

శాసనసభా ప్రాంగణం నుంచి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రెండవ విడుత ఋణ మాఫీ నిధుల విడుదల ప్రకటన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ. రెండవ విడుత రైతు రుణ మాఫీ నిధుల విడుదల పట్ల రైతులందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని అన్నారు. ఈరోజు జిల్లాలో 17 రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతులు ముఖ్యమంత్రి సందేశాన్ని చూశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతుల మేలు కోసం రైతు రుణ మాఫీ పథకం తెచ్చిందని, 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 తేదీల మధ్యన రైతుల రుణాలకు సంబంధించి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 18 న మొదటి రుణ మాఫీ క్రింద ఒక లక్ష రూపాయల వరకు జిల్లాలో 36,483 మంది రైతులకు 199 కోట్ల 87 లక్షలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం రెండవ విడుత రైతు రుణ మాఫీ క్రింద ఈరోజు జిల్లాలో 16,143 మంది రైతు కుటుంబాలకు 165 కోట్ల, 87 లక్షల 29 వేల 511 రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు సకాలంలో రుణం అందిస్తే విత్తనాలు, పెట్టుబడికి ఉపయోగం అవుతుందని, రైతులకు రుణం భారంగా మారినందున రుణ మాఫీ చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు రుణమాఫీపై ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి 08685- 293312 టోల్ ఫ్రీ నెంబరులో సంప్రదించాలని, ప్రతి క్లస్టర్ రైతు వేదికలలో రైతులు తమ ఆధార్ వివరాలతో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదిస్తే వారు అన్ని విషయాలపై కావలసిన చర్యలు తీసుకుంటారని సూచించారు. బ్యాంకర్లు రుణమాఫీ ప్రక్రియలో కీలకపాత్ర పోషించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణ మాఫీని రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని, రెన్యువల్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో రైతులు శీశైలం, మంగమ్మ, మల్లేశం, శ్రీహరి, సావిత్రి తమకు రుణమాఫీ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తిరిగి వ్యవసాయానికి పెట్టుబడిగా వాడతామని తెలిపారు. చివరగా రైతులకు రుణ మాఫీ చెక్కులను జిల్లా కలెక్టరువ్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఏరువాక శాస్త్రవేత్త అనిల్ కుమార్, జిల్లా లీడ్ మేనేజరు శివరామకృష్ణ, జిల్లా సహకార అధికారి నాగమణి, అధికారులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల



### 43,130 లక్షన్నర లోపు రుణాలు పొందిన రైతు కుటుంబాలు
### 50,409 రైతు బ్యాంకు ఖాతాలు,508.89 కోట్ల రుణాలు మాఫీ





**నల్లగొండ బ్యూరో,జులై 30,(జనంసాక్షి):** రైతు రుణమాఫీలో భాగంగా నల్గొండ జిల్లాలో రెండవ విడత లక్షన్నర లోపు రుణాలు ఉన్న 43,130 రైతు కుటుంబాలకు సంబంధించిన 50,409 బ్యాంకు ఖాతాలలో 503.89 కోట్ల రూపాయల రుణాలు మాఫీ కానున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం రాష్ట్ర శాసనసభ నుండి లక్షన్నర రూపాయల లోపు బ్యాంకు రుణాలు ఉన్న రైతుల రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా,జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉదయాదిత్య భవన్ లో ప్రారంభించడం జరిగింది. ఎవరికైనా రైతులకు లక్షన్నర లోపు రుణమాఫీ కానట్లయితే వెంటనే వారి సమస్యను తెలుసుకుని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డిసిఎంఎస్ చైర్మన్ బోల్ల వెంకట్ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ మాట్లాడారు.కాగా రాష్ట్ర శాసనసభ నుండి రెండో విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లు మాట్లాడుతూ,రైతు రుణమాఫీ లో భాగంగా రెండవ విడత రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ కానున్న రైతులు,మాఫీ అయ్యే నిధులవివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్,జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ జెడ్పిటిసి తదితరులు హాజరయ్యారు.అంతకుముందు జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ అయిన పలువురు రైతులు మాట్లాడుతూ "ఒకేసారి తమకు లక్ష, లక్షన్నర, రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయడం సంతోషంగా ఉందని, గతంలో రుణమాఫీ జరిగినప్పటికీ విడతలవారీగా సంవత్సరం పొడుగునా రుణమాఫీ జరిగిందని, ఈ మొత్తం వడ్డీలకే సరిపోయాయని ,ఇప్పుడు నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో రుణ మాఫీ చేయడం వల్ల తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు.వారు ప్రభుత్వానికి,రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.బ్యాంక్ అధికారులు, వ్యవసాయ అధికారులు,ఎన్నో నియోజక వర్గాల నుండి ఎంపిక చేసిన రైతులు,తదితరులు హాజరయ్యారు.కాగా రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన రెండవ విడత రుణమాఫీ కార్యక్రమాన్ని ఆన్ లైన్ లో వీక్షించే ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం లక్షన్నర లోపు రుణాలు పొందుతున్న రైతులకు నమూనా చెక్కును కలెక్టర్ అందజేశారు.

# రుణమాఫీ పథకాన్ని జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేల పటిష్ట చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి) :** లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదలచేసిన రుణమాఫీ నిధులు చేరి, రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్ట మైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అంద జేశారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. రైతు వేదికలలో టాయిలెట్లు, ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు తదితర అన్ని మౌలిక సదుపాయాల కల్పన చేస్తామన్నారు. కలెక్టరేట్ ప్రవేశం వద్ద రైతు కుటుంబం, వ్యవసాయ భావనతో పెయింటింగ్ లు వేయించినట్లు, రైతులు, వ్యవసాయానికి ఇచ్చే ప్రాధాన్యత ను దృష్టిలో పెట్టుకొని ఇట్టి పెయింటింగ్ లు వేయించినట్లు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సంబంధ, రైతు అభివృద్ధి, సంక్షేమానికి వ్యవసాయ అధికారులు చేపట్టే చర్యలకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ నల్లమల వెంకటేశ్వర రావు, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశ్యం : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి) :** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం టేకులపల్లి లోని మహిళా ప్రాంగణంలో మహిళా సమాఖ్యలకు నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సదస్సులో మహిళా శక్తి కార్యక్రమం, స్త్రీ, వైద్య, ఆరోగ్య సమస్యలు, స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాలు, జీవనోపాదులు, బ్యాంక్ లింకేజ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పురోగతి తదితరుల అంశాల పట్ల మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సంఘసభ్యులు, మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని అన్నారు. మహిళా శక్తి పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలుపర్చాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పలు రకాల పరిశ్రమలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ పైన అవగాహన, స్థైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారన్నారు. చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువులు మార్కెట్, ప్రజల డిమాండ్ మేరకు చేయడం ద్వారా విజయం సాధించవచ్చన్నారు. సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొం దించుకోవాలన్నారు. మహిళా సంఘం లోని గ్రూప్ సభ్యులందరూ సమన్వయంతో కృషిచేసి అభివృద్ధి సాధించాలి.మహిళా సంఘాలు అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై అధికారులు ప్రోత్సహించాలన్నారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, మహిళలకు సరైన విధంగా పౌష్టికాహారం అందించాలని, అలాగే గుడ్లు ,ఐరన్ మాత్రలు అందేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వాతావరణ మార్పు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామ స్థాయి బృందాలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి త్రాగునీరు, శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత ఎప్పటికప్పుడు పాటించాలన్నారు. బ్యాంక్ లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మిగులు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. నిధుల కొరత లేదని, పూర్తయిన పనులకు వెంట వెంటనే చెల్లింపులు చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, మహిళా ప్రాంగణం అధికారిణి విజేత, గౌతమి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు టి. సుహాసిని, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులను తరలించడం సమాజ సేవగా భావించాలి

- ప్రభుత్వం తరపున కూడా బస్సు డ్రైవర్ లపై బాధ్యత ఉంది
- పోలీస్ శాఖ తరపున సహకారం ఉంటుంది
- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్






**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రయాణికులను తరలించడం సమాజ సేవగా భావించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.ప్రమాద రహిత వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం సూర్యాపేట ఆర్టీసి డిపో నందు నిర్వహించిన నల్గొండ రీజియన్ ప్రమాద రహిత బస్సు డ్రైవర్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్ లను సన్మానించి అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సేఫ్టీగా బస్సులు నడుపుతున్న డ్రైవర్స్ ఈ అవార్డు పొందడంతో ఆగిపోకుండా మంచి సర్వీస్ నిర్వహించాలని, ఇతర డ్రైవర్స్ కు ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఇప్పటి పరిస్థితులు పరిశీలిస్తే దేశ వ్యాప్తంగా గత సంవత్సరంలో 1.60 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారని, ఇది అత్యంత ఆందోళన చెందే విషయమని అన్నారు. హత్యలలో జరిగే మరణాల కంటే రోడ్డు ప్రమాదాల రూపంలో ఎక్కువ మరణాలు జరుగుతున్నాయని అన్నారు హత్యానేరాన్ని నేరాల్లో అత్యంత తీవ్రమైన నేరంగా పరిగణిస్తారని,అలాంటిది రోడ్డు ప్రమాదం ద్వారా మరణం సంభవిస్తే ఎంతటి తీవ్ర నేరంగా పరిగణించాలనేది డ్రైవర్లు ఆలోచన చేసి అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరారు. బస్సు డ్రైవర్ లు అందరూ క్రమశిక్షణతో ఉండాలని, బస్సును అత్యంత జాగ్రత్తగా నడపాలని, ఎక్కువ మంది ప్రయాణికులు ప్రయాణిస్తారని పేర్కొన్నారు. బస్సు రోడ్డు ప్రమాదానికి గురైతే ఎక్కువ నష్టం జరుగుతుందని గ్రహించాలని, ప్రభుత్వ తరపున కూడా బస్సు డ్రైవర్స్ పై బాధ్యత ఉందని గుర్తించాలని అన్నారు.ఆర్టీసి తరపున బస్సు నడుపుతూ ప్రయాణికులను ఇతర ప్రాంతాలకు చేరవేయడం అనేది సామాజిక బాధ్యత, సామాజిక సేవ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి స్కీమ్ తో బస్సు డ్రైవర్ల బాధ్యత పెరిగిందన్నారు. ఎక్కువ దూరం ప్రయాణం చేసే సమయంలో కొద్దిసేపు విరామ తీసుకోవాలని, ప్రతిరోజు వాహనాన్ని తనిఖీ చేసుకోవాలని కోరారు.మనసు ప్రశాంతంగా ఉంచుకుని డ్రైవింగ్ చేయాలని, ఎలాంటి ఇబ్బంది, సమస్యలున్న ఆర్టీసి అధికారులకు తెలుపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంవీఐ జయప్రకాష్ రెడ్డి, రీజినల్ మేనేజర్ రాజశేఖర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు మాధవి, శివశంకర్, డిఎంలు, సూర్యాపేట డీఎం సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, కృష్ణయ్య, డ్రైవర్లు, మెకానిక్ లు, సూపర్ వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడతలో రూ.250.07 కోట్ల రుణమాఫీ



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లాలో రెండో విడత 26376 మంది రైతు కుటుంబాలకు 250.07 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు.మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుండి సీఎం రేవంత్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పి.శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర మంత్రులు, సిఎస్ శాంతకుమారి తదితరులతో కలిసి రైతులకు రెండో విడత లక్షన్నర రూపాయల రుణమాఫీ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్.లత, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ, ఆర్డిఓ వేణుమాధవ్ రావు, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎల్డిఎం బాపూజీ, డిసిఒ పద్మజ, వివిధ బ్యాంకు మేనేజర్లు సహకార సంఘాలు రైతులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలు 56217 రైతు కుటుంబాలకు 282.7 8 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన రెండో విడత రుణమాఫీలో 26376 మంది రైతు కుటుంబాలకు 250.07 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందని పేర్కొన్నారు.సంబంధిత శాఖల అధికారులు రైతు రుణమాఫీ లో భాగస్వాములై విజయవంతం చేశారని, రైతుల ఖాతాలలో రుణమాఫీ జమ అవుతాయని తెలిపారు.మొదటి, రెండో విడతలో ఏదైనా సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ జరగని రైతులు మండల, డివిజన్ వ్యవసాయ అధికారులు సంప్రదించాలని సూచించారు. కొంతమంది రైతుల యొక్క ఆధార్ కార్డు నెంబరు అనుసంధానమైన ఫోన్ నెంబరు తప్పుగా ఉండటం వల్ల రుణ మాఫీ నిధులు జమ కావడం లేదని,వారు ఎఈఓని కలిస్తే వారి యొక్క సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.వ్యవసాయ అధికారులు రైతులను తప్పకుండా వారి సమస్యను వెంటనే పరిష్కరించి పంపాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీ అందరికీ అందేలా చూడాలని అన్నారు. రైతు అంటే మన ఇంట్లో మనిషిగా భావించి అందరికీ రుణమాఫీ జరిగేలా చూడాలన్నారు. డివిజన్ స్థాయిలో గాని మండలాల్లో గాని ఎలాంటి పొరపాట్లు జరిగిన వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని రైతువేదికలలో రైతు రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. అనంతరం జిల్లా రైతు రుణమాఫీ చెక్కును రైతుల చేతుల మీదుగా రిలీజ్ చేశారు.

# మత్తు పదార్థాల అలవాట్లు మనకెంతో చేటు

## ఆరోగ్యం క్షీణించడంతో పాటు ఆ వ్యసనంతో ఎన్నో నేరాలు

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో సిఐ ధనుంజయ, ఎస్ఐ రామ్మూర్తి



**కొండమల్లేపల్లి, జులై 30 (జనంసాక్షి):** చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సిఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి సూచించారు. మంగళవారం కొండ మల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలు మనుషుల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తున్నాయని, ఎంతో మంది జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోతున్నాయన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై మండలవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలనన్నారు. మత్తు పదార్థాలే కాకుండా సైబర్ నేరాలపై పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని, పుట్టిన తేదీలను ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని అన్నారు, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ రావు నాయక్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేసిన బిజెపిని వ్యతిరేకించాలి

- తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేయాలి
- బిజెపిపై పోరాటంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ముందుండాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




**వలిగొండ, జులై 30 (జనం సాక్షి):** పార్లమెంటులో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసిందని దీనిపై ప్రజలు బిజెపిని వ్యతిరేకించాలని, కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కర్ణాటక తమిళనాడు కేరళకు అన్యాయం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిర్మల సీతారామన్ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేశారని, తెలంగాణకు అన్యాయం చేసిన బిజెపి సంబంధించిన ఎంపీలు కనీసం నోరు మెదపకుండా ఉన్నారని, రాష్ట్ర ప్రజలకు బిజెపి ఎంపీలు బడ్జెట్ విషయంలో సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేసిందని బిజెపిని నిలదీయాలని, ఒత్తిడి పెంచాలని వారు అన్నారు. బిజెపిపై చేసే పోరాటంలో కాంగ్రెస్ ముందుండి పోరాడాలని వారు పిలుపునిచ్చారు. బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసే న్యాయబద్ధమైన విషయాల్లో సహకరిస్తామని వారు అన్నారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు దేశవ్యాప్తంగా పెరుగుతున్న బిజెపి ప్రమాదాన్ని ఎదిరించడంలో ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు గత బిఆర్ఎస్ పాలనలో అనేక ఇబ్బందులు పడ్డారని ప్రజా ఉద్యమాలు చేస్తున్న తరుణంలో సిపిఎం కార్యకర్తలు కదిలి ప్రజా పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి మాటలు మాట్లాడితే ఉపయోగం లేదన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గంగాదేవి సైదులు, బొల్లు యాదగిరి, ఎండి పాషా, బండారు నరసింహ, దోడ యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా సమస్యలు యధాతధం

- చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించండి
- ఉన్నత అధికారులను మంత్రులను కలిసిన ఫలితం లేదు
- ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



**భువనగిరి ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి కి తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ చెరుకుపల్లి సీతారాములు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 మాసాలు అవుతున్నప్పటికీ వాళ్ళ సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల వివిధ దశల్లో కమిషనర్ ను చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి చర్చించినప్పటికీ సమస్య పరిష్కారం కానందున శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా 27వ తేదీ నాడు ఇందిరా పార్క్ దగ్గర ధర్నా నిర్వహించాం తర్వాత ముఖ్యమంత్రి తో అపాయింట్మెంట్ కోసం ప్రయత్నం చేస్తే సాధ్యం కానందున ఈరోజు సిరిసిల్ల పవర్లూమ్ కార్మికుల సమస్యలు మరియు చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సమయం ఇవ్వమని ముఖ్యమంత్రిని కలిసి సమస్యల తీవ్రతను తెలియజేశారు. ముఖ్యమంత్రి మొదట మీరు కమిషనర్ తో మాట్లాడండి తర్వాత కచ్చితంగా నేను సమయం ఇస్తా అన్ని విషయాలు కూర్చొని చర్చిద్దాం పరిష్కారం చేద్దామని హామీ ఇచ్చారు.

## మామునూర్ కేవీసీలో గొర్రెల పెంపకంపై శిక్షణ




**వరంగల్, జూలై 30 (జనంసాక్షి) :** పీవీ నర్సింహ రావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం మమూనూర్‌లో శాస్త్రీయ పద్ధతిలో గొర్రెల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న మాట్లాడుతూ తెలంగాణలో గొర్రెల, మేకల ప్రస్తుత స్థితిగతులు, వాటి మార్కెట్ పద్ధతులు, వీటిని పెంచుకోవడం వల్ల పొందే అధిక లాభాలను వివరించారు. మాంసానికి రోజురోజుకూ డిమాండ్, ధర పెరుగుతోందని, రైతులు గొర్రెల పెంపకాన్ని వాణిజ్య పద్ధతిలో చేపట్టాలని సూచించారు. గొర్రెల మేత కొరకు హెడ్జిల్యూసర్న్, స్టైలో, అంజన్ లాంటి పశుగ్రాసాలు శాస్త్రీయంగా సాగు చేయాలని, డాక్టర్ జె.శశాంక్, డాక్టర్ జె.సాయి కిరణ్ పశు వైద్య శాస్త్రవేత్తలు రైతులకు గొర్రెలను శాస్త్రీయంగా ఎలా పెంచుకోవాలనే పద్ధతులను తెలియజేశారు. గొర్రెలను కొనుగోలు చేసే సమయంలో ఎలా ఎంపిక చేసుకోవాలి, ఎటువంటి జాతులను ఎంపిక చేసుకోవాలి అనే అంశాలపై క్షుణ్ణంగా రైతులకు వివరించారు. అంతేకాకుండా గొర్రెలకు శాస్త్రీయంగా గృహవసతి పాటించవలసిన కొలతలు, షెడ్డు నిర్మాణం ఎలా ఏర్పాటు చేయాలి, పుట్టిన గొర్రె పిల్లల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎలాంటి దాణా గొర్రెలకు ఇవ్వాలి అనేది తెలియజేశారు. ఇంకా గొర్రెల్లో వివిధ కాలాల్లో వచ్చే వ్యాధులు, ప్రత్యేకంగా ఈ వర్షాకాలంలో గొర్రెల మేకల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నట్టల నివారణ మందులు, టీకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం మిగతా శాస్త్రవేత్తలు డాక్టర్స్ సౌమ్య, డాక్టర్ రాజు, డాక్టర్ గణేష్ మరియు చంద్రు తండా రైతులు పాల్గొన్నారు.

## ఆ ముగ్గురికి హాని చేస్తే మూల్యం చెల్లిస్తాం

- మావోయిస్టు పార్టీ లేఖ




**వాజేడు, జూలై 30 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్ట్ జేఎండబ్ల్యూపీ డివిజన్ కమిటీ వాజేడు వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి వెంకటేష్ పేరిట మావోయిస్టులు సోషల్ మీడియాలో లేఖ విడుదల చేశారు. జేఎండబ్ల్యూపీ డివిజన్ లోని ఏటూరు నాగారం, మహాదేవపూర్ దళంలోని నిరాయుధులైన ముగ్గురు సభ్యులు జై సింగ్, రమేష్, సుక్కిని ఈనెల 29వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పోలీసులు పట్టుకుని కనబడకుండా దాచిపెట్టి చిత్రహింసలకు గురి చేస్తూ వారిని ఎన్ కౌంటర్ పేరుతో చంపే ప్రయత్నం చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని 24 గంటల్లో కోర్టుకు హాజరు పరచాలి.. వారికి ఎలాంటి హాని జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక నాయకులే బాధ్యత వహించాలి. ఈ అరెస్టును ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, బుద్ధి జీవులందరూ ఈ అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి అంటూ లేఖలో పొందుపరిచారు. సోషల్ మీడియా వేదికగా మావోయిస్టులు లేఖ విడుదల చేయడంతో ములుగు జిల్లా పరిధిలోని వాజేడు వెంకటాపురం ఏజెన్సీ మండలాల్లో అలజడి మొదలైంది. ఒకవైపు మావోయిస్టు వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో లేఖ విడుదల కావడంతో అధికార పార్టీ నేతల్లో గుబులు మొదలైంది. పోలీసులు-మావోయిస్టుల మధ్య జరుగుతున్న వార్ లో ఏ క్షణం ఏం జరుగుతుందోనని ఏజెన్సీ ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

## బీడీకార్మికుల పిల్లలకు, స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

- బీడీ కార్మిక సంక్షేమ నిధి వైద్యశాల అధికారిణి డాక్టర్ స్వర్ణలత

**హైదరాబాద్, జూలై 30 (జనంసాక్షి) :** భారత ప్రభుత్వం బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు (స్కాలర్షిప్) అందిస్తుందని హైద్రాబాద్ లోని బీడీ కార్మిక సంక్షేమ నిధి వైద్యశాల అధికారిణి డాక్టర్ స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర కార్మిక శాఖ అందించే ఈ ప్రయోజనం కోసం ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకుచదువుతున్న విద్యార్థులు ఆగస్టు31లోపు, ఇంటర్, డిగ్రీ, వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు అక్టోబర్ 31 తేదీలోపు **scholarships.gov.in** వెబ్సైట్ ద్వారా దరకాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. కేంద్రప్రభుత్వ కార్మీక సంక్షేమ శాఖ అందించే ఈ స్కాలర్షిపుల ప్రయోజనం పొందటానికి బీడీ కార్మీకుల పిల్లలుదరఖాస్తుచేసుకోవాలని ఆమె సూచించారు. హెల్ప్ లైన్ నంబర్ 0120-6619540, 040-29561297 నంబర్లకు కాల్ చేయొచ్చని డాక్టర్ స్వర్ణలత వివరించారు.

## పోలీసుల అదుపులోని ముగ్గురు నిరాయుధ మావోయిస్టులను కోర్టులో హాజరుపరచాలి

- పౌరహక్కుల సంఘం డిమాండ్

**హైదరాబాద్, జూలై 30 (జనంసాక్షి) :** అనారోగ్యంతో నడవేలని పరిస్థితిలో నిరాయుధులుగా ఉన్న మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, వారిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్, నారాయణరావులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 29వ తేదీని జైసింగ్, రమేష్, సుక్కిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు మంగళవారం మీడియా వర్గాల ద్వారా తెలిసిందని, 25వ తేదీన దామెరతోగ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నల్లమల్ల అశోక్ అనే మావోయిస్టు మరణించినట్టుగా ఇప్పటికే పోలీసులు ప్రకటించారని, అందుకే ఈ ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం వెనుక అనుమానాలున్నాయని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే తరహాలో 2015లో శృతి, సాగర్‌ల ఎన్‌కౌంటర్ తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు కదిలిన విధానంతో పోలీస్‌స్టేషన్ పరిపోక గోషామహల్ స్టేడియంలో ప్రజాస్వామిక వాదులను నిర్బంధించారని గుర్తు చేశారు. ప్రజల ఆందోళనతో కేసీఆర్ ప్రభుత్వం ఇకపై ఎన్‌కౌంటర్లు జరగవని హామీ ఇచ్చిందని, ఆ తర్వాత ఎన్‌కౌంటర్లు జరగలేదని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హక్కుల పునరుద్ధరణ పేరుతో అధికారంలోకి వచ్చాక మొట్టమొదటి ఎన్‌కౌంటర్‌గా దామరతోగ్‌లో జరిగిన సంఘటనను పరిగణించాల్సి వచ్చిందని తెలిపారు. అదుపులోకి తీసుకున్న ఈ ముగ్గురు మావోయిస్టులను పోలీసులు అజ్ఞాత స్థలంలో చిత్రహింసలకు గురి చేసినట్లు తెలిసిందని, ఈ స్థితిలో వారినీ ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేసే అవకాశముందని, వారిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు.

## 35శాతం లాభాల వాటా వెంటనే చెల్లించాలి

- ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య




**నస్పూర్, జూలై 30 (జనం సాక్షి):** సింగరేణి సంస్థకు వచ్చిన వార్షిక లాభాలలో 35 శాతం వాటాను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గనిలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ద్వార సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఏడు నెలల కాలం గడుస్తున్నప్పటికీ యాజమాన్యం ఇప్పటికీ గుర్తింపు సంఘం పత్రం ఇవ్వడంలో జాప్యం చేస్తుందన్నారు. గుర్తింపు సంఘం పత్రం ఇవ్వకపోవడం వల్ల కార్మికుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని,గుర్తింపు సంఘం పత్రం ఇవ్వడం ద్వారా ఏరియా లెవెల్,కార్పొరేట్ లెవల్లో స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని,కాబట్టి యాజమాన్యం వెంటనే గుర్తింపు పత్రాన్ని అందజేయాలన్నారు.గత రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నూతన బొగ్గు బావులు రాకపోవడం వలన పాత బావులు మూసి వేస్తున్నందున సింగరేణి సంస్థ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని,సింగరేణి సంస్థ భవిష్యత్తు ఉండాలంటే నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయాలన్నారు.తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు నిక్షేపాలను నామినేషన్ పద్ధతి ద్వారా సింగరేణి సంస్థకే కేటాయించడం వల్ల సింగరేణికి భవిష్యత్ ఉంటుందని,కాబట్టి నూతన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావాల్సిన 27 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య,శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్ రావు,బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంపత్,ఏరియా కార్యదర్శి మారేపల్లి సారయ్య,కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్,ఫిట్ కార్యదర్శి రవీందర్,ఆకుల లక్ష్మణ్,సహాయ కార్యదర్శి బరికెల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు సమాంతరంగా విద్యనందిస్తున్నాం

- ప్రయివేటు పాఠశాలల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసుధన్

**నిర్మల్ బ్యూరో, జూలై30 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలకు సమాంతరంగా విద్యను అందిస్తున్నామని రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షులు మధుసూదన్ అన్నారు.మంగళవారం పట్టణంలోని బచ్పన్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల కన్నా ఉన్నతమైన విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా ప్రైవేటు పాఠశాలలు తీర్చిదిద్దుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధి కల్పన కోసం వేల మంది నిరుద్యోగులు ప్రైవేట్ పాఠశాలలో బోధిస్తూ ఉపాధ్యాయులుగా ఉపాధిని పొందుతున్నారని అన్నారు రాష్ట్రంలో ఆరువేల ప్రైవేటు పాఠశాలలో దాదాపు 32 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇందుకు తాము అందిస్తున్న నాణ్యమైన విద్య కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావ్, కోశాధికారి పి రాఘవేంద్రరావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస గౌడ్,జిల్లా కార్యదర్శి ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు శ్రీధర్,పట్టణ కార్యదర్శి శ్యాం సుందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.


### సమగ్ర శిక్ష ఉద్యోగుల ముందస్తు అరెస్ట్



**నల్లబెల్లి జులై 30 (జనం సాక్షి):** సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరేషన్ చేయాలని చలో అసెంబ్లీ ముట్టడి కారణంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను స్థానిక పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఐకాస గౌరవ అధ్యక్షుడు సుద్దాల ఆనందం మాట్లాడుతూ గతంలో రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరేషన్ చేస్తామని ఏకశిలా పార్కులో సెప్టెంబర్ మూడున హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరేషన్ చేసి మాట నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

## లక్ష న్నర రుణమాఫీతో 7లక్షల మంది రైతులకు లబ్ది

- రుణమాఫీతో రైతన్నలకు ఆర్థికంగా చేయూత
- మాజీ ఎమ్మెల్యే ఆరేపెల్లి మోహన్
- గత ప్రభుత్వంలో దగా పడ్డ రైతులు..కాంగ్రెస్ ప్రభుత్వంలో సంబరాలు చేసుకుంటున్నారు
- 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి




**కరీంనగర్ బ్యూరో, జులై 30 (జనం సాక్షి) :** వరంగల్ రైతు డిక్లరేషన్ వేదికగా రెండు లక్షల రుణమాఫీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష న్నర లోపు రుణాలు మాఫీ ప్రారంభించిన సందర్భంగా నగరంలోని 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి ఆధ్వర్యంలో మారుతి నగర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆరెపెల్లి మోహన్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జోనల్ ఇన్చార్జి మాచర్ల ప్రసాద్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్యాల సుజిత్ కుమార్ తదితరులు హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభి షేకం చేయడంతో పాటు, టపాసులు కాల్చి, డివిజన్ వాసులకు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరెపెల్లి మోహన్ మాట్లాడుతూ... దాదాపు 7వేల కోట్ల రూపాయలు కేటాయించి మంగళవారం రోజు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించిన లక్ష న్నర రుణాల మాఫీతో 7లక్షల మంది రైతులు లబ్ధి పొందనున్నారని, ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృషించనుందని, గత ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీసి వారు మాత్రం లాభ పడ్డారని దుయ్యబట్టారు. ఒకవైపు కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బరువును మోస్తూ మరోవైపు ఆ భారాన్ని ప్రజలపై పడకుండా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలనే ఆలోచనతో డివిజన్ లో కార్యక్రమాన్ని చేపట్టిన అధ్యక్షుడు దొంతి గోపి ని నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి బాబు, నాయకులు మహమ్మద్ అమీర్, వంగల విద్యాసాగర్, కీర్తి కుమార్, మాదాసు శ్రీనివాస్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి
- పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలి




**వరంగల్ ప్రతినిధి, జూలై 30 (జనంసాక్షి) :** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వాటి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధులపై కలెక్టర్ సత్య శారదా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదాదేవి మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నా రు. డెంగీ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థల్లో కార్యక్రమాన్ని చేపట్టి, నిల్వ ఉన్న నీటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల అధికారులు, గ్రామస్థాయి స్పెషల్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి గ్రామాల్లో రోజువారీగా నిర్వహించే పనులను విధిగా చేయించాలని.. తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్యంపై ప్రతిరోజూ నివేదికలు పం పించాలని డీపీవోకు కలెక్టర్ సూచించారు. అధికారులు గ్రామాల వారీగా సందర్శించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి కౌసల్యదేవి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డిఎంహెచ్ ఓ డాక్టర్ వేంకట రమణ, డీఈఓ వాసంతి,జిల్లా సంక్షేమ శాఖ అధికారి హైమావతి, జిల్లా గిరిజన సంక్షేమ, మైనారిటీ శాఖ అధికారి సౌజన్య, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్ప, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
31.07.2024



### ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

**తంగళ్ళపల్లి జూలై 30(జనంసాక్షి):** ఆషాడ మాసం సందర్భంగా తంగళ్ళపల్లి మండలం,గోపాలరావు పల్లె గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కు బోనాలు సమర్పించి గ్రామస్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం ఉదయం అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని తమ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని పోతురాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో, డప్పు చప్పుల్ల మధ్య పురవీధుల గుండా ఊరేగుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి చేరుకొని వండిన బోనాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. వానలు సమృద్ధిగా కురవాలని, పాడి, పంటలు బాగా పండాలని గ్రామస్తులు ఆ దేవతను వేడుకున్నారు.

### సీజనల్ వ్యాధులపై అవగాహన



**జమ్మికుంట, జూలై 30 (జనంసాక్షి)** ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో "శిక్షా సప్తా హా"లో భాగంగా మంగళవారం చివరి రోజు ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందంచే సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సీతంపేట వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన తోటి మిత్రునికి ఆర్థిక సాయం



**మంథని(జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మార్త సుధాకర్ కు అలనాటి తోటి విద్యార్థులు 18,500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. మార్త సుధాకర్ 1998 – 99 లో 10వ తరగతి విద్య అభ్యసించారు. అలనాటి మిత్రులు తోటి మిత్రునికి గాయాలు కావడంతో స్పందించి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నాయిని గంగాధర్, జాబు సతీష్, పిట్టల తిరుపతి, పిడుగు సదయ్య, సాగర్ల రవి, ఎండి అహ్మద్ ,మల్యాల తిరుపతి, పొన్నం రాజు, చాట్ల గట్టయ్య, జంగేపల్లి విజయ్, గంకిడి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ కార్మికులకు ఆటల పోటీలు



**బోధన్, జూలై 30 ( జనంసాక్షి ) :** ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు బోధన్ ఆర్టీసీ డిపోలో మంగళవారం కార్మికులకు బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ సూచనల మేరకు ఆటల పోటీలను నిర్వహించారు. వివిధ పోటీలలో ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహించే కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు బోధన్ ఆర్టీసీ డిపో సిఐ జానాబాయి, ఎస్టిఐ లక్ష్మణ్ ల చేతుల మీదుగా బహుమతులను అందించారు. కార్మికులతో పాటు సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించండి.


**కాంగ్రెస్ ఇంచార్జీ వినయ్ రెడ్డి.**



**ఆర్మూర్(జనంసాక్షి):**ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం రామస్వామి క్యాంపుకి సంబంధించిన అరుణ్,దీప దంపతులు డీఎస్సీ ఎగ్జాం కోసం సిద్దిపేట వెళ్తుండగా మార్గమధ్యమంలో రామాయంపేట దగ్గర కారు,బస్సు ఢీకొనడం వలన ప్రమాదంసంభవించింది. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డికి ఫోన్ కాల్ రాగానే వెనువెంటనే స్పందించి అమిర్ పేట్‌లోని వెల్నెస్ హాస్పిటల్ కు క్షతగాత్రులను వారి ఇద్దరు పిల్లల్ని తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.వైద్య బృందంతో మాట్లాడి వారిని పరామర్శించారు.

# కరీంనగర్ జిల్లాలో 18510 మంది రైతుల ఖాతాల్లో రూ.173.33 కోట్లు

**కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడి**



**కరీంనగర్ బ్యూరో, జులై 30 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా రుణమాఫీ పథకం అమలు చేస్తుందని, ఇది మంచి కార్యక్రమమని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో లక్షన్నరలోపు రుణమాఫీ విడుదల కార్యక్రమంలో భాగంగా అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. దీనికి సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లాలో 18510 మంది రైతుల ఖాతాల్లో 173.33 కోట్లు లక్షన్నర రుణమాఫీ కోసం జమ చేసిందని తెలిపారు. రుణమాఫీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చేపడుతున్నదని పేర్కొన్నారు. రైతులు మళ్లీ పంట రుణాలు తీసుకొని పంటల సాగు చేపట్టాలని సూచించారు. రైతుల మరింత ఆర్థిక అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతును రాజు చేయడం లక్ష్యంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. అనంతరం పలువురు రైతులకు జిల్లా కలెక్టర్ రుణమాఫీకి సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి బత్తుల శ్రీనివాస్, ఎల్ డి ఎం ఆంజనేయులు, కేడీసీసీబీ బ్యాంకు సీఈవో సత్యనారాయణ రావు, బ్యాంక్ అధికారులు, వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా విధులను నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్‌ప్రసాద్‌లాల్..**



**రామగుండం, జనంసాక్షి :**మండలంలో రెవెన్యూ అధికారులు తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్‌లాల్ రామగుండం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు.మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్యాలయ సిబ్బంది విధులు, కార్యాలయాల రికార్డులు, పెండింగ్ ధరణి దరఖాస్తులు, ప్రజావాణి, సీఎంఓ కార్యాలయ దరఖాస్తులు, మెసేజ్‌ల ద్వారా జారీ చేసే వివిధ సర్టిఫికెట్లు మొదలగు అంశాల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలతో మమేకం కావాలని వారి సమస్యలను ఓపికతో వినాలని అన్నారు. ప్రజా సమస్యలను సత్యం వేరే పరిష్కరించేందుకు కృషి చేయాలని కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, జీఎల్ఎం, డేటా కరెక్షన్, టిఎం 33 మొదలగు దరఖాస్తుల పరిష్కారానికి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ప్రజావాణి కార్యక్రమం సీఎం కార్యాలయం నుంచి వచ్చే దరఖాస్తులను పరిశీలించి సదరు సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు.కార్యాలయ సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలని తగు సూచనలు చేశారు.మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో రామగుండం మండల తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలి



**సిరిసిల్ల టౌన్ జూలై 30 ( జనంసాక్షి)** వస్త్ర పరిశ్రమ గత ఎనిమిది నెలల నుంచి పూర్తిగా సంక్షోభంలోకి కూరుకుపోయి అస్తవ్యస్తంగా మారిందని వస్త్ర పరిశ్రమ జేఏసీ నాయకులు తాటిపాముల దామోదర్ అన్నారు. సిరిసిల్లలోని జిల్లా కలెక్టరేట్ ముందు కార్మిక సంఘాలు, ఆసాముల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వస్త్రోత్పత్తి యజమానులు కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తాటిపాముల దామోదర్ మాట్లాడుతూ సిరిసిల్లలో పవర్ లూం వ్యవస్థ గత 30 సంవత్సరాలు పూర్తి కేటగిరిలో 50% విద్యుత్ కొనసాగుతుందని, దీనిపై అధికారులు దౌర్జన్యంగా ఇది ఫోర్త్ కేటగిరి కాదు అని థర్డ్ కేటగిరీలోకి మార్చి గత మూడు సంవత్సరాల బిల్లులు వస్త్ర పరిశ్రమ యజమానులపై వేశారని పేర్కొన్నారు. లక్షలాది రూపాయల బిల్లులు వేయడంతో తుక్కు కింద మూడు పవర్ లూమ్ లు అమ్ముడుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదిమంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. గత ఎనిమిది రోజులుగా సిరిసిల్లలో రిలే నిరాహార దీక్షలు చేపట్టినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడిచిపెట్టి ప్రభుత్వ ఆర్డర్లు ఇవ్వాలని, 10 హెచ్ పి ల వరకు కరెంటు ఉచితంగా ఇచ్చి ఆపై ఉన్న వాటికి 50% సబ్సిడీ కొనసాగించి వస్త్ర పరిశ్రమ మనుగడ కొనసాగే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆడెపుబాస్కర్, ఆడెపురవి, మూషం రమేష్, కోడం రమణ దూడం రమేష్, సిరిసిల్ల రవీందర్, మండల రాజు. ఏనుగుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లలో దేశ బడ్జెట్ మూడింతలు

మూడింతలు చేశామని వెల్లడించారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నిర్వహించిన బడ్జెట్ (జనితినీని ఃబీటణవబి) అనంతర సదస్సులో మంగళవారం మోదీ మాట్లాడారు."నా మూడో దఫా పాలనలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుంది. 8 శాతం వృద్ధి రేటుతో భారత్ దూసుకెళ్తోంది. ఈ తరుణంలో మన దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే రోజు ఎంతో దూరంలో లేదు. ప్రపంచవృద్ధిలో మన దేశం వాటా 16 శాతంగా ఉంది. గత పదేళ్లలో మూలధన వ్యయం ఐదింతలు పెరిగి రూ.11.11 లక్షల కోట్లకు చేరింది. ఇప్పుడు మన వద్ద 1.40 లక్షల స్టార్టప్‌లు ఉన్నాయి. ముద్రా పథకం కింద రుణాలు తీసుకొని 8 కోట్ల మంది వ్యాపారాలు ప్రారంభించారు. పదేళ్లలో సుమారు 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం. సులభతర జీవనం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనపై మా ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది" అని మోదీ వెల్లడించారు."మహమ్మారి సమయంలో మనం వృద్ధి గురించి చర్చలు జరిపేవాళ్లం. భారత్ త్వరలో అభివృద్ధి పథంలో పయనిస్తుందని నేను అప్పుడు చెప్పాను. ఇప్పుడు అదే జరుగుతోంది. కరోనాతో పోరాటం తర్వాత కూడా భారత్‌ను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లాం" అని మోదీ (ఖఓ ఓనీటతి) మాట్లాడారు. జులై 23న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ (ఃబీటణవబి)ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దానిపై పరిశ్రమ వర్గాల నుంచి సానుకూల అభిప్రాయం వ్యక్తమైంది. సామాన్యుడి ప్రయోజనాలపై దృష్టి పెడుతూనే ఆర్థిక లోటును పూడ్చేందుకు ప్రయత్నాలు చేశారని వ్యాఖ్యానించాయి.

## రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో రాసే రోజు

**రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత**



**వీణవంక జులై 30 (జనంసాక్షి)** వీణవంక మండలంలోని చల్లూరు గ్రామ రైతు వేదికలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.వీడియో కాన్ఫరెన్స్ వీక్షించేందుకు మండలంలోని ఆయా గ్రామాల నుండి రైతులు.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలతో కలసి రైతు వేదికకు చేరుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.వీడియో కాన్ఫరెన్స్ టీవీ ద్వారా వీక్షించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నల్ల కొండల్ రెడ్డి.మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చు కుంటూ వస్తుందని.హామీలో భాగంగా రైతులకు మొదటి విడతగా లక్ష రూపాయల లోపు రుణ మాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.చల్లూర్ రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం రైతు రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అని అందుకే రైతులకు ఇచ్చిన హామీలన్నీ దశల వారీగా నెరవేరుస్తున్నారని రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు రైతులకు అందించి వారికి మరింత తోడ్పాటును ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పార్టీ మండల నాయకులు రైతులు నల్ల కొండల్ రెడ్డి.మేకల ఎల్లారెడ్డి.మూల పుల్లారెడ్డి.వావిలాల సత్యనారాయణ. నల్ల కొండాల్ రెడ్డి.కర్ర తిరుపతిరెడ్డి.ఎండి ఆసిఫ్ పాషా.పల్లెర్ల కిరణ్.పత్తి సమ్మిరెడ్డి.మాసాడి చోక్క రావు.గూటం సమ్మిరెడ్డి.రాంపల్లి రాములు.కాసం సంపత్ రెడ్డి.నారాయణరెడ్డి.రామ్‌రెడ్డి.ఏవో గణేష్. ఏఈఓ అచ్యుత్.రైతులు పాల్గొన్నారు

# కనీస వేతనాలు అమలు చేయమంటే అరెస్టులా..!

**– సీఐటీయూ**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** చలో హైదరాబాద్ వెళ్తున్న ఆశా,గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులకు పాల్పడిన పోలీసుల దుశ్చర్యలను సిఐటియు కామారెడ్డి జిల్లా కమిటీ మంగళవారం తీవ్రంగా ఖండించింది. గత 20 రోజులకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వ అనుమతితోనే గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు పరచాలని, ఆశా కార్మికులు పారితోషికాలు వద్దు కనీస వేతనాలు ఇవ్వాలని, జాబ్ చార్ట్ విడుదల చేయాలని, సంబంధం లేని పనులు చేయించరాదని, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశాలు గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ కు వెళుతుండగా జిల్లాలో ఎక్కడికక్కడ అయా పోలీస్ స్టేషన్లో ఆశాలను, గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా నిర్బంధించడాన్ని సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ సిఐటియు.వ్యవసాయం జిల్లా కార్యదర్శి కొత్త నర్సిములు. సిఐటియు నాయకులు రాజనర్సు తీవ్రంగా ఖండించారు. కార్మికులను వెళ్లకుండా బస్సులను తనిఖీ చేయడం, రైల్లను తనిఖీ చేయడం, ప్రైవేట్ వాహనాల్లో కూడా వెళ్లకుండా నిర్బంధించడం. అరెస్టులకు పాల్పడడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు.బిజెపి ప్రభుత్వం స్కీములన్నిటిని ప్రైవేటీకరించడానికి స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్ని స్తుందని దానికి వ్యతిరేకంగా ఆందోళన పోరా టాలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వకుండా, బిజెపి అడుగులోనే కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని విమర్శించారు. కామారెడ్డి టౌన్, వన్ టౌన్ రూరల్, అన్ని పోలీస్ స్టేషన్లో వంద లాది మంది ఆశాలను గ్రామపంచా యతీ మున్సిపల్ కార్మికులను అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే రాష్ట్ర ప్రభు త్వ స్పందించి గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు పరచాలని. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు పరచాలని.లేనీ చో మరిన్ని పోరాటాలకు ఆశ గ్రామపంచాయతీ కార్మికులు సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇందులో ఆశ జిల్లా నాయకులు కామారెడ్డి నాయకులు రాజనర్సు, సత్యం,శ్రీను, ఇందిరా, రాజశ్రీ, పద్మ, మంజుల,భాగ్య, సంధ్య, సంగీత,అనిత, కృష్ణవేణి,జయశ్రీ,స్వరూప ,పల్లవి, విజయ,పుష్ప, సుధరణి,నాగమణి, మణెమ్మ, నర్సిన్,నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పొరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం వేములవాడ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందిం చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో అన్ని వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని ప్రశ్నించారు. ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు.నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్



**జమ్మికుంట, జులై 30 (జనంసాక్షి)** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్& వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ,కార్మిక నాయకులను ముందస్తు గా జమ్మికుంట పోలీస్ లు అరెస్టులు చేయడం సరికాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అనేక సంవత్సరాల తరబడి పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్ ,బిల్ కలెక్టర్ల అందరిని సహాయ కార్యదర్శులుగా నియమించాలని, కార్మికులందరినీ, పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని పిఎఫ్ ,ఈఎస్ఐ ,ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కార సాధనకై మంగళవారం ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం తరలి వెళ్తున్న సందర్భంలో, ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం సరికాదని దీని వల్ల సమస్య పరిష్కారం కాదని అన్నారు.ఏదైతే ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాల వద్దకు వచ్చి మా ప్రభుత్వం మీ సమస్యలు పరిష్కారం చేస్తుందని చెప్పారని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు వాటిని పరిష్కారం చేయాలని గత ఆరు నెలలుగా పంచాయతీరాజ్ మంత్రి అయినటువంటి సీతక్కకి, కమిషనర్కి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో రాష్ట్ర యూనియన్ పోరాటానికి పిలుపునిచ్చిందని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. చేయనట్లయితే మరో, సమ్మె ,పోరాటానికి కూడా పూనుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిపి యూనియన్ మండల ఉపాధ్యక్షులు మ్యాక మల్లరాము , కారో బార్ మండల అధ్యక్షులు రాచాపల్లి స్వామి ,నాయకులు అంబాల సదానందం , అప్పాల ప్రవీణ్, లద్దునూరి కుమార్, గరిగంటి రవి, జైపాల్, పురుషోత్తం, అశోక్ ,రమేష్, రవి నాగరాజు పాల్గొన్నారు.

# కూలిన వంతెనను వెంటనే నిర్మించండి

- పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి
- సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రమేష్‌కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ జనగామలోని శివాలయం రోడ్డు నుంచి గోదావరినది వరకు ఉన్న వంతెన గత రెండు సంవత్సరాల క్రితం భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహంవల్ల కూలిపోయిందని, దానిని వెంటనే పునర్నిర్మాణం చేపట్టి రైతులు, ప్రజల ఇబ్బందులను తొలగించాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వ అధికారులను కోరారు.వంతెన కూలిన తరువాత అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ పెద్దలు వచ్చి సందర్శించి పునర్నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని,కానీ ఇంత వరకు దాని ఊసే లేదని ఆయన పేర్కొన్నారు. దీని వల్ల ఆ దారి వెంట గోదావరి నది ఒడ్డున ఉన్న వందల ఎకరాల వ్యవసాయ భూములకు తమ వ్యవసాయ పనుల కోసం వెళ్ళే రైతులు, పనుల కోసం వెళ్ళే రైతు కూలీలు, గ్రామంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు వెళ్ళే ప్రజలు కూలిన వంతెన వద్ద ఉన్న బురదలో వెళ్ళేందుకు అనేక అవస్తలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత పాలకులు వంతెనకు నిధులు మంజూరైనాయని, నిర్మాణపు పనులు చేపట్టడం జరుగుతుందని ప్రకటన చేసినా వంతెన నిర్మాణం కాలేదని, మంజూరు ఐన నిధులు ఏమైనా యో, ఎటు వెళ్ళాయో ప్రజలు అనుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇంత వరకు వంతెన నిర్మాణం లో ఎలాంటి పురోగతి లేదని ఆయన అన్నారు. గత కొన్ని నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ముందు గెలిచిన తరువాత ఇట్టి వంతెనను పునర్నిర్మాణం చేపడతామని గ్రామ ప్రజలకు, రైతులకు హామీ ఇవ్వడం జరిగిందని, కొత్త ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడిచినందున, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఇచ్చిన హామీ మేరకు వంతెన నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజలకు, రైతులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి



**గోదావరిఖని,జనంసాక్షి :** పెద్దపల్లి జిల్లాలోని రామగుండం డివిజన్‌లోని గణేశ్‌నగర్, ద్వారకానగర్‌లో జరిగిన సెక్టర్ మీటింగ్‌లో పెద్దపల్లి జిల్లా మహిళా సాధికరిత కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ స్వప్నా, ఫైనాన్స్ లిట్రాసి స్పెషలిస్ట్ సంధ్యరాణి, మాట్లాడారు. ఆడపిల్లల పట్ల లైంగిక వేధింపులు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయన్నారు. అడపిల్లలకు భద్రతకరువు అవుతుందని, ఇలాంటి దారుణాలు చేసే వారు ఎక్కువగా మన చుట్టే ఉంటారాని, ఎవరిని నమ్మవద్దని పేర్కొన్నారు.జాగ్రతగా ఉండలాని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌ల గురించి అంగన్వాడి సెంటర్‌కీ వచ్చే పిల్లలకు చెప్పాలని, బాలింతలకి, తెలియజేయలని,వివరించారు, ఆడపిల్లల సంఖ్య రోజురోజుకి తగ్గిపోతుందని, ఆడపిల్లల రేటును పెంచడానికి కేంద్ర ప్రభుత్వం, బేటీ బచావో బేటీ పడవో పథకం ఏర్పాటు చేశారన్నారు. అంగన్వాడి సెంటర్లో నమోదైన రెండవ కాన్పు వారిపైన అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక శ్రద్ద చూపాలని, అంగన్వాడి కేంద్రం అంటే ప్రతి మహిళకి పుట్టినిళ్లు వంటిదని చెప్పు..అత్యవసర సమయలలో హెల్ప్ లైన్ నంబర్లు 181, 100, 112, 1098, 104, 155209 వినియోగించుకోవాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పతకాలు అందరు వినియోగించు కోవాలని, ప్రభుత్వ పతకాల పట్ల అందరికీ ఆవగాహన ఉండాలని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్లు శరీన్, విష్ణుప్రియ,అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.


# వ్యవసాయం దండగ కాదు .. పండుగ

- లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణమాఫీ పూర్తి
- ఆధార్ ప్రామాణికంగానే రైతు రుణమాఫీ




**జగిత్యాల బ్యూరో , జూలై 30,(జనంసాక్షి):** రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జగిత్యాల జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ× జగిత్యాల జిల్లాలో మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న 39 వేల 229 మంది రైతుల ఖాతాల్లో 207 కోట్లు ప్రభుత్వం గతంలో జమ చేసిందని అన్నారు. నేడు లక్షన్నర వరకు ప్రభుత్వం రైతు రుణమాఫీ నిధులు విడుదల చేస్తుందని, మన జగిత్యాల జిల్లాలో రెండో విడత 19 వేల 623 మంది రైతులకు సంబంధించి 169 కోట్ల రుణాలు మాఫీ కానున్నాయని కలెక్టర్ తెలిపారు. రెండవ విడతలో రైతు రుణమాఫీ జరిగిన లబ్ధిదారుల బ్యాంకు రుణాలను రెన్యువల్ చేసుకుని రుణ మాఫీ సొమ్మును వారి సేవింగ్స్ ఖాతాలలో జమ చేయాలని, దీనికోసం బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాణి, జిల్లా సహకార అధికారి రఘువరన్, ఎల్డీఎం రాం కుమార్, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు రైతులు ప్రజా ప్రతినిధులు వ్యవసాయ విస్తరణ అధికారులు అధికారులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు అన్నదానం



**బోధన్(జనంసాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, మార్గదర్శి, స్ఫూర్తిప్రదాత ఘట్టమనేని బాబురావు 68వ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో పేదవారికి, వృద్దులకు అన్నదానం నిర్వహించారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన150 మందికి అన్నధాన వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మనోజ్ కుమార్, సెక్రటరీ రాకేష్ వర్మ, కోశాధికారి గంగారెడ్డి, డీసీ లయన్ మెర్సీ, పుష్పలత, శంకర్, కాశీనాథ్, సూర్యనారాయణ, కదం ప్రకాష్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మర్‌పై వేటు



పారిస్ ఒలింపిక్స్‌లో పతకం గెలవాలనుకున్న ఓ స్విమ్మర్ కల చెదిరింది. ఆదివారం పూట బాయ్‌ఫ్రెండ్‌తో సరదాగా గడిపేందుకు బయటకు వెళ్లిన ఆమెకు ఒలింపిక్స్ నిర్వాహకులు షాకిచ్చారు. విశ్వ క్రీడల నియమ నిబంధనలను ఉల్లంఘించినందుకుగానూ సదరు స్విమ్మర్‌పై నిషేధం విధించారు. దాంతో, ఒలింపిక్స్‌లో పతకంతో మురిసిపోవాలనుకున్న ఆమె ఆశలు ఆవిరయ్యాయి. అసలేం జరిగిందంటే..? బ్రెజిల్‌కు చెందిన స్విమ్మర్ అనా కరోలినా వియెర తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి బయటకు వెళ్లింది. అతడి పేరు గాబ్రియెల్ సాంటోస్. స్విమ్మర్ అయిన అతడు కూడా ఒలింపిక్ మెడల్ కోసమే పారిస్ వచ్చాడు. అయితే.. ప్రియుడితో జాలీగా తిరిగొద్దామని ఆదివారం కరోలినా విలేజ్ నుంచి చెప్పా పెట్టకుండా వెళ్లింది. ఈ విషయం తెలిసిన ఒలింపిక్స్ నిర్వాహకులు కరోలినా గోల్డెన్ రూల్‌ను బ్రేక్ చేసిందని ఫిర్యాదు చేశారు. దాంతో, ఒలింపిక్ క్రమశిక్షణ కమిటీ ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని భావించింది. ఈత పోటీల్లో పాల్గొనకుండా కరోలినాపై నిషేధం విధించింది. దాంతో, బ్రెజిల్ ఒలింపిక్ కమిటీ సైతం కరోలినా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కరోలినా తీరు అమర్యాదకరంగా, కోపం తెప్పించే విధంగా ఉందని ఓ ప్రకటనలో తెలిపింది. ఊహించని పరిణామంతో షాక్ తిన్న ఆ స్విమ్మర్ తానొకటి తలిస్తే.. మరొకటి జరిగిందంటూ వాపోతోంది.

## ఇంగ్లండ్ కోచ్ రాజీనామా

సొంతగడ్డపై వెస్టిండీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఆనందంలో ఉన్న ఇంగ్లండ్ జట్టుకు భారీ షాక్. పొట్టి ప్రపంచ కప్‌లో వైఫల్యానికి బాధ్యత వహిస్తూ హెడ్‌కోచ్ మాథ్యూ మ్యాట్ తన పదవికి రాజీనామా చేశాడు. టీ20, వన్డే జట్లకు కోచ్‌గా కొనసాగుతున్న మ్యాట్ మంగళవారం పదవి నుంచి వైదొలిగాడు. దాంతో, ఇంగ్లండ్ క్రికెటో బోర్డు మాజీ కెప్టెన్ మార్కస్ ట్రెస్కోథిక్‌ను తాత్కాలిక కోచ్‌గా నియమించింది. మ్యాట్ తాను కోచ్‌గా తప్పుకుంటున్న విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. 'ఇంగ్లండ్ పురుషుల జట్టుకు కోచ్‌గా పనిచేసినందుకు చాలా గర్వపడుతున్నా. అది నిజంగా గొప్ప గౌరవం. గత రెండేడ్లుగా విజయవంతం అయ్యేందుకు మేమంతా ఎంతో కష్టపడ్డాం.

ఈ సమయంలో ఇంగ్లండ్ జట్టు ఆటపై చూపించిన నిబద్ధత పట్ల, ప్రేమ పట్ల ఎంతో సంతోషంగా, గర్వంగా ఉన్నాను. ఈ కాలంలోనే 2022లో పొట్టి ప్రపంచ కప్ ట్రోఫీ గెలిచాం. ఈ సమయంలో నాకు మద్దతుగా నిలిచిన ఆటగాళ్లకు, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డులో యాజమన్యానికి కృతజ్ఞతలు చెప్తున్నా. ఎన్నో మధుర జ్ఞాపకాలతో హెడ్‌కోచ్ పదవి నుంచి వైదొలుగుతున్నా' అని మ్యాట్ అన్నాడు.





# సీన్ నదిలో బ్యాక్టీరియా

### విశ్వ క్రీడల పోటీలు వాయిదా..!

పారిస్ ఒలింపిక్స్ ఆరంభం నుంచి చర్చనీయాంశమైన సీన్ నదిపై మరోమారు విమర్శలు చెలరేగాయి. అందరూ ఫిర్యాదు చేసినట్టే ఆ నదిలో కలుషితమైన నీరు ప్రవహిస్తోంది. దాంతో, ఏకంగా ఒలింపిక్స్ పోటీలనే నిర్వాహకులు వాయిదా వేశారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 30 మంగళవారం సీన్ నది వేదికగా పురుషుల ట్రయాథ్లాన్ పోటీలు జరగాలి. కానీ, సీన్ నదిలో బ్యాక్టీరియా చేరడంతో నీళ్లు మురికిగా మారాయి. దాంతో, ఆటగాళ్ల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో పెట్టుకుని పోటీలను వాయిదా వేశారు. 'పురుషుల ట్రయాథ్లాన్ పోటీలకు కొన్ని గంటల ముందు సీన్ నది నీళ్లలో కాలుష్యం తగ్గింది. కానీ, అప్పటికీ స్విమ్మర్లు ఈదడానికి అనుకూలమైన స్థాయి కంటే ఎక్కువగా కాలుష్యం ఉన్నట్టు గమనించాం. అందుకనే పోటీలను మరుసటి రోజుకు వాయిదా వేయాల్సి వచ్చింది' అని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.

జూలై 31 బుధవారం నాటికి సీన్‌లో కాలుష్యం తగ్గిపోయి, నీళ్లు తేటగా మారితే అక్కడే పోటీలు జరిపేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. అదే రోజు ఉదయం 8 00 గంటలకు మహిళల ట్రయాథ్లాన్ పోటీలు ఉన్నాయి. దాంతో, బుధవారం రాత్రి 1030 గంటలకు పురుషుల పోటీలు నిర్వహించనున్నారు. ఒకవేళ బుధవారానికి కూడా సీన్ నదిలో బ్యాక్టీరియా మోతాదు తగ్గకుంటే పోటీలను శుక్రవారానికి వాయిదా వేస్తామని నిర్వాహకులు వెల్లడించారు. సీన్ నదిలో కాలుష్యం ఉందని మెగా టోర్నీ ఆరంభం నుంచి విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే.. అవన్నీ పచ్చి అబద్దాలని పారిస్ నగర మేయర్ అన్నే హిడల్గో కొట్టిపారేశారు. అంతేకాదు ఆ నీళ్లు సురక్షితంగా ఉన్నాయని చాటడం కోసం ఆమె ఏకంగా ఈత కూడా కొట్టారు. అనంతరం విశ్వ క్రీడల ప్రారంభ వేడుకలను సైతం సీన్ నది లోనే నిర్వహించడం గమనార్హం.

# మను మాణిక్యం

## ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలతో మనుబాకర్ రికార్డ్

- మనూ భాకర్ స్టన్నింగ్ షో..
- ఇండియాకు మరో మెడల్
- ఎయిర్ పిస్టల్ మిక్స్ విభాగంలో కాంస్యం
- దక్షిణ కొరియాతో పోటీ పడి నెగ్గిన మనుబాకర్, సరబ్ జ్యోత్

**పారిస్ ఒలింపిక్స్‌లో మను బాకర్ సంచలనం సృష్టించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఓ ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన తొలి భారత అథ్లెట్‌గా ఘన చరిత్ర సృష్టించింది. పది మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించిన మను బాకర్. తాజాగా మరో పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి కాంస్య పతకం గెలిచింది. మంగళవారం జరిగిన కాంస్య పతక పోరులో దక్షిణ కొరియా ద్వయం జుయా లీ- వోన్హోలీపై మను-సరబ్‌జోత్ జోడీ 16-10తో విజయం సాధించింది. తాజా పతకంతో మను అరుదైన ఘనతను సాధించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు అందుకున్న భారత అథ్లెట్‌గా నిలిచింది. అలాగే మొత్తంగా రెండు ఒలింపిక్ పతకాలు సాధించిన మూడో భారత అథ్లెట్‌గా ఘనత సాధించింది. రెజ్లర్ సుశీల్, షట్లర్ సింధు గతంలో రెండు ఒలింపిక్ మెడల్స్ సాధించారు. స్వాతంత్ర్యానికి ముందు భారత్ తరపున నార్మన్ ప్రిచార్డ్ ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించాడు. 1900 ఒలింపిక్స్‌లో 200 మీటర్ల పరుగు, 200 మీటర్ల హార్డిల్స్‌లో నార్మన్ రజతాలు దక్కించుకున్నాడు. అయితే నార్మన్ బ్రిటన్‌కు చెందిన పౌరుడు. మనుతో కలిసి మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కాంస్యం దక్కించుకున్న సరబ్‌జోత్ సింగ్‌కు ఇదే తొలి ఒలింపిక్ మెడల్. వీరిద్దరూ కలిసి దక్షిణ కొరియా ద్వయాన్ని నిలువరించారు. 13 సిరీస్‌లు పాటు సాగిన ఈ పోరు ఉత్కంఠ రేపింది. మొదట్లో దక్షిణ కొరియా పైచేయి సాధించింది. ఆ తర్వాత భారత షూటర్లు పుంజుకున్నారు. కాంస్య పతకం సాధించారు.**





పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో రెండో మెడల్ కొట్టింది ఇండియా. 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు కాంస్య పతకం లభించింది. షూటర్ మనూ భాకర్ ఖాతాలో మరో మెడల్ పడింది. మిక్స్‌డ్ టీమ్‌లో మనూ భాకర్‌తో పాటు సరబ్‌జోత్ సింగ్ ఉన్నారు. కొరియా జంటపై భారత షూటర్లు మేటి ఆటను ప్రదర్శించారు. ఈ మెడల్‌తో షూటర్ మనూ భాకర్ సరికొత్త చరిత్ర సృష్టించింది. స్వతంత్ర భారత్‌లో ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన అథ్లెట్‌గా మనూ భాకర్ నిలిచారు. మనూ-సరబ్‌జోత్ జ్యోడి ఆరంభంలో తడబడ్డా.. రెండో సిరీస్ నుంచి అద్భుత ఆటను ప్రదర్శించారు. దాదాపు ప్రతి రౌండ్‌లో ఆధిపత్యాన్ని చాటారు. వాస్తవానికి కొరియా చాలా బలమైన ప్రత్యర్థి. కానీ మనూ ప్రతి రౌండ్‌లోనూ కీలకమైన పాయింట్లను సాధించారు. 16-10 పాయింట్లతో మనూ భాకర్ టీమ్ .. కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నది. ఇదే ఒలింపిక్స్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో మనూ భాకర్ .. కాంస్య పతకాన్ని గెలుచుకున్న విషయం తెలిసిందే. యావత్ దేశం గర్వించదగ్గ రీతిలో మనూ తన ట్యాలెంట్ ప్రదర్శించారు.

మనూ భాకర్ తొలుత మహిళల10మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో, ఆ తర్వాత 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు గెలిచింది. గతంలో ఇండియా తరపున ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన అథ్లెట్లలో నార్మన్ ప్రిచార్డ్ ఉన్నారు. 1900 సంవత్సరంలో జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లోనే అతను ఆ రికార్డును అందుకున్నాడు. 200 మీటర్ల హార్డిల్స్, 200 మీటర్ల రేస్‌లో.. నార్మన్ ప్రిచార్డ్ సిల్వర్ పతకాలను గెలిచారు. ఇప్పటి వరకు భారత్ తరపున రెండు ఒలింపిక్స్ పతకాలు సాధించిన వాళ్లలో ప్రిచార్డ్, సుశీల్ కుమార్, పీవీ సింధు, భాకర్ ఉన్నారు. వారిలో ప్రిచార్డ్, భాకర్ మాత్రం ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించారు. ఇక సుశీల్, సింధులు.. వేర్వేరు ఒలింపిక్స్‌లో పతకాలను కైవసం చేసుకున్నారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్ లో రెజ్లర్ సుశీల్ కాంస్యం, 2012 లండన్ ఒలింపిక్స్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నారు. ఇక హైదరాబాదీ షట్లర్ పీవీ సింధు.. 2016 రియో గేమ్స్‌లో సిల్వర్ మెడల్, ఆ తర్వాత టోక్యో 2020 గేమ్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నది.

హర్యానాకు చెందిన షూటర్ మనూ మరో చరిత్ర సృష్టించే అవకాశాలు ఉన్నాయి. ఒకే ఎడిషన్‌లో మూడు మెడల్స్ గెలిచే అవకాశం ఉన్నది. 25 మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో మనూ ప్రాతినిధ్యం వహిస్తున్నది. రెండు పతకాలు సాధించిన షూటర్ మనూ భాకర్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో షూటర్ మనూ పట్ల గర్వంగా ఉందన్నారు.

### కాలాల మార్పుతో వచ్చే వ్యాధుల పట్ల

## అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ స్వర్ణలత



**వలిగొండ జూలై 30 (జనం సాక్షి):** కాలాల మార్పుతో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వలిగొండ మండల ఆరోగ్య కేంద్ర సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకి దోమలు, ఈగలు , కీటకాలు ఇతర క్రిములుతో సమస్యలు రాకుండా నివారణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇంటి ఆవరణ పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలని తద్వారా దోమల నివారించవచ్చని ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సింది గా సూచించారు. విరోచనాలు వంటి సమస్యలు ఎదురైనప్పుడు డాక్టర్ల ను సంప్రదించి ఓఆర్ఎస్ ద్రావణాన్ని స్వీకరించాలని తగిన మందులు తీసుకొని ముందు జాగ్రత్తగా చర్యలుపై పది సూచనలు చేశారు. ముఖ్యంగా మంగళవారం ఆరోగ్య కార్యక్రమాలుపై అవగాహన చేపట్టినట్లు గురువారం గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో, డాక్టర్ తేజస్విని, జ్యోతి ఎం ఎల్ హెచ్ పి, వెంకటేశ్వర్లు హెచ్ఏ, లోడ్డు శౌరి, ఆశా వర్కర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్లోబల్ రెయిన్ బో ఉపాధ్యాయులకు అవార్డు

### అభినందించిన కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షద్ అహ్మద్



**ఖమ్మం, జూలై 30 (జనం సాక్షి):** జిల్లా ట్రస్మా(తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్ మెంట్) ఆధ్వర్యంలో సూరపునేని శేషు కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో పాఠశాలను నుంచి ఇద్దరు ఉపాధ్యాయులకు అవార్డు వరించింది. ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెషన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా జహ్నవి, అయోధ్య రాములకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అవార్డు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండీ ఎర్షద్ అహ్మద్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదన్నా రు. వెలుగు చూపే మార్గదర్శకులన్నారు. పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ చార్జి పాపారావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండో విడత రైతు రుణమాఫీ సంబరాలు



**మర్పల్లి జూలై 30 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 2 లక్షల రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఈనెల 18న లక్ష ఉన్న రుణ మాఫీ నిధులను చేశారు. లక్ష యాభై వేలు ఉన్న రుణాలను మంగళవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటుచేసి రైతులు, వ్యవసాయ అధికారులు, నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వసంత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్, ఏఈఓ ప్రశాంత్, స్వప్న సురేష్ , మంజుల మహేష్, చాట్ల రాకేష్, పాండురంగారెడ్డి, సురేష్ యాదవ్, ధరమ్ సింగ్, సుదర్శన్ రెడ్డి, సుగ్రీవు, రైతులు పాల్గొన్నారు

## మహిళలను ఆర్థికంగా శక్తివంతం చేయడమే

- మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశం
- కలెక్టర్ హనుమంతు కే.జండగే



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30 (జనంసాక్షి):** మహిళలను ఆర్థికంగా శక్తివంతులుగా చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ హనుమంత్ కి జండేగా అధికారులకు సూచించారు. పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్లో మహిళా శక్తి కార్యక్రమంపై సంబంధిత శాఖలైన గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, నాబార్డ్, లీడ్ బ్యాంకు, పశు, మత్స్య, వ్యవసాయ, స్త్రీనిధి, పరిశ్రమలు, విజయ డైరి తదితర శాఖల అధికారులు, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్యల ప్రతినిధులతో జరిగిన సమన్వయ సమావేశంలో ప్రణాళిక రూపకల్పన, అమలుపై సమీక్షించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, అందులో సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని తెలిపారు. మైక్రో ఎంటర్ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ప్రోత్సాహం, మీసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లు తదితర 14 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని తెలిపారు. మహిళా శక్తి పథకంలో జిల్లాలో 2024- 25 సంవత్సరానికి 12,451 యూనిట్లకు పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను లాభసాటి ఎంట్రపేన్యూర్లుగా తీర్చిదిద్దడానికి మహిళా శక్తి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసి వారికి స్త్రీనిధి బ్యాంకు రుణాలను టైఅప్ చేయాలని తెలిపారు. లబ్ధిదారులు తమ పథకాలు ఎల్లకాలం నడుపుకునేలా మార్కెట్టింగ్ అవకాశాలపై దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకులు ముందుగానే కావలసిన డాక్యుమెంట్ల చెక్ లిస్ట్ గ్రూపులకు అందించి రుణ సౌకర్యాన్ని సులభతరం చేయాలని, ఇందుకోసం సంబంధిత శాఖలు ముందుగానే డైరెక్ట్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసుకోవాలని, ముందుగా కొన్ని మోడల్ పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించాలని, తద్వారా పథకాల నిర్వహణ, మార్కెట్టింగ్ అంశాలపై అవగాహన, మెలకువలు తెలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ. కృష్ణన్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శులు సంతోష, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి,
- జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ.


**చేవెళ్ల,జూలై 30 (జనంసాక్షి) :** మున్సిపల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల న్యాయమైన హక్కుల సాధనకై ఇందిరా పార్కు దగ్గర ఈరోజు తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి వెళుతున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల, జిల్లా మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి మక్బూల్, గీతకార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, తదితరులను అక్రమంగా రెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎవరికి ఏఇబ్బంది వచ్చినా ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలు చేసుకోవచ్చని ఇది ప్రజా పాలన అని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా చెప్పిన విషయాన్ని పెడచెవిన పెట్టి ఒకపక్క ధర్నా చేసుకోవచ్చని ప్రభుత్వము పర్మిషన్ ఇచ్చి ఇంకొకపక్క పోలీసులతో అక్రమ అరెస్టులను చేయడం హేయమైనా చర్యా అని గత ప్రభుత్వానికి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వానికి ఏమి పెద్దగా తేడా లేదని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, ప్రధాన కార్యదర్శి దప్పు శివయ్య, బాబురావు, యాదగిరి, ఆనందం, లలిత, రమాదేవి, పెంటయ్య తదితరులు ఉన్నారు.




## నాలాను శుభ్రం చేయించిన కమిషనర్

**రాజేంద్రనగర్, జూలై 30(జనం సాక్షి) :** కాంటినెంటల్ హాస్పిటల్ వెనుకవైపు నుంచి కొకపేట ఎగ్జిట్ వైపు గల మణికొండ మున్సిపల్ పరిధిలోని ఐఎస్ఎల్ఇ ఆఫ్ స్కై అపార్ట్మెంట్ వద్ద గల ప్రభుత్వ భూమి (నాలా) లో రాళ్ళు రప్పలతో కల్వర్ట్‌లో నీరు నిలిచిపోయింది. రాళ్ళు రప్పలను తొలగించి నాలను శుభ్రం చేశారు. అదేవిధంగా దోమలు నివారించడానికి ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్, మున్సిపల్ ఎఇఇ సంజయ్, ఇఇ సంపత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాద రహిత డ్రైవర్లకు ఘనసన్మానం






**ఖమ్మం, జూలై 30 (జనంసాక్షి):** టిజిఎస్ఆర్టిసి ఖమ్మం రీజియన్ పరిధిలో ప్రమాద రహిత వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఖమ్మం కొత్త బస్టాండ్ లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఇన్-చార్జి ఆర్టీవో వెంకట రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి సునీల్ దత్ మాట్లాడుతూ ప్రమాదాలలో అతి తక్కువ శాతం తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీలో మాత్రమే ఉన్నాయని అన్నారు. ఏ సీజన్ లో అయినా కష్టపడి డ్రైవర్లు బస్సులు ఆపరేట్ చేస్తున్నారని, డ్రైవర్లు దేవుళ్ళతో సమానమని అన్నారు. డ్రైవర్లు స్పీడు కంట్రోల్ చేసుకుని నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని కోరారు. ఇలాంటి వారోత్సవాలు మా డిపార్ట్మెంట్లో కూడా కండక్ట్ చేస్తామని తెలియజేశారు. అనంతరం ప్రదమ స్థానంలో సత్తుపల్లి డిపో నుండి ఎన్ వీఎస్. రావు, (ప్రమాధ రహిత సర్వీస్ - 31 సం" 11 నెలలు ), ద్వితీయ స్థానంలో ఖమ్మం డిపో నుండి డి.ఆంథోనీ (ప్రమాధ రహిత సర్వీస్ - 27 సం" 11 నెలలు ), తృతీయ స్థానం లో ఖమ్మం డిపో బి.. రాములు (ప్రమాధ రహిత సర్వీస్ - 27 సం" 11 నెలలు ) లను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సన్మానం చేయటం జరిగినది. డిపో స్థాయిలో ప్రతి డిపో నుండి ముగ్గురు చొప్పున, ప్రమాదరహిత డ్రైవర్లను మొత్తం 21 మంది డ్రైవర్లను పోలీస్ కమిషనర్, ఇన్-చార్జి ఆర్టీవో చేతుల మీదుగా సన్మానం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజనల్ మేనేజర్ సరిరామ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీమతి. జీవన్ పవిత్ర, డిపో మేనేజర్లు, అకౌంట్స్ ఆఫీసర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
31 జూలై 2024

# యూపీలో మరోమారు కులాల కుంపట్లు

- 2027 అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటినుంచే కరత్తు
- పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ఆధారంగా సమాజ్‌వాదీ వ్యూహం




లక్నో, జూలై30 (జనంసాక్షి) : లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఊహించని దెబ్బకొట్టిన ఉత్తర్‌ప్రదేశ్‌లో కులసమీకరణాలు బాగా ఉపయోగ పడ్డాయి. కులగణనతో పాటు, కుల సమీకరణ ఆధారంగా కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు ప్రజల్లోకి వెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారు. ఇప్పుడు ఇదే కుల సమీకరణాలతో రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ఇప్పటి ఉంచే పావులు కదుపుతున్నారు. మరో రెండేళ్లలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాయి. జరిగిన నష్టాన్ని పూడ్చుకుని మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందాలని కమలనాథులు భావిస్తుంటే.. లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వివిధ సామాజికవర్గాలను ఆకట్టుకుంటూ కలసికట్టుగా కమలదళాన్ని ఓడించాలని విపక్ష కూటమి పార్టీలు సమాజ్‌వాదీ, కాంగ్రెస్ భావిస్తున్నాయి. ఈ క్రమంలో వివిధ వర్గాల ప్రజలను ఆకట్టుకునేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థిని చిత్తు చేసే ప్రయత్నాల్లో రెండు కూటములు మునిగి తేలాయి. యాదవులు మినహా ఇతర ఓబీసీ సామాజికవర్గాలు, అగ్రవర్ణాలు, దళిత వర్గాల్లో కొందరి అండతో వరుసగా విజయాలు సాధిస్తూ వచ్చిన బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో ఈ మూడు వర్గాలు దెబ్బకొట్టాయి. మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారని విపక్షాలు చేసిన ప్రచారం ప్రభావంతో దళిత, ఓబీసీ వర్గాల్లో చాలా మంది దూరమవగా.. టికెట్ల కేటాయింపులో ఠాకూర్లకు తగిన ప్రాతినిధ్యం, ప్రాధాన్యత దక్కలేదన్న ఆక్రోశానికి తోడు.. తమ వర్గానికే చెందిన యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను బీజేపీ అగ్రనాయకత్వం దూరం పెడుతోందన్న భావన ఆ వర్గం ఓటర్లలో నెలకొంది. ఫలితంగా వారంతా కలసికట్టుగా బీజేపీకి పూర్తి వ్యతిరేకంగా పనిచేశారు. తమ సంఖ్యాబలం పెద్దగా లేనప్పటికీ, రాష్ట్రంలో భూస్వామ్య సామాజికవర్గమైన ఠాకూర్లు అనేక ఇతర వర్గాలను ప్రభావితం చేయగలరు. ఈ కారణాలు బీజేపీకి శరాఘాతంగా మారాయి. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు (80) ఉన్న ఈ రాష్ట్రంలో కమలదళం గత ఎన్నికలతో పోల్చితే ఏకంగా 9.57 శాతం ఓట్లను కోల్పోయి 43.31శాతం ఓట్లతో కేవలం 36 సీట్లను గెలుపొందగలిగింది. అదే సమయంలో విపక్ష కూటమి 19.05 శాతం ఓట్లను పెంచుకుని 43.52శాతంఓట్లతో 43 సీట్లను గెలుపొందింది.

ఇప్పుడు ఇదే సూత్రం ఆధారంగా కులగణన డిమాండ్‌ను కాంగ్రెస్ పట్టుబడుతోంది. ఇది తమకు లాభిస్తుందన్న భావనలో ఉంది. పార్లమెంటులో కూడా అవకాశం వచ్చినప్పుడల్లా కులగణన అంశాన్ని లేవనెత్తుతోంది. ఈ క్రమంలో రానున్న రాజరీయాల్లో మరింతగా లబ్ది పొందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అధికార, విపక్ష కూటముల మధ్య ఓట్ల శాతంలో పెద్ద తేడా లేనప్పటికీ బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ దాదాపు 10 శాతం ఓట్లను కోల్పోవడంతో సీట్ల సంఖ్యలో భారీగా కోత పడింది. ఈ ఎన్నికల ఫలితాలపై జాతీయ, రాష్ట్రస్థాయిలో అంతర్మథనం, ఆత్మపరిశీలన చేసుకున్న కమలదళం.. తమకు దూరమైన దళిత, ఓబీసీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది. బీజేపీకి బలమైన ఓటుబ్యాంకుగా నిలిచిన ఓబీసీల్లో విశ్వాసం కల్గిస్తూ.. దళితవర్గాలను ఆకట్టుకోవడంపై బీజేపీ దృష్టి సారించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత యూపీలో పార్టీలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో నియమితులైన వారిలో ఓబీసీ, దళిత వర్గాలకు చెందిన నేతలకు అగ్రభాగం దక్కింది. మోడీ ప్రభుత్వం శనివారం కొత్తగా ఆరుగురు గవర్నర్లను నియమించింది. వారిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నేతలున్నారు. ఒకరు సంతోష్ కుమార్ గంగ్వార్ కాగా, మరొకరు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య. సంతోష్ కుమార్ గంగ్వార్‌ను జార్ఖండ్ గవర్నర్‌గా నియమించగా, లక్ష్మణ్ ఆచార్యను అస్సాం గవర్నర్‌గా నియమిస్తూ.. మణిపూర్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. గవర్నర్ నియామకానికి ముందు, స్వామి ప్రసాద్ మౌర్య రాజీనామాతో ఖాళీ అయిన శాసన మండలి స్థానానికి మౌర్య సామాజిక వర్గానికి చెందిన బహోరన్ లాల్ మౌర్యను బీజేపీ ఎమ్మెల్సీగా చేసింది. సంతోష్ కుమార్ గంగ్వార్, బహోరన్ లాల్ మౌర్య ఇద్దరూ ఓబీసీ వర్గాలకు చెందిన నేతలే. ఇకపోతే లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య దళిత వర్గానికి చెందిన నేత. ఓబీసీ ఓట్ల ఆధారంగానే ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన రాజకీయ అజ్ఞాతవాసాన్ని ముగించింది 2014 నుంచి వరుసగా విజయాలు సాధిస్తూ వచ్చింది. అదే సమయంలో సమాజ్‌వాదీ పార్టీ తన రాజకీయ పునాదిని వెనుకబడిన తరగతులు, దళిత్, అల్ప సంఖ్యాక్ వర్గాలకు మాత్రమే పరిమితం చేయకుండా, అగ్రవర్ణాల్లో గణనీయమైన సంఖ్యలో ఉన్న బ్రాహ్మణులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తోంది.

# రుణమాఫీ ఫలాలు అందేలా పకడ్బందీ చర్యలు

- గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా పరిష్కారానికి చర్యలు
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి




వరంగల్ ప్రతినిధి, జులై 30 (జనంసాక్షి) : లక్ష నుండి లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి , రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా పక్కడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారదాదేవి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, టెస్కాబ్ చైర్మన్. రవీందర్ రావు, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి మాట్లాడుతూ, రెండు విడదల లో కలిపి మన జిల్లాలో మొత్తం 36 వేల 561 మంది రైతులకు 255.58 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 22 వేల 51 మంది రైతులకు దాదాపు 113 కోట్ల రూపాయల మేర రుణాలు రైతుల ఖాతాల్లో జమచేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద వరంగల్ జిల్లాలో ఉన్న 14 వేల 510 మంది రైతులకు రూ.142 కోట్ల 58 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు.

# మత విద్వేశాలను రెచ్చగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- క్రైస్తవుల మనోభావాలను కించపరుస్తున్న యూట్యూబ్ ఛానల్స్ ను నిలిపివేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు, రామగుండం సీపీలకు మంచిర్యాల జిల్లా పాస్టర్లు వినతి



కాసిపేట జులై 30 (జనం సాక్షి) : మత విద్వేశాలను రెచ్చగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి, క్రైస్తవులు మనోభావాలను కించపరుస్తున్న యూట్యూబ్ ఛానల్స్ ను నిలిపివేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారికి , రామగుండము పోలీస్ కమీషనర్ గార్లకు మంచిర్యాల జిల్లా పాస్టర్లు అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందించారు. ఈ మద్య కాలంలో సోషల్ మీడియా మాధ్యమాల్లో అనేకమైన మత వివాదాలు, మత విమర్శలను జరుగుతున్నాయని, ఒకరి మీద మరొకరు భయంకరంగా విమర్శస్తూ మత శక్తులు ఉన్మాదంగా క్రైస్తవ మతాన్ని క్రైస్తవులను విమర్శిస్తూ క్రైస్తవుల మనో భావాలను కించపరుస్తున్నారని, యూట్యూబ్ ఛానల్స్, ఫేస్ బుక్ అనేకమైన మీడియా మాధ్యమాల ద్వారా కించపరుస్తూ దూషిస్తూ క్రైస్తవులను భయాందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవ మత విశ్వాసాలను శివ శక్తి ఛానల్, ధర్మరక్షణ ఇంకా కొన్ని మాధ్యమాల ద్వారా బైబిల్ ను విమర్శిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మతాల మధ్య రెచ్చ గొట్టే విధంగా మాట్లాడుతూ గొడవలు చేయాలని కుట్రలు చేస్తూ భయాందోళన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, రక్షణ కల్పించి తగు న్యాయం చేయాలని, ఎవరి మతాన్ని, గ్రంధాల మీద ఎవరూ విమర్శించకుండా ఒకవేల అదే విధంగా చేస్తే ఆ ఛానల్స్ ను నిలిపివేయాల్సిందిగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పాస్టర్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ శ్యామ్యూల్, ఉపాధ్యక్షులు కే ప్రసాద్, జనరల్ సెక్రటరీ ఏసుదాస్, మండల ఇంచార్జి రాజేష్, టీపీఎఫ్టీ ప్రెసిడెంట్ మ్యాతువ్ ఎం జార్జ్, జనరల్ సెక్రటరీ బి జోషి, కో ఆప్షన్ నెంబర్ అనీల్ కుమార్, నాయకులు ముత్తినేని రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ డాక్టర్‌పై రాష్ట్ర మెడికల్ డైరెక్టర్‌కు ఫిర్యాదు




జయశంకర్ భూపాల పల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిలా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ నవీన్ పై మంగళవారం ఓ బాధిత పేషెంట్ సోదరుడు రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాధిత పేషెంట్ సోదరుడు పిప్పాల రాజేందర్ మాట్లాడుతూ తన సోదరి సాగి స్వరూప ట్రిట్మెంట్ విషయంలో 100 పడకల హాస్పిటల్ లోని డాక్టర్లు, సూపరింటెండెంట్ నిర్లక్ష్యం వహించడంతో ప్రాణపాయ స్థితికి కారణం అయ్యారని ఆరోపించారు. హాస్పిటల్ కు వచ్చే నిరుపేద పేషెంట్స్ కు, వారి బంధువులకు తన క్రింది స్థాయి డాక్టర్స్, సిబ్బంది చేత సూపరిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ పరకాలలోన తన సోదరికి చెందిన ప్రైవేటు హాస్పిటల్ రిఫర్ చేసేవిధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. పేదల బలహీనతను ఆసరాగా చేసుకొని అక్రమార్జనే ధ్యేయంగా నిరుపేద ప్రజలనుండి ఆర్థికంగా దోపిడి చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న సూపరిండెంట్ పై సంబందిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఆశాకార్యకర్తల ముందస్తు అరెస్టులు



భీమదేవరపల్లి, జులై 30(జనం సాక్షి) : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు చలో హైదరాబాద్ అసెంబ్లీ కార్యక్రమానికి తరలి వెళ్తున్న ఆశా కార్యకర్తలను ముందస్తు ముల్కనూర్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున ఆశా కార్యకర్తలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలో హైదరాబాద్ వెళ్తున్న కార్యక్రమానికి తరలి వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని, నిర్బంధాలు అక్రమ ఆరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల స్వరూప,చెప్యాల పారి జాతం,నక్కా వసంత, కొమ్ముల రాణి,ప్రమీల, సంగీత, తదితరులు ఉన్నారు.





















Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370

# ఘనంగా తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ వేడుకలు

● కొలువు దీరిన నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ

**హైదరాబాద్, జూలై 30 (జనంసాక్షి) :** దేశంలోనే అతిపెద్ద ప్రాంతీయ ఈవెంట్ అసోసియేషన్‌గా పేరుగాంచిన తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ కొలువుదీరింది. ఈ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ 6వ వేడుకలు నిర్వహించారు. తెలంగాణా ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ అసోసియేషన్ పరిధిలో వివిధ సంఘాల ఎన్నికలు ఈనెల 7 నుంచి 21వ తేదీ వరకు జరిగాయి. ఈ ఎన్నికలలో నెగ్గిన కార్యవర్గాలు రెండేళ్ల పాటు కొనసాగుతాయి. అంటే 2024-2026 మధ్య పదవిలో ఉంటాయి. తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ), తెలంగాణ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ (టీఈఎంఏ), తెలంగాణ ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసియేషన్ (టీఈఎఫ్ఏ), తెలంగాణ సౌండ్ లైట్ వెండర్స్




అసోసియేషన్స్ (టీఎస్ఎల్వీఏ), తెలంగాణ ఈవెంట్ క్యాటరర్స్ అసోసియేషన్ (టీఈసీఏ), తెలంగాణ ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసియేషన్ (టీఈఎఫ్ఏ), తెలంగాణ ఎంటర్‌టైనర్స్ అసోసియేషన్ (టీఈఏ) కలవు. ఈవెంట్ ఇండస్ట్రీలో ఈ అసోసియేషన్‌లలో 450 మందికి పైగా సభ్యులు ఉన్నారు. గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, ఎన్నికల అధికారి రోసి రెడ్డి, సీనియర్ న్యాయవాది, ప్రధాన ఎన్నికల అధికారి అశోక్ రామ్ కుమార్, స్టార్టప్ ఎంట్రప్రెన్యూర్, ఎన్నికల అధికారి విశాల రెడ్డి వుయ్యాల విచ్చేశారు. టీసీఈఐ వ్యవస్థాపక అధ్యక్షుడు, గౌరవ కాన్సులేట్ ఆఫ్ లెసోతో సూరత్ సింగ్ మల్హోత్రా, హైటెక్స్ బిజినెస్ హెడ్ టీజీ శ్రీకాంత్ హాజరయ్యారు.

2014లో ఈ అసోసియేషన్‌కు బీజం పడిందన్నారు. నలుగురు వ్యక్తులతో ప్రారంభమైన ఈ ప్రయాణం అంచెలంచెలుగా ఎదిగిందన్నారు. ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద ప్రాంతీయ ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఇండస్ట్రీ అసోసియేషన్‌గా పేరుగాంచిందన్నారు. టీసీఈఐ నాయకత్వంలో టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్, ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్, దీపావళి మిలన్, దావత్-ఈ-ఇఫ్తార్, ఈపీఎల్ క్రికెట్ లీగ్, బ్యాడ్మింటన్ లీగ్, ఈవెంట్ మేనేజర్స్ డే, స్త్రీ శక్తి అవార్డ్స్ అనేక ప్రసిద్ధ వార్షిక ఈవెంట్‌లను నిర్వహిస్తుందని తెలిపారు.




## నేటితో ముగియనున్న ఐటి రిటర్న్స్

● దాఖలు చేయకుంటే జరిమానాలు తప్పవు

**న్యూఢిల్లీ, జూలై30 (జనంసాక్షి) :** ఆదాయపు పన్ను చెల్లింపుదారులు రిటర్నులను దాఖలు చేసేందుకు గడువు జులై 31 బుధవారంతో ముగియనుంది. ఇప్పటికైతే పొడిగించే సూచనలేవీ కనిపించడం లేదు. గతేడాది కూడా ఇలాగే పొడిగించలేదు. గడువు దాటిన తర్వాత అపరాధ రుసుముతో చెల్లించే వీలున్నప్పటికీ.. పాత విధానం (క్షటె బిజీలీ స!ణతిప!) ఎంచుకునే వారు మాత్రం ప్రయోజనాలు కోల్పోవాల్సి ఉంటుంది. ఎవరైతే పాత పన్ను విధానంలో ఐటీఆర్గ్ ÷ల్ చేయాలనుకుంటున్నారో పెనాల్టీ చెల్లించడంతో పాటు అదనంగా పన్ను చెల్లించాల్సి రావొచ్చు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ అవసరం లేని వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు జులై 31లోపు ఐటీఆర్‌ను ఫైల్ చేయాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం రెండు రకాల పన్ను విధానాలు అమల్లో ఉన్నాయి. అందులో కొత్త పన్ను విధానమే డిఫాల్ట్‌గా ఉంటుంది. గడువులోపు ఐటీఆర్ దాఖలు చేస్తే ఏది ప్రయోజనకరమైతే ఆ విధానానికి మారే అవకాశం ఉంటుంది. నిర్దేశిత గడువు దాటిన తర్వాత కొత్త పన్ను విధానం మాత్రమే అమల్లో ఉంటుందని ఐటీఆర్ వెబ్‌సైట్ పేర్కొంటోంది. అంటే పాత పన్ను విధానం ఎంచుకునే ఆప్షన్ ఉండబోదు. డెడ్‌లైన్ ముగిశాక బిలేటెడ్ ఐటీఆర్‌ను కేవలం కొత్త పన్ను విధానంలో మాత్రమే దాఖలు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల పాత పన్ను విధానంలో మినహాయింపులు క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని ట్యాక్స్‌పేయర్లు కోల్పోతారు. దానివల్ల కొత్త పన్ను విధానం కింద అదనంగా పన్ను చెల్లించాల్సి రావొచ్చు. మరోవైపు ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో ఇప్పటికీ చిన్న చిన్న సమస్యలు వెంటాడుతున్నాయి. దీంతో కొందరు యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో పాటు గడువు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గడువు పెంచే ఉద్దేశమేదీ లేదని ఆదాయపు పన్ను శాఖ ఇప్పటికే స్పష్టంచేసింది. జులై 30వ తేదీ వరకు 6 కోట్ల మందికి పైగా రిటర్నులు దాఖలు చేయగా.. అందులో 70 శాతం మంది కొత్త పన్ను విధానాన్నే ఎంచుకున్నారని రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా వెల్లడించారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 462 | ₹ 55 |
| వరంగల్ | ₹ 462 | ₹55 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 68,950 (24 క్యారెట్లు) | ₹ 63,200 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹ 63,850 (22 క్యారెట్లు) | ₹ 69,650 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 89,000

# గ్రాన్యూల్స్ ఆదాయంలో వృద్ధి



**హైదరాబాద్, జూలై 30 (జనంసాక్షి) :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ 30, 2024 ముగిసిన తొలి త్రైమాసికానికి పటిష్ట ఫలితాలు సాధించామని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి తెలిపారు. త్రైమాసిక మొదటి ఆర్థిక సంవత్సరం 25 నాటికి ఆపరేషన్ నుంచి రెవెన్యూ మొత్తం 20 శాతం వృద్ధి రేటుతో 11,799 మిలియన్లుగా ఉందన్నారు. నార్త్ అమెరికా నుంచి రెవిన్యూ వాటా 74 శాతం పెరిగిందన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో త్రైమాసిక వాటా 61 శాతం ఉండగా 2025 ఆర్థిక సంవత్సరంలో త్రైమాసిక వాటా 74 శాతం ఉందన్నారు. పేరా ఏపీఐ,పిఎఫ్ఐ అమ్మకాల ధరల స్థిరీకరణలో క్షీణత ఉందని పేర్కొన్నారు. పారా ఏపీఐ, పీఎఫ్ఐ అమ్మకాల పరిమాణం, ధర క్షీణతలో క్షీణత ఉందన్నారు. యాక్టివ్ ఫార్మాస్యూటికల్స్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐ), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియట్స్ (పీఎఫ్ఐ), ఫినిష్డ్ డోసేజ్‌లు క్యూ1ఎఫ్వై25కి వరుసగా 14 శాతం, 10 శాతం, 76 శాతం కార్యకలాపాల ద్వారా రాబడిని అందిస్తాయన్నారు. 9.3 శాతం సంవత్సరంతో పోలిస్తే ఆర్‌ఓసీఈ 19.6 శాతం వద్ద ఉందన్నారు. నికర అప్పు రూ.7,941 మిలియన్లు ఉండగా ఈబీఐటీడీఏ 0.77 శాతం ఉందని పేర్కొన్నారు. గత సంవత్సరం మా కార్యకలాపాలలో అవరోధాలు వచ్చాయన్నారు. కానీ ఈ త్రైమాసికంలో మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. మా ప్రణాళిక పథంలోకి తిరిగి వచ్చామన్నారు. నిరంతర వృద్ధి, పటిష్టమైన ఉత్తర అమెరికా వ్యాపారం, ఉత్పత్తి విధానం ఏపీఐ పీఎఫ్ఐ క్షీణతను అవరోధించాయని తెలిపారు. నూతన ఉత్పత్తి విధానంలో భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుందని భావిస్తున్నామని పేర్కొన్నారు.

గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ 1991లో స్థాపించబడింది. ఇది హైదరాబాదులో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ ఔషధ సంస్థ. ఇది అత్యుత్తమ సౌకర్యాలు, కార్యాచరణ నైపుణ్యం, నాణ్యత, కస్టమర్ సేవకు నిబద్ధతతో ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియేట్స్ (పీఎఫ్ఐలు), ఫినిష్డ్ డోసేజ్‌ల (ఎఫ్డీ) నుంచి మొత్తం వేల్యూ చైన్ తయారీలో ఉన్న ప్రపంచంలోని కొన్ని ఔషధ కంపెనీలలో ఉంది. మా ఉత్పత్తులు భారతదేశం, యూఎస్, యూకే అంతటా కార్యాలయాలతో 80 పైగా దేశాలకు విస్తరించి ఉంది. నియంత్రిత, పాక్షిక-నియంత్రిత మార్కెట్‌లలోని 300 పైగా కస్టమర్లకు పంపిణీ చేయబడుతున్నాయి.

# జాతీయం అంతర్జాతీయం

## ఆగస్టులో ఉక్రెయిన్ పర్యటనకు ప్రధాని మోడీ!!

**న్యూఢిల్లీ, జూలై 30 (జనంసాక్షి) :** ఉక్రెయిన్, రష్యా దేశాల మధ్య ఒకానొక దశలో భీకర పోరు సాగింది. రష్యా దళాలను ఉక్రెయిన్ బలగాలు ధీటుగా ఎదుర్కొన్నాయి. అయితే రష్యాతో యుద్ధం మొదలైన తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చే నెలలో ఉక్రెయిన్ దేశ పర్యటనకు వెళ్లనున్నారు. ఇటీవల రష్యా పర్యటనకు వెళ్లి ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమై కీలక చర్చలు జరిపిన వేళ... ఇపుడు మోడీ ఉక్రెయిన్ పర్యటనకు అత్యంత ప్రాధాన్యత చేకూరింది. ఈ రెండు దేశాల మధ్య యుద్ధం మొదలైనప్పటి నుంచి సామరస్యంగా శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలంటూ భారత్ కోరుతున్న విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో నెల క్రితం ఇటలీలో జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కలుసుకున్నారు. ఇటీవలి మోడీ రష్యా పర్యటనపై జెలెన్‌స్కీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని ఓ పిల్లల ఆసుపత్రిపై రష్యా మిసైల్ దాడి జరిగిన రోజునే మోడీ, పుతిన్‌లు సమావేశమయ్యారంటూ జెలెన్‌స్కీ అప్పట్లో మండిపడ్డారు.

# కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సులకు 80% రాయితీతో శిక్షణ

● తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్లో దరఖాస్తులకు ఆహ్వానం

**హైదరాబాద్, జూలై 30 (జనంసాక్షి) :** నేషనల్ స్కిల్ అకాడమీ, హైదరాబాద్, భారత ప్రభుత్వ ఆమోదిత కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సులకు 80% రాయితీతో ఆన్‌లైన్ శిక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ ప్రోగ్రామ్ ఇంటర్/ 10o2 ,డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన విద్యార్థులకు సరికొత్త కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలలో వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది.



కంప్యూటర్ సాఫ్ట్వేర్ రంగంలో రాణించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 100 కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సుల నుండి ఏ కోర్సు అయినా ఎంపిక చేసుకోవచ్చు. డిప్లొమా ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, పీజీ డిప్లొమా ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, మాస్టర్ ప్రోగ్రాం ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ తో పాటు 100 కి పైగా లేటెస్ట్ సాఫ్ట్వేర్ సర్టిఫికేషన్ కోర్సులు వీటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, బిజినెస్ అనలిటిక్స్, డెవ్ ఓపీఎస్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సాస్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, కంప్యూటర్ ఫోరెన్సిక్స్, ఏడబ్ల్యూఎస్ డెవ్ ఓపీఎస్, ఇంజినీరింగ్, ఆర్ ప్రోగ్రామింగ్, డీప్ లెర్నింగ్, ఏడబ్ల్యూఎస్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్, పవర్-బీ, గేమ్ డెవలపింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, బిజినెస్ ఇంటెలిజెన్స్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్ చైన్, డీప్ లెర్నింగ్, సాస్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా ప్రోగ్రామింగ్, ఒరాకిల్, మినిటాబ్, లైనక్స్, పీహెచ్‌పీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎల్‌వోటీ), ఎజైల్, మోంగో డీబీ, నెట్వర్క్ సెక్యూరిటీ , సెలీనియం, స్కాలా, ఎస్‌పీఎస్ఎస్, సాస్ ప్రోగ్రామింగ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్, సోషల్ మీడియా మార్కింగ్, డిజిటల్ మార్కెటింగ్ లాంటి 100 కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సులు ఉన్నాయి.

**శిక్షణ, సర్టిఫికేషన్ :** ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. విజయవంతమైన అభ్యర్థులు భారత ప్రభుత్వం ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి ఆరు నెలలు వరకు ఉంటుంది, వివిధ సాఫ్ట్వేర్ సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాల్డెజ్ పొందేందుకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది.

**80% ఫీజులో రాయితీ :** ఈ ప్రోగ్రామ్ ప్రత్యేకత ఏంటంటే వెనకబడిన వర్గాల వారికి ఫీజులో రాయితీ లభిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ఓబీసీ, మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన వ్యక్తులు, వికలాంగులు, మహిళా అభ్యర్థులు, మాజీ సైనికులు, వారి పిల్లలు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 80% ఫీజు తగ్గింపునకు అర్హులు.

**అప్లికేషన్ సమాచారం :** ఇంటర్/ 10o2 ,డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు **www.nationalskillacademy.in** లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 9505800050, 9505800047 నంబర్‌లపై సంప్రదించండి. ధరఖాస్తులు స్వీకరించుటకు ఆగస్టు 10 చివరి తేదీ అని నేషనల్ స్కిల్ అకాడమీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సాయి శ్రీమాన్‌రెడ్డి తెలిపారు.

# వయనాడ్ విలయంలో పెరుగుతున్న మృతులు

● 70కి చేరిన మృతుల సంఖ్య.. మరితం పెరిగే ఛాన్స్
● బాధితులకు సమీప ఆస్పత్రుల్లో చికిత్స
● సహాయక చర్యలకు అడ్డంకిగా వర్షాలు



**తిరువనంతపురం, జూలై30 (జనంసాక్షి) :** కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 70 దాటింది. రాష్ట్రంలో కేవలం 24 గంటల్లో 372 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం.. ఇప్పటి వరకూ ఈ విలయంలో 63 మంది జలసమాధి అయ్యారు. సుమారు 100 మందిదాకా గాయపడ్డారు. వారు మెప్పడిలోని పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. ఇక పదుల సంఖ్యలో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారంతా శిథిలాల కింది నుంచే తమ ఆత్మీయులకు ఫోన్ చేసి తమను కాపాడండి అంటూ విలపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను స్థానిక మీడియా టీవీల్లో ప్రసారం చేస్తోంది.

మెప్పడి, ముండక్కాయి పట్టణం, చూరల్ మాలాలో మంగళవారం తెల్లవారుజామున ఈ విలయం సంభవించింది. తొలుత రాత్రి ఒంటి గంటకు ముందక్కాయి పట్టణంలో భారీ వర్షం కారణంగా కొండ చరియలు విరిగిపడ్డాయి. అక్కడ రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్న సమయంలోనే.. చూరల్‌మాలాలో తెల్లవారు జామున 4 గంటలకు మట్టిచరియలు విరిగిపడ్డాయి. క్యాంపుగా మారిన స్కూల్‌తో పాటు సమీప ఇంళ్లలోకి నీరు ప్రవేశించింది. వరద నీరు, బురదతో నిండిపోయాయి. ఈ విలయంలో చూరల్ మాలా పట్టణం సగం వరకూ తుడిచి పెట్టుకుపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. చూరల్ మాలాలో బ్రిడ్జ్ కూలిపోవడంతో సుమారు 400 కుటుంబాలు అక్కడ చిక్కుకుపోయాయి. వరద కారణంగా రోడ్లు, వంతెనలు సైతం పూర్తిగా కొట్టుకుపోయాయి. దీంతో రెస్క్యూ ఆపరేషన్స్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక బృందం, జాతీయ విపత్తు స్పందన దళాలు, ఆర్మీ వర్షంలోనే సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. సుమారు 225 మంది సైనిక సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. ఇప్పటి వరకూ 220 మందిని అధికారులు రక్షించి వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వయనాడ్ విలయానికి చెందిన వీడియోలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. తీవ్రంగా ప్రవహిస్తున్న నీటిలో ఓ కారు కొట్టుకుపోయింది. ముండక్కాయిలో ఉన్న ఓ మదరసాలో 150 మంది చిక్కుకున్నారు. 4 గంటల్లోనే మూడుసార్లు కొండచరియలు విరిగిపడడంతో.. రోడ్లు, బ్రిడ్జిలు కొట్టుకుపోయాయి. రైల్వే లైన్లు కూడా దెబ్బతినడంతో.. రైలు సర్వీసులను అధికారులు ఎక్కడికక్కడ నిలిపివేశారు.

## గిరిజన ప్రాంతాల్లో డోలీ కానరావద్దు

● గర్భిణి వసతి గృహాలు అందుబాటులోకి రావాలి
● ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలు చురుకుగా పనిచేయాలి
● గిరిజన సంక్షేమంపై సిఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, జూలై30 (జనంసాక్షి) :** గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపించకూడదని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గిరిజన మహిళల సౌకర్యం కోసం గర్భిణి వసతి గృహాలు, ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలను యాక్టివేట్ చేయాలని సూచించారు. గత ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసంతో గిరిజనుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని మండిపడ్డారు. అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఫీడర్ అంబులెన్స్‌లను తిరిగి ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమశాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిధి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గిరిజన ప్రజలకు విద్యా పథకాలు, వైద్యం, సంక్షేమ పథకాలు అందించడంలో ఉన్న పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిన విధానాన్ని సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. గత ప్రభుత్వానికి గిరిజన సంక్షేమమనేది అత్యంత అప్రధాన్యత శాఖగా చూసిందని అధికారులు వెల్లడించారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అధికారులు తెలిపారు. 2014-19 మధ్య కాలంలో గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని చెప్పారు. అలాగే గిరిజనులకు సత్వర వైద్యం కోసం తెచ్చిన పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిన విధానంపై సీఎం సమీక్ష జరిపారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు, అరకు కాఫీ మార్కెటింగ్, ఇతర గిరిజన ఉత్పత్తుల అమ్మకాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

## కరాచీలో దారుణం..

● విడాకులు కోరిందనీ కుమార్తె కాళ్లు నరికేసిన కసాయి తండ్రి!

**కరాచీ, జూలై 30 (జనంసాక్షి) :** పాకిస్థాన్ దేశంలోని కరాచీ నగరంలో దారుణం జరిగింది. సంసార బాధ్యతలు విస్మరించి హింసిస్తున్న భర్త నుంచి వేరుపడేందుకు విడాకుల కావాలంటూ ఓ మహిళ కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఆ మహిళ తండ్రి... తమ కుటుంబ పరువు తీస్తుందంటూ కుమార్తెపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ, గొడ్డలితో ఆమె కాళ్లు నరికేశాడు. కరాచీకి చెందిన బాధిత మహళ తండ్రి సయ్యద్ ముస్తఫా షా.. మామలు సయ్యద్ ఖుర్బాన్ షా, ఎహసాన్ షా, షా నవాజ్, ముస్తాక్ షా కలిసి ఈ దారుణానికి ఒడిగట్టారు. వీరందరిపై బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన భర్త నిత్యం వేధించేవాడని, ఇద్దరు పిల్లలను ఏనాడూ పట్టించుకోలేదని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పినా వారు కూడా ఏమాత్రం పట్టించుకోలేదని బాధితురాలు సోబియా బతూత్‌షా వాపోయింది. దీంతో అతడి నుంచి విడిపోవాలనుకుని విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పింది. ఇది తమ కుటుంబ సభ్యులకు ఆగ్రహం తెప్పించిందని, భర్తపై కోర్టుకెక్కడం ద్వారా కుటుంబానికి చెడ్డపేరు తెస్తోందని భావించిన సోబియా కుటుంబ సభ్యులంతా కలిసి దారుణానికి పాల్పడ్డాడు.